సత్యం, సమర్థత, విశ్వసనీయత
# సాక్ష్యం
తెలుగు దినపత్రిక
Telangana
హైదరాబాద్
శనివారం, 07 జూన్ 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.
సంపుటి: 16 | సంచిక: 159
పేజీలు: 08 | వెల: రూ.2:00



## ఆగస్టు 3న నీట్

**నీట్- 2025 ఎంట్రన్స్ టెస్ట్ వాయిదా ఆగస్టు 3న నిర్వహించనున్న ఎన్‌బీఈ వాయిదాను అంగీకరించిన సుప్రీం కోర్టు**

న్యూఢిల్లీ,జూన్6(సాక్ష్యం): నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ నీట్- 2025 పరీక్షను వాయిదా వేయాలన్న నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ అభ్యర్థనకు దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఆమోదం తెలిపింది. జూన్ 15వ తేదీన


మిగతా 2 లో..



## కేటీఆర్‌కు సుప్రీం నోటీసులు

న్యూఢిల్లీ,జూన్ 6(సాక్ష్యం): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. కాంగ్రెస్ సర్కార్‌పై కేటీఆర్ చేసిన రూ.25వేల కోట్ల అవినీతి ఆరోపణల కేసులో సుప్రీం నోటీసులిచ్చింది. కాంగ్రెస్ నాయకురాలు ఆత్రం సుగుణ దాఖలు చేసిన పిటిషన్‌పై శుక్రవారం సుప్రీంలో విచారణ జరిగింది. జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ సతీశ్ చంద్రశర్మతో కూడిన ధర్మాసనం పిటిషన్‌ను విచారించింది. మూసీ ప్రక్షాళన పేరుతో కాంగ్రెస్

మిగతా 2 లో..





# కాశ్మీర్‌లో మరో అద్భుతం ఆవిష్కరణ

- చీనాబ్ రైల్వే వంతెనకు ప్రధాని మోడీ పచ్చజెండా
- రైలు బోగీలో ప్రయాణించిన మోడీ తదితరులు
- ఈఫిల్ టవర్‌కన్నా ఎత్తయిన వంతెనగా ప్రసిద్ధి
- శ్రీనగర్-వైష్ణోదేవి మధ్య నేటి నుంచి రాకపోకలు
- చినాబ్ వంతెన కశ్మీర్ పురోగతికి ప్రతిబింబం
- **కశ్మీర్‌లో అభివృద్ధిని ఎవ్వరూ ఆపలేరు**
- ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదులకు బుద్ధిచెప్పాం
- పర్యాటకాన్ని దెబ్బతీసి..పేదల పొట్టకొట్టాలని పాక్ పన్నాగం
- రైలువంతెన ప్రారంభించిన అనంతరం ప్రధాని మోడీ వెల్లడి
- బ్రిటిషర్లు కూడా చేయలేని పనిని మోడీ చేసి చూపారన్న ఒమర్

శ్రీనగర్,జూన్6(సాక్ష్యం): ప్రపంచంలోనే ఎత్తైన చినాబ్ రైల్వే వంతెనను ప్రధాని మోడీ అట్టహాసంగా ప్రారంభించారు. ఆపరేషన్ సిందూర్ తరవాత తొలిసారిగా ప్రధాని మోడీ కాశ్మీర్‌కు వెళ్లారు. శుక్రవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జమ్ము కశ్మీర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడ కేంద్రం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే బ్రిడ్జి చీనాబ్ రైలు వంతెనను ప్రధాని ప్రారంభించారు. జెండా ఊపి రైల్వే వంతెనపై రాకపోకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రైల్వే బ్రిడ్జిపై పరుగులు తీసిన కోచ్‌లో ప్రధాని ప్రయాణించారు. ఆయన వెంట కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, కాశ్మీర్ సిఎం ఒమర్ అబ్దుల్లా కూడా

మిగతా 2 లో..

# ఆర్బీఐ సంచలన నిర్ణయం

- కీలక వడ్డీరేట్లు మరోమారు తగ్గింపు
- రెపోరేటును ఏకంగా 50 బేసిస్ పాయింట్ల మేర తగ్గింపు
- గృహ, వాహన రుణాలపై తగ్గనున్న వడ్డీ, ఇఎంఐలు
- ఆర్‌బిఐ ప్రకటనతో స్టాక్ మార్కెట్లో భారీ ఊపు
- **గరిష్ట లాభాలను అందుకున్న షేర్లు**



ముంబై,జూన్6(సాక్ష్యం): ఆర్బీఐ సంచలన నిర్ణయం తీసుకుంది. వరుసగా మూడోసారి వడ్డీరేట్లను తగ్గించింది. రెపోరేటును ఏకంగా 50 బేసిస్ పాయింట్ల మేర తగ్గించింది. దీనివల్ల రెపో రేటు 6 శాతం నుంచి 5.50 శాతానికి దిగొచ్చింది. ఆర్బీఐ తీసుకున్న నిర్ణయంతో గృహ రుణాల వడ్డీరేట్లు 7.5 శాతం తగ్గనున్నాయి. అలాగే బ్యాంకు ఈఎంఐలు తగ్గే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.దేశ ఆర్థిక వృద్ధిని పెంపొందించడం, ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆర్బీఐ

మిగతా 3 లో..

## సిమ్లా ఒప్పందానికి ఇక విలువలేదు

- **పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసీఫ్**
- సింధూ జలాల ఒప్పందం రద్దుపై పాక్ మడతపేచీ
- ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్న విదేశాంగ శాఖ

ఇస్లామాబాద్,జూన్6(సాక్ష్యం): ఇటీవల పహల్గామ్ దాడి తరవాత భారత్ సిమ్లా ఒప్పందం రద్దుచేస్తూ ప్రకటన చేసింది. అయితే దనీఇని పాక్ పెద్దగా పట్టించుకున్నట్లుగా కనిపించడం లేదు. ఏప్రిల్‌లో పహల్గాంలో ఉగ్రదాడి జరిగిన తర్వాత నుంచి భారత్–పాక్ సంబంధాలు పూర్తిగా క్షీణించాయి. భారత్ సింధూ జలాల ఒప్పందాన్ని నిలిపివేసింది. ఆ తర్వాత మే 7వ తేదీన పాకిస్థాన్, పీవోకేలోని 9 ఉగ్ర స్థావరాలపై దాడులు చేసింది. ఆ తర్వాత

మిగతా 2 లో..

# యాదగిరి గుట్టలో యూనివర్సిటీ నిర్మిస్తాం

**తిరుమలలా యాదగిరి గుట్ట అభివృద్ధి**

- గంధమల్ల రిజర్వాయర్‌ను ఎందుకు పూర్తి చేయలేదు
- మూసీ ప్రక్షాళన చేస్తామంటే ఎందుకు అడ్డుకుంటారు
- బీఆర్ఎస్ కాదు.. డీఆర్ఎస్
- అదో దెయ్యాల రాజ్యసమితి
- కవిత వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం
- ఫామ్ హౌజ్‌లో నిద్రపోతున్న దెయ్యాల నేత
- యాదగిరిగుట్ట పర్యటనలో సీఎం రేవంత్ విమర్శలు
- పలు అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన

యాదగిరిగుట్ట,జూన్6(సాక్ష్యం): గంధమల్ల రిజర్వాయర్‌ను గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు పూర్తిచేయలేకపోయిందని సిఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. యాదగిరిగుట్ట పేరును గత ప్రభుత్వంలో యాదాద్రిగా మార్చారని, మేం వచ్చాక మళ్లీ ప్రజలంతా పిలుచుకునే యాదగిరిగుట్టగా మార్చామన్నారు. తిరుమల మాదిరిగా యాదగిరిగుట్ట ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నామని సీఎం రేవంత్ వెల్లడించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం పర్యటించారు.

మిగతా 2 లో..



## జీ7 సదస్సుకు భారత్‌కు ఆహ్వానం

**కెనడా ప్రధాని మార్క్ కార్నే మోడీకి ఫోన్**

**కలసి పనిచేద్దామని ఇరు దేశాల నిర్ణయం**



న్యూఢిల్లీ,జూన్ 6(సాక్ష్యం): జీ7 సదస్సుకు భారత్‌కు ఆహ్వానం అందింది. ఈ మేరకు ప్రధాని మోదీకి.. కెనడా ప్రధాని మార్క్ కార్నే ఫోన్ చేసి సదస్సులో పాల్గొనాలని ఆహ్వానించారు. ఈ విషయాన్ని మోదీ అధికారిక ఎక్స్ ఖాతాలో పోస్టు చేశారు. కార్నేతో ఫోన్‌లో మాట్లాడటం ఎంతో సంతోషాన్నిచ్చిందన్నారు. కెనడాలోని అల్బెర్టాలో ఈ నెల 15 నుంచి 17 వరకు జీ7 సదస్సు జరుగనుంది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన

మిగతా 3 లో..



# బనకచర్లతో తెలంగాణకు అన్యాయం

**తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ ఆమోదయోగ్యం కాదంటూ కేంద్రానికి లేఖలు**

హైదరాబాద్,జూన్ 6(సాక్ష్యం): బనకచర్లతో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. అంతర్రాష్ట్ర జలవిధానాలకు, జీఆర్ఎంబీ, సీడబ్ల్యూసీ, అపెక్స్ కౌన్సిల్ నిబంధనలకు విరుద్ధంగా బనకచర్ల ప్రాజెక్టు ఉందని ఆక్షేపించారు. ఈ ప్రాజెక్టను తెలంగాణ ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించదని మరోమారు స్పష్టం చేశారు. బనకచర్ల ప్రాజెక్టుపై అభ్యంతరం తెలుపుతూ కేంద్రమంత్రులు సీఆర్‌పాటిల్, నిర్మలా సీతారామన్‌కు లేఖలు రాశామని చెప్పారు.ఏపీ నుంచి ఎలాంటి ప్రతిపాదనలు రాలేదని..

మిగతా 2 లో..

# కాళేశ్వరం రిపోర్ట్ త్వరగా బయటపెట్టాలి

- తాత్సారం చేస్తే వదిలే ప్రసకక్తి లేదు
- కంఠంపై తుపాకి పెట్టినా నిజాలే చెబుతా..
- తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టుకు మహారాష్ట్ర ఒప్పకోలే
- కేబినేట్ ఆమోదం తరవాత త్రీమెన్ కమిటీ వేశారు
- కాళేశ్వరం నిర్ణయం మొత్తం కేసీఆర్‌దే
- **జస్టిస్ ఘోష్ కమిషన్ విచారణలో ఈటల వెల్లడి**



హైదరాబాద్,జూన్ 6(సాక్ష్యం): కాళేశ్వరం రిపోర్ట్ త్వరగా బయట పెట్టాలని.. రిపోర్ట్ విషయంలో తాత్సారం చేస్తే వదిలే ప్రసక్తి లేదని బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్

# ఛత్తీస్‌ఘడ్‌లో కొనసాగుతున్న ఎన్‌కౌంటర్లు

- మావోయిస్ట్ మరో అగ్రనేత భాస్కర్ హతం
- మైలారపు ఆడెల్లు అలియాస్ భాస్కర్‌ది ఆదిలాబాద్

రాయ్‌పూర్,జూన్ 6(సాక్ష్యం): ఛత్తీస్‌గఢ్‌లో వరుస ఎన్‌కౌంటర్లు ఆవోలను హతమారుస్తూనే ఉన్నాయి. ఇప్పటికే జరిగిన వరుస ఎన్‌కౌంటర్లతో మావోయిస్టు పార్టీకి కోలుకోలేని దెబ్బ తగిలింది. తాజాగా రెండోరోజూ ఎన్‌కౌంటర్ జరిగింది. బీజాపూర్ జిల్లాలోని నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో శుక్రవారం భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో మరో కీలక నేత మైలారపు ఆడెల్లు అలియాస్ భాస్కర్ మృతిచెందారు. ఆడెల్లు స్వస్థలం ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం పొచ్చెర గ్రామం. భాస్కర్ కేంద్ర కమిటీతోపాటు–రాష్ట్ర కమిటీకి కార్యదర్శిగా పని చేస్తున్నారు. అతి తక్కువ

మిగతా 3 లో..



# ఎపి గోదావరి, కృష్ణాలు దోచుకుంటున్నా కళ్లు తెరవరా?

- బనకచర్లపై బీఆర్ఎస్ తరపున సుప్రీంలో కేసు వేస్తాం
- అబద్దాలతో కాలం గడుపుతున్న సీఎం, మంత్రులు
- కేంద్రంతో పోరాటం చేయకుండా బిజెపి సైలెంట్ అయ్యింది
- ఉద్యోగులకు డిఎపై కేబినేట్‌లో ఇంతగా చర్చలా?
- **ప్రభుత్వం తీరుపై మండిపడ్డ హరీష్‌రావు**

సిద్దిపేట,జూన్ 6(సాక్ష్యం): అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్ రేవంత్ రెడ్డి అనుకున్నం, కానీ ఆయన్ని మించి తాత అయ్యిండు ఉత్తమ్ కుమార్ రెడ్డి అని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. ఉత్తమ్

మిగతా 3 లో..

# సంపాదకీయం

## పర్యావరణహితంగా అభివృద్ధి సాగాలి !

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని అట్టహాసంగా జరుపుకున్నాం. ప్లాస్టిక్ నిషేధంపై నేతలంతా ఉపన్యాసాలు ఇచ్చారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని అంతా హితవు చెప్పారు. అసలు ప్లాస్టిక్ కవర్ల ఉత్పత్తిపై నిషేధం విధించే ఆలోచన మాత్రం పాలకులు ఎక్కడా ప్రస్తావించడం లేదు. పర్యావరణ విధ్వంసానికి కారణమైన ప్లాస్టిక్‌ను నిరోధించేందుకు చర్యలు తీసుకోవాలి. అలాగే అందుకు ప్రత్యామ్నా యాలు ఆలోచించాలి. హోటళ్లు, ఇళ్లలో ఆకులతో తయారు చేసే కవరల్ను వాడాలి. అరిటాకులు, మోదుగు, బాదామ్ ఆకులను వినియోగించేలా చేయాలి. ప్రధానంగా పెళ్లిళ్లు, హోటళ్లలో ఈ తరహా ప్రయోగం రావాలి. ఇకపోతే పేరుకుపోతున్న ప్లాస్టిక్‌ను ఏరిపారేసే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలి. తిరుమలలో లడ్డూలను ప్లాస్టిక్ కవర్లలో ఇవ్వకుండా తాటాకు బుట్టలు, తుంగతో చేసిన లేదా జనుముతో చేసిన కవర్లన వాడాలి. ప్రయత్నం చేస్తే ఏదీ అసాధ్యం కాదు. మరోవైపు అతివృష్టి, అనావృష్టి పరిస్థితుల నుంచి బయటపడాలి. నదులను శుభ్రం చేసి, అనుసంధానం దిశగా కార్యాచరణ సిద్ధంచేయాలి. నదుల్లో ఎప్పుడూ నీరు అందుబాటులో ఉండేలా చూడాలి. యమునా కాలుష్యంపై ఢిల్లీ ఎన్నికల ముందు రోజూ వార్తలే. ఇప్పుడా విషయమే మరచి పోయారు. పాలకులు ఓటుబ్యాంక్ పథకాలు పక్కన పెట్టి ఇలాంటి వాటిని కూడా ఆలోచించాలి. భవిష్యత్ తరాల కోసం మనమంతా ఇప్పటినుంచే అడుగులు వేయాలి. వర్షాభావ పరిస్థితులు పదేళ్లకోసారి తప్పవని నిపుణులు అంటున్నారు. నైరుతి ప్రవేశించినా నేటికీ తగిన వర్షం జాడలేదు. అడపాదడపా అక్కడక్కడా పడుతున్న వర్షం లెక్కల్లోకి రాదు. వర్షాలు ముఖం చాటేస్తే జలాశయాలు వట్టిపోతాయి. లక్షలాది మంది రైతులు వర్షాలు కురిసి కాలం కలసివచ్చినా పంఇంచిన పంటలకు ధరలు రాక నష్టపోతున్నారు. వర్షాలు పడని సంవత్సరంలో పంటలు ఎండిపోయి నష్టపోతున్నారు. కాలం అయినా గాని, కరువు అయినా గాని రైతుకు మిగిలేది అప్పులే. నిపుణుల సలహాతో వ్యవసాయరంగాన్ని పారిశ్రామిక రంగంగా అభివృద్ధి చేయగలిగితే దేశం ఆర్థికంగా బలోపేతం కాగలదు. గతంలో లాగా వాగులు వంకలు పొంగే పరిస్థితి లేదు. వర్షాల తీరు ఇలాగే ఉంటే నీటి కష్టాలు తప్పేలా లేవు. ఇలాంటి సందర్భాల్లోనే ప్రత్యామ్నాయాలు ఆలోచన చేయాలి. పాలకులకు దూరదృష్టి అవసరం. నదీజలాలలను ఏటా వృధాగా సముద్రంలోకి వదలాల్సిన దుస్థితి నుంచి బయట పడాలి. వాటిని సద్వినియోగం చేసుకునే ప్రయత్నం చేయాలి. నదీ జలాలలను దేశం మొత్తానికి అందేలా...ప్రణాళికలు రూపొందించాలి. నదుల అనుసంధానంపై చర్చించాలి. దీనిపై సమగ్ర నివేదికలు రూపొందించాలి. నిపుణలను నియమించి గంగా,యమున,బ్రహ్మపుత్ర నదులను అనుసంధానించే ప్రక్రియ చేపట్టాలి. ఈ దశలో నీటి సంరక్షణతో పాటు, రైతు సంక్షేమానికి చర్యలు తీసుకునే ప్రణాళికలు ముందుకు సాగాలి. మోడీ తొలినాళ్లలో నదుల అనుసంధానం గురించి మాట్లాడారు. కానీ ఇప్పుడా మాట ఎత్తడం లేదు. ఇకపోతే వర్షాల ద్వారా మనం పాఠాలు నేర్చుకోవాలి. వరదలను నివారించి, నీటిని నిల్వ చేసుకునే పద్ధతలను అవలంబించాలి. దేశవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు పొంగుతున్న సమయంలో వాటిని జలాశయాల్లోకి మళ్లించేలా ప్రణాళికలు చేసుకోవాలి. ఉన్నకొద్దిపాటు ప్రాజెక్టుల నుంచి నీరు విడుదల చేయడంతో మళ్లీ సముద్రంలోకి నీరు చేరుతోంది. ముందస్తు ప్రణాళికలు లేకపోవడంతో దేశంలో నీటి యాజమాన్యం సరిగా లేదని ఏటా కురుస్తున్న వర్షాలు స్పష్టం చేస్తున్నాయి. దీనికితోడు అనేక జలాశయాల్లో పూడిక పేరుకుని పోతోంది. ఏటేటా వర్షాలతో ఒండ్రు చేరుతోందని నిపుణులు చెబుతున్నారు. గతంలో వరదలకు ఉత్తరాది, దక్షిణాది అన్న తేడా లేకుండా అనేక నదులు ఉప్పొంగాయి. చివరకు మళ్లీ నీరు సముద్రానికి చేరింది. ఈ దుస్థితి పోవాలంటే నీటి యాజమాన్యం అవసరం. ఇప్పటికైనా పాలకులు జాతీయ జలవిధానం రూపొందించాల్సి ఉంది. అలాగే వ్యవసాయంపై కూడా జీతాయ విధానంతో ముందుకు సాగాలి. వ్యవసాయాన్ని లాభసాటి చేసేలా, దిగుబడులు పెంచుకునేలా రైతులను ప్రోత్సహిచేలా చూసుకోవాలి. వివిధ రాష్ట్రాల్లో చెరువులను కబ్జాకోరులు మింగిన పాపానికి ఏటా కురుస్తున్న వర్షాలకు నగరాలు, పట్టణాలు, గ్రామాలు నీట మునిగిపోతున్నాయి. ఇదంతా పాలకుల పాపం కాక మరోటి కాదు. ఈ క్రమంలో గొలుసుకట్టు చెరువులను రక్షించుకోవాలి. పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని కనీసం ఇప్పటి నుంచయినా నీటి అవసరాలను గుర్తించి పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలి. వర్షపునీటిని ఒడిసి పట్టుకుని ముందుకు సాగేలా ప్రణాళికలు చేసుకోవాలి. ఇది రాష్ట్రానికి, దేశానికి కూడా వర్తించేలా ఉండాలి. వ్యవసాయ ఉత్పత్తులను పెంచి విదేశాలకు ఎగుమతి చేసే విధంగా సన్నద్ధం కావాలి. ఆర్థికమాంద్యం ముంచుకొస్తున్న వేళ కేంద్రం ఇప్పటి నుంచే చర్యలు తీసుకుంటే ఓ పదేళ్లకు కాని ఆచారణలోకి రాదు. వ్యవసాయరంగం పురోగమిస్తే, ధాన్యం దిగుబడులు తగ్గితే తప్ప భారత ఆర్థికరంగం పురోగ మించదు. ఇప్పటికే వరిధాన్యం ఇబ్బడి ముబ్బడిగా పండించడం వల్ల గోదాముల్లో మగ్గిపోతోంది. వాటిని వాడుకునే విధంగా కార్యక్రమాలు అమలు చేసుకోవాలి. అదేపనిగా వరి పండించకుండా ఇతర పంటలపైనా ప్రోత్సాహం కల్పించాలి. వంటనూనెల కోసం విదేశాలపై ఆధారపడకుండా దేశీయంగా నూనెగింజల ఉత్పత్తులను పెంచుకోవాల్సి ఉంది. ప్రధానంగా అనేకరకాల పప్పు ధాన్యాలు, వంట నూనెల దిగుమతులను పూర్తిగా నిషేధించుకుని, దేశీయంగా పండించుకునేలా వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి. కనీసం ఓ పదేళ్ల పాటు వ్యవసాయరంగ ఉత్పత్తులపై దృష్టి సారిస్తే భారతదేశం ఆర్థకంగా మళ్లీ పుంజుకోగలదు. ఆధునిక వ్యవసాయం దిశగా పురోగమించాలి. రోజురోజుకూ నిరుద్యోగం పెరిగడంతో.. ప్రజలు ఉపాధి కోసం ఎదురు చూస్తున్నారు. వారిని వ్యవసాయం వైపు మళ్లించేలా పథకాలు చేపట్టాలి. తక్షణ ఉపాధికి ఇదొక్కటే ప్రత్యామ్నాయం కాగలదు. దీంతో ఆహార ఉత్పత్తులు కూడా పెరగగలవు.

# కాశ్మీర్‌లో మరో అద్భుతం ఆవిష్కరణ



మొదటిపేజీ తరువాయి..

ఉన్నారు. భారత దేశం మరో అద్భుత కట్టడానికి కేరాఫ్ అడ్రస్‌గా మారింది. చీనాబ్ నదిపై ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే బ్రిడ్జి నిర్మాణం జరిగింది. చీనాబ్ రైల్వే బ్రిడ్జిగా పిలువబడుతున్న ఈ బ్రిడ్జి శుక్రవారం ఉదయం ప్రారంభం అయింది. భారత ప్రధాని నరేంద్ర మోదీ ఈ బ్రిడ్జిని ప్రారంభించారు. అనంతరం ఉదమ్‌పూర్.. శ్రీనగర్.. బారాముల్లా రైల్ లింక్ ప్రాజెక్టును జాతికి అంకితం చేశారు.. ఈ చీనాబ్ రైల్వే వంతెన ఈఫిల్ టవర్ కంటే ఎత్తుగా ఉంటుంది. ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే వంతెన చినాబ్ సొంతం. అలాంటి రైల్వే వంతెనను ప్రధాని మోడీ శుక్రవారం జాతికి అంకింతం చేశారు. రూ.46వేల కోట్లతో ఈ ప్రాజెక్టును నిర్మించారు. శ్రీ మాతా వైష్ణో దేవి కత్రా నుంచి శ్రీనగర్ వరకు వందే భారత్ రైలును కూడా జెండా ఊపి ప్రారంభించారు. వంతెన కారణంగా ఈ మార్గం ప్రధానంగా పర్యాటరంగాన్ని మరింత ఆకర్షించనుంది. శ్రీ మాతా వైష్ణో దేవి ఆలయాన్ని వందలాది మంది యాత్రికులు దర్శిస్తుంటారు. ఈ రైల్వే వంతెన ప్రారంభంతో పర్యాటకరంగంగా మరింత పుంజుకోనుంది. ఈ చినాబ్ బ్రిడ్జి 1,315 మీటర్లు విస్తరించి ఉంది. కఠినమైన వాతావరణాన్ని కూడా ఈ వంతెన తట్టు-కోగలదు. ఈ ప్రాంతం భూకంపం జోన్ 5లో ఉంది. ఇంజనీర్లు అత్యంత అద్భుతంగా ప్రణాళికలు వేసి ఈ బ్రిడ్జిని నిర్మించారు. గంటకు 260 కిలోమీటర్ల వేగంతో ప్రచండమైన గాలులు వీచినా ఈ వంతెనకు ఏం కాదు. బలమైన గాలులు తట్టుకునే విధంగా నిర్మించారు. ఇక వంతెన నిర్మించడానికి దాదాపు 30,000 టన్నుల ఉక్కును ఉపయోగించారు. ప్రస్తుతం ఇదే ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే ఆర్చ్ వంతెనగా నిలుస్తుంది. చీనాబ్ వంతెన నిర్మాణం 2002లో వాజ్‌పేయ్ హయాంలో ప్రారంభించగా 2022లో మోడీ హయాంలో పూర్తయ్యింది. ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైలు మార్గం ప్రాజెక్టులో భాగంగా ఈ ప్రాజెక్టను ప్రారంభించి విజయవంతంగా ముగించారు.

శనివారం నుంచి శ్రీ మాతా వైష్ణో దేవి కత్రా రైల్వే స్టేషన్ నుంచి శ్రీనగర్ వరకు వందే భారత్ రైళ్లు పరిగెత్తనున్నాయి. ప్రధాని ప్రారంభించిన చీనాబ్ రైల్వే బ్రిడ్జి ప్రత్యేకతల విషయానికి వస్తే.. ఇది ఈఫిల్ టవర్ కంటే చాలా ఎత్తైనది. ఈఫిల్ టవర్ ఎత్తు 330 మీటర్లు మాత్రమే. కానీ, ఈ బ్రిడ్జి ఏకంగా 359 మీటర్ల ఎత్తులో ఉంది. ఈ బ్రిడ్జి పొడవు 1,315 మీటర్లు. కట్టింగ్ ఎడ్జ్ ఇంజనీరింగ్ టెక్నాలజీతో దీన్ని నిర్మించారు. ఈ బ్రిడ్జి గంటకు 266 కిలోమీటర్ల వేగంతో గాలి వీచినా కూడా ఏమాత్రం చెక్కు చెదరదు. ఈ బ్రిడ్జిలో ఆసక్తికరమైన మరో ప్రత్యేకత ఏంటంటే.. ఆ బ్రిడ్జి బ్లాస్ట్ రెసిస్టంట్ స్టీలు, కాంక్రీట్‌తో తయారు అయింది. బాంబు దాడులను సైతం బ్రిడ్జి తట్టుకుని నిలబడగలదు. చినాబ్ వంతెన ప్రారంభోత్సవం జమ్మూకశ్మీర్ పురోగతికి ప్రతిబింబమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా.. కశ్మీర్‌లో అభివృద్ధిని ఆపలేరన్నారు పహల్గాం దాడి, ఆపరేషన్ సిందూర్ గురించి ప్రస్తావించారు. ఉగ్రవాదులకు తగిన గుణపాఠం చెప్పామని పునరుద్ఘాటించారు. మన పొరుగు దేశం పర్యాటకానికి, మానవత్వానికి వ్యతిరేకం. మన పర్యాటకాన్ని దెబ్బతీసి పేదల పొట్టగొట్టాలని చూస్తోంది. ఆదిల్ హుస్సేన్ గుర్రం మీద పర్యాటకులను తీసుకెళ్లే పోనీవాలా. తన కుటుంబాన్ని పోషించేందుకు కష్టపడే అతడు.. ఆ రోజు ఉగ్రవాదులతో వీరోచితంగా పోరాడాడు. అతడినీ ఉగ్రవాదులు పొట్టనబెట్టుకున్నారు. ఉగ్రవాదంపై పోరాటంలో వెనక్కి తగ్గేది లేదు. పాక్ కుయుక్తులను భారత్ ఎప్పటికప్పుడు ఎండగడుతూనే ఉంటుందన్నారు.. ఉగ్ర కుట్రలకు దీటుగా బదులిస్తున్నాం. కశ్మీర్‌లో పర్యాటకాన్ని ధ్వంసం చేయాలని, దేశంలో అల్లర్లు సృష్టించాలని పహల్గాంలో ఉగ్రవాదులు దాడికి పాల్పడ్డారు. అమాయక ప్రజల ప్రాణాలు పొట్టనబెట్టుకున్నారు. దానికి ప్రతీకారంగా ఆపరేషన్ సిందూర్‌తో మన శక్తి ఏంటో చూపించాం. సరిగ్గా నెల రోజుల క్రితం పొరుగు దేశంలోని ఉగ్ర స్థావరాలను నేలమట్టం చేశాం. పాక్ నాయకత్వానికి నిద్ర లేకుండా చేశాం. ఎన్ని కుట్రలు పన్నినా కశ్మీర్ అభివృద్ధిని అడ్డుకోలేరని మోదీ పునరుద్ఘాటించారు. ఈఫిల్ టవర్ కన్నా ఎత్తైన వంతెనను నిర్మించుకున్నాం. భారత ఇంజినీరింగ్ నైపుణ్యానికి చినాబ్ బ్రిడ్జ్ ఓ ప్రతీక. ఈ వంతెన నిర్మాణంతో ఈ ప్రాంతం పర్యాటక ఆకర్షణగా నిలుస్తుంది. ఈ బ్రిడ్జ్ నిర్మాణంలో ఎన్నో సవాళ్లు ఎదురైనా.. మాతా వైష్ణోదేవి ఆశీర్వాదంతో ఇది సాధ్యమైంది. ఈ రోజుతో భారత రైల్వే నెట్‌వర్క్‌తో కశ్మీర్ కూడా అనుసంధానమైంది. ఇక కశ్మీర్ నుంచి కన్యాకుమారి అనేది వాస్తవ రూపంలోకి వచ్చినట్లయ్యింది. ఈ రోజు కోసం అనేక తరాలు ఎదురుచూశాయి. సీఎం ఒమర్ అబ్దుల్లా కూడా 8వ తరగతి నుంచే ఈ ప్రాజెక్ట్ కోసం కలలు కన్నారు. ఇప్పుడు భాజపా ప్రభుత్వం దాన్ని నెరవేర్చిందని ప్రధాని మోదీ తెలిపారు. శతాబ్దాల కలను నెరవేరుస్తూ ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే ఆర్చ్ బ్రిడ్జి చీనాబ్ రైల్ బ్రిడ్జిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం నాడు ప్రారంభించారు. కట్‌డా నుంచి కాశ్మీర్‌కు వెళ్లే వందేభారత్ రైలుకు జెండా ఊపడం ద్వారా వంతెన అందుబాటులోకి వచ్చింది. బ్రిటిషర్ల కాలం నాటి ప్రణాళిక ఇన్నేళ్లకు కార్యరూపం దాల్చిందంటూ ప్రధాని మోదీపై కాశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా ప్రశంసలు కురిపించారు. బ్రిటిషర్లు చేయలేని పని మోదీ చేశారని ఈ సందర్భంగా ఏర్పాటు- చేసిన కార్యక్రమంలో ఒమర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ -ట్రైన్ సర్వీస్ కోసం ఎందరో కలలు కన్నారని, బ్రిటిషర్లు ఆ పని చేయలేకపోయినప్పటికీ ప్రధాని దానిని పూర్తి చేశారన్నారు. ఇప్పుడు కాశ్మీర్ లోయకు యావద్దేశంతో అనుసంధానం జరిగిందని అన్నారు. ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైల్ లింగ్ ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన చినాబ్ వంతెన మోడ్రన్ ఇంజనీరింగ్ అద్భుతంగా నిలిచింది. 1,315 మీటర్ల పొడవు, 359 మీటర్ల ఎత్తుతో నిర్మించిన ఈ వంతెన ప్రపంచంలో ఎత్తైన ఐఫిల్ టవర్ టవర్ కంటే 30 మీటర్లు ఎక్కువ కావడం విశేషం. 2002లో అటల్ బిహారీ వాజ్‌పేయి హయాంలో ఈ ప్రాజెక్టుకు రూపకల్పన జరిగింది. 23 ఏళ్ల తర్వాత ప్రధానమంత్రి మోదీ దీనిని సాకారం చేశారు. చీనాబ్ బ్రిడ్జి వంతెన ప్రారంభోత్సవానికి రాజకీయ ప్రాధాన్యత ఉందని ఒమర్ అబ్దుల్లా పేర్కొంటూ, ఇందుకు గత నాయకులు ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. త్వరలోనే జమ్మూకాశ్మీర్‌కు తిరిగి రాష్ట్ర హోదా లభిస్తుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. అటల్ బిహారీ వాజ్‌పేయి పేరును ఈ సందర్భంగా గుర్తుచేసుకోకుంటే తాను తప్పుచేసిన వాడినవుతానని సీఎం అన్నారు. తాను 8వ తరగతిలో ఉన్నప్పుడు ప్రాజెక్టుకు శంకుస్థాపన జరిగిందని ఒమర్ గుర్తుచేసుకున్నారు. ఇప్పుడు తన వయస్సు 55 ఏళ్లని, ఇప్పటికి ప్రాజెక్టు పూర్తయిందని చెప్పుకొచ్చారు. ఈ ప్రాజెక్టులు జాతీయ ప్రాధాన్యత కలిగినవిగా వాజ్‌పేయి హోదా ఇవ్వడం, అలాగే బడ్జెట్‌ను పెంచడం వల్లే నేడు ఇది సాకారమైందని అన్నారు. జమ్మూకాశ్మీర్‌లోని అనంతనాగ్ స్టేషన్ నుంచి బనిహాల్ టన్నెల్, కాత్రా స్టేషన్, ఇప్పుడు చీనాబ్ బ్రిడ్జ్.. ఇలా ప్రతి కీలక ప్రాజెక్టులో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పాలుపంచుకునే అవకాశం కలగడం తన అదృష్టమని ఒమర్ అబ్దుల్లా అన్నారు. ఈ వంతెన లాగానే పలు మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు శరవేగంగా నిర్మాణమవు తున్నాయని చెప్పారు. చీనాబ్ రైల్వే బ్రిడ్జి అంటే కేవలం స్టీలు, కాంక్రీట్‌తో నిర్మితమైనదే కాదని, తరతరాల ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపమని తెలిపారు. జమ్ముకశ్మీర్ ప్రజలకు ఇది ఎంతో ఉపయుక్తంగా ఉంటు-ందని చెప్పారు. వికసిత్ జమ్మూకాశ్మీర్ లక్ష్య సాధనకు చిత్తశుద్ధితో పనిచేస్తామని, జమ్మూకాశ్మీర్ ప్రజల తరఫున ప్రధానమంత్రికి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియ జేసుకుంటున్నానని అన్నారు.

# ఆగస్టు 3న నీట్

మొదటిపేజీ తరువాయి..

జరగాల్సిన పరీక్షను ఆగస్టు 3వ తేదీన నిర్వహించేందుకు అనుమతి ఇచ్చింది. ఈ పిటిషన్ విచారణ సందర్భంగా న్యాయమూర్తి పీకే మిశ్రా నేతృత్వంలోని బెంచ్.. పరీక్ష వాయిదాపై కేంద్రాన్ని, ఎన్‌బీఈని ప్రశ్నించింది. 'ఇంకా రెండు నెలలు పరీక్షను వాయిదా వేయటం ఎందుకు..జులై రెండు లేదా మూడో వారంలో పరీక్ష నిర్వహించవచ్చుగా' అని అడిగింది. కేంద్రం తరపున అదనపు సోలిసిటర్ జనరల్ కేఎం నటరాజ్ స్పందిస్తూ..' లాజిస్టికల్ సవాళ్ల కారణంగా పరీక్ష వాయిదా పడింది. పరీక్ష కేంద్రాల సంఖ్యను రెట్టింపు చేయడం, కఠినమైన భద్రతా ఏర్పాట్లను చేపట్టడం వంటి వాటి కోసం ఈ నిర్ణయం తీసుకోవటం జరిగింది. చిన్న పొరపాట్లు- పరీక్ష పక్రియపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. అందుకే పరీక్షను వాయిదా వేయడానికి ఎన్బీఈ నిర్ణయించిందని తెలిపారు.అనంతరం న్యాయమూర్తి మిశ్రా మాట్లాడుతూ.. ' పరీక్ష ఎప్పుడు జరిగినా నిష్పక్షపాతంగా, సమగ్ర భద్రతతో జరగాలని స్పష్టం చేశారు. గత వారం ఇచ్చిన తీర్పును కూడా సుప్రీంకోర్టు ప్రస్తావించింది. అప్పటి నుంచి మీరు ఏం చేశారంటూ ఎన్‌బీఈని ప్రశ్నించింది. దీనిపై ఎన్‌బీఈ మాట్లాడుతూ.. ' పరీక్ష విషయంలో మేము ఏమాత్రం రాజీ పడదలచుకోవడం లేదని స్పష్టం చేసింది. కాగా, నీట్ పీజీ పరీక్షను రెండు షిఫ్టుల్లో జరపడానికి పర్మీషన్ కోరుతూ ఎన్‌బీఈ గతంలో సుప్రీం కోర్టును ఆశ్రయించింది. దానిపై విచారణ జరిపిన కోర్టు ఎన్‌బీఈ ప్రతిపాదనను తోసిపుచ్చింది. రెండు షిఫ్టుల్లో పరీక్షలు జరిగితే విద్యార్థులపై చెడుగా ప్రభావం చూపే అవకాశం ఉందని అభిప్రాయపడింది. దేశ వ్యాప్తంగా ఒకే షిఫ్టులో పరీక్ష పెట్టాలని తేల్చి చెప్పింది. ఈ నేపథ్యంలోనే పరీక్ష ఒకే షిఫ్టులో జరపడానికి మరింత సమయం కావాలని బోర్డు కోరింది. దీనిపై శుక్రవారం విచారణ జరిపిన కోర్టు ఆగస్టు 3వ తేదీన పరీక్ష జరపడానికి అవకాశం కల్పించింది. ఒకే షిఫ్ట్‌లో పరీక్షను ముగించాలని ఇటీవల అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పరీక్ష నిర్వహణ తేదీని జూన్ 15 నుంచి మార్చుకునేందుకు వీలు కల్పించింది.

వైద్య విద్యలో పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సుల ప్రవేశాలకు నిర్వహించే జాతీయస్థాయి అర్హత పరీక్ష (నీట్)కు సంబంధించి ఇటీవల సుప్రీంలో విచారణ జరిగింది. పరీక్షను రెండు షిఫ్ట్‌లలో నిర్వహించడానికి నిరాకరించింది. దానివల్ల కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయని పేర్కొంది. పరీక్ష నిర్వహణలో పూర్తి పారదర్శకతను పాటించాలని, సురక్షితమైన పరీక్షా కేంద్రాలనే ఎంచుకోవాలని సూచించింది. రెండు ప్రశ్నపత్రాలు ఎప్పటికీ ఒకేవిధమైన కాఠిన్య లేదా సులభ స్థాయిని కలిగిఉండవని అభిప్రాయపడింది. పోటీ- తీవ్రత దృష్ట్యా ప్రతి మార్కూ ర్యాంకు నిర్ధరణలో అత్యంత కీలకమేనని తెలిపింది. నార్మలైజేషన్ విధానాన్ని కొన్ని ప్రత్యేక కేసుల్లో మాత్రమే అనుసరించాలని, ప్రతి ఏడాదీ నిర్వహించుకొనే పరీక్షకు అది సరికాదని ధర్మాసనం పేర్కొంది.

# యాదగిరి గుట్టలో యూనివర్సిటీ నిర్మిస్తాం



మొదటిపేజీ తరువాయి..

ఈ పర్యటనలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. తుర్కపల్లి మండలంలో 66 వేల ఎకరాల ఆయకట్టు లక్ష్యంగా నిర్మించబోతున్న గంధమల్ల రిజర్వాయర్ కు శంకు స్థాపన చేశారు. అలాగే ఇంటిగ్రేటెడ్ స్కూల్, యాదగిరిగుట్ట మెడికల్ కాలేజ్, వేద పాఠశాల నిర్మాణాలకు భూమి పూజ చేశారు. కొలనుపాక-కాల్వపల్లి హైలెవెల్ వంతెన, మోటకొండూరులో ఎంపీపీ, మండలాఫీసు, పోలీస్ స్టేషన్ భవనాలకు కూడా శంకు స్థాపన చేశారు. అయితే.. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. యాదగిరిగుట్టలో యూనివర్సిటీని ఏర్పాటు చేసి అభివృద్ధి చేస్తామన్నారు. మూసీనది ప్రక్షాళన చేస్తామని ఆనాడే చెప్పామని, సబర్మతి, గంగా, యమున ప్రక్షాళన చేస్తున్నప్పుడు మూసీ ఎందుకు ప్రక్షాళన చేయకూడదని ఆయన వ్యాఖ్యానించారు. అంతేకాకుండా.. ఎర్రవల్లి, మొయినాబాద్, జన్వాడ ఫాంహౌస్‌లు లాక్కుంటామని మేం అనడం లేదని, గోదావరి జలాలతో మూసీ ప్రక్షాళన చేస్తామనే అంటున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లో మూసీ పక్కన ఉన్నవారి ఇళ్లను కూలుస్తున్నామని దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. మూసీ పక్కన ఉన్నవారంతా మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లా నుంచి వచ్చినవారే అని ఆయన అన్నారు. వారికి వెయ్యి ఎకరాలు కేటాయిస్తామని చెప్పామని, 50 వేలు జేబులో లేని మందుల సామేల్‌ను 50వేల మెజార్టీతో నల్గొండ జిల్లా ప్రజలు గెలిపించారని సీఎం రేవంత్ అన్నారు. అలాగే యాదాద్రి జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఆలేరు నియోజకవర్గంలో రూ.1500 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం తిరుమలాపూర్ ఏర్పాటు- చేసిన బహిరంగ సభలో పాల్గొన్న రేవంత్ కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం గురించి ప్రజలకు తెలియచెప్పే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మీద రేవంత్ విమర్శలు, సెటైర్లు సంధించారు. ఈ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి, ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తదితరులు పాల్గొన్నారు. పదేళ్లలో ఏ ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేకపోయిన ఘనత బిఆర్ఎస్‌దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట వద్ద అపచారానికి మూల్యం చెల్లించుకున్నారు. పాపాలు చేసినందునే మీ పరిస్థితి ఆ విధంగా మారింది. తమ పార్టీలో దెయ్యాలు చేరాయని ఆ పార్టీ నాయకురాలే చెప్పారు. జవాబివ్వలేక దెయ్యాల నేత ఫాంహౌస్‌లో నిద్రపోతున్నారు. బీఆర్ఎస్ కాదు.. డీఆర్ఎస్.. దెయ్యాల రాజ్యసమితి. కొరివి దెయ్యాలను తరిమికొట్టే బాధ్యత నేను తీసుకుంటా. అందుకు కార్యకర్తల సహకారం కావాలని రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలో రూ.1500 కోట్లతో చేపట్టే పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు. బంగారు తెలంగాణ ముసుగులో పదేళ్లు దోచుకున్న వాళ్లా నన్ను ప్రశ్నించేది. వాసాలమర్రి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని ఇళ్లన్నీ కూలగొట్టారు. ఆ తర్వాత కేసీఆర్ ఆ గ్రామాన్ని పట్టించు కోలేదు. పదేళ్లు దోచుకొని రాష్ట్రాన్ని రావణకాష్టంలా మార్చారు. రూ.8లక్షల కోట్లు- అప్పులు చేసి రాష్ట్రాన్ని దివాళా తీశారు. విద్యార్థులు, రైతులు, ఉద్యమకారులను పొట్టన పెట్టుకున్నారు. పేదలను తప్పుదోవ పట్టించి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. రూ.20లక్షల కోట్లు ఉంటే రూ.2వేల కోట్లతో ఎస్ఎల్‌బీసీ పూర్తి చేయలేదు అంటూ నిప్పులు చెరిగారు. యాదాద్రిని తిరిగి యాదగిరిగుట్టగా మార్చాం. కొండపై భక్తులు నిద్రించేలా.. ఆటోలు నడిచేలా చేస్తాం. 60 కిలోల బంగారంతో ఆలయ గోపురం నిర్మాణం చేపట్టాలని నిర్ణయించాం. టీటీడీ బోర్డు మాదిరిగా తెలంగాణలోనూ వైటీడీ ఏర్పాటు చేశాం. యాదగిరిగుట్టలోని విద్యాసంస్థలను వర్సిటీ స్థాయికి అభివృద్ధి చేస్తాం. ఎవరు అడ్డంపడినా సరే.. మూసీ ప్రక్షాళన చేసి నల్గొండ రైతులను ఆదుకుంటాం. గోదావరి జలాలతో మూసీ నదిని నింపుతాం. సబర్మతి, గంగా నదులు ప్రక్షాళన చేసుకోవచ్చు.. మూసీ నదిని మాత్రం ప్రక్షాళన చేయకూడదా అని ప్రశ్నించారు. సభలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, దామోదర రాజనర్సింహ, ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# కేటీఆర్‌కు సుప్రీం నోటీసులు

మొదటిపేజీ తరువాయి..

ప్రభుత్వం రూ.25 వేల కోట్ల కుంభకోణానికి పాల్పడిందంటూ కేటీఆర్ గతంలో ఆరోపణలు చేశారు. దీంతో కేటీఆర్ చేసిన ఆరోపణలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ నాయకురాలు ఆత్రం సుగుణ.. ఉట్నూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ నేత ఫిర్యాదుతో కేటీఆర్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. తనపై నమోదైన కేసును కొట్టివేయాలని గతంలోనే కేటీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. వాదనలు విన్న హైకోర్టు.. కేటీఆర్‌పై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టి వేస్తూ తీర్పు ఇచ్చింది. అయితే హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుగుణ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై శుక్రవారం విచారణ జరుగగా.. పిటిషన్‌పై సమాధానం చెప్పాలంటూ కేటీఆర్‌కు సుప్రీం ధర్మాసనం నోటీసులు జారీ చేసింది.



# బనకచర్లతో తెలంగాణకు అన్యాయం




మొదటిపేజీ తరువాయి..

వస్తే అన్ని నిబంధనలు పరిశీలిస్తామని పాటిల్ చెప్పారు. చట్టం ప్రకారం ముందుకెళ్తామని ఆయన హామీ ఇచ్చారు. ఏపీ ఉల్లంఘనలను పూర్తిగా లేఖల్లో వివరించాం. చట్టవిరుద్ధంగా ఏపీకి కేంద్రం సహకరిస్తుందని అనుకోవట్లేదు. తెలంగాణకు అన్యాయం జరిగితే.. ఎంత వర-కై-నా పోరాడుతాం. తెలంగాణ నీటి హక్కుల కోసం రాజీలేని పోరాటం చేస్తాం.. వెనక్కి తగ్గేదేలే. కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కేంద్రాన్ని ఒప్పించాలి. కృష్ణాలో అన్యాయం జరుగుతుంటే పదేళ్లు భారాస సహకరించింది. ఉమ్మడి ఏపీలో కృష్ణా నీటిలో తెలంగాణ వాటా 724 టీ-ఎంసీలు ఏపీకి వెళితే భారాస హయాంలో 1,254 టీ-ఎంసీలు తరలించారు. కాళేశ్వరానికి వృథా ఖర్చు చేయకుంటే కృష్ణా ప్రాజెక్టులు అన్నీ పూర్తయ్యేవి. తుమ్మిడిహట్టి దగ్గర కాకుండా.. మేడిగడ్డ వద్ద కట్టడం వల్ల రూ.68వేల కోట్లు- కాళేశ్వరం ప్రాజెక్టుకు అదనపు ఖర్చు అయింది. ఏపీకి 512 టీ-ఎంసీలు, తెలంగాణకు 299 టీ-ఎంసీలు చాలని సంతకం చేసింది భారాస ప్రభుత్వం కాదా? కృష్ణా నీళ్లలో అప్పుడు మోసం చేసి ఇప్పుడు భారాస నేతలు నాటకాలు ఆడుతున్నారని మంత్రి ఉత్తమ్ మండిపడ్డారు.

## సిమ్లా ఒప్పందానికి ఇక విలువలేదు

మొదటిపేజీ తరువాయి..

మే 8,9,10 తేదీల్లో పాక్ సైన్యం భారత మిలిటరీ బేస్‌లపై దాడికి యత్నించగా.. మన దళాలు తిప్పికొట్టాయి. ఆ తర్వాత పాక్ అభ్యర్థన మేరకు భారత్ ఆపరేషన్ సిందూర్‌కు తాత్కాలిక విరామం ప్రకటించిన విషయం తెలిసిందే. భారత్‌తో 1972లో జరిగిన సిమ్లా ఒప్పందం నుంచి వైదొలగే అంశంపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని పాకిస్థాన్ విదేశాంగ శాఖ వివరణ ఇచ్చింది. ఆ దేశ రక్షణ మంత్రి ఖవాజా ఆసీఫ్ మాట్లాడుతూ సిమ్లా ఒప్పందానికి ఇక విలువలేదు.. అదొక డెడ్ డాక్యుమెంట్ అని వ్యాఖ్యానించారు. సింధూజలాల ఒప్పందాన్ని సస్పెండ్ చేశారో లేదో తెలియదు గానీ.. సిమ్లా అగ్రిమెంట్ పనైపోయిందని పేర్కొన్నారు. దీంతో తాము 1948 నాటి స్థితికి చేరుకొన్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న నియంత్రణ రేఖ కాస్తా కేవలం కాల్పుల విరమణ రేఖగా భావిస్తామన్నది ఆయన ఉద్దేశం. 1948 భారత్-పాక్ యుద్ధం తర్వాత దీనిని ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో విదేశాంగశాఖ ప్రతినిధి వివరణ ఇస్తూ భారత్‌తో ఏ ద్వైపాక్షిక ఒప్పందాన్ని రద్దు చేసుకోవడానికి అధికారికంగా ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. దీంతో ప్రస్తుతం ఆ దేశంతో ఉన్న సిమ్లా ఒప్పందంతో సహా అన్ని ద్వైపాక్షిక ఒప్పందాలు అమల్లో ఉంటాయని ఆ దేశానికి చెందిన ది ఎక్స్‌ప్రెస్ ట్రిబ్యూన్‌కు వెల్లడించారు. 1971లో భారత్-పాక్ యుద్ధం తర్వాత ఈ ఒప్పందం చేసుకొన్నారు. దీని ప్రకారం భారత్-పాక్ సంబంధాల నిర్వహణకు సంబంధించిన చర్యలు తీసుకొంటారు. ఈ ఒప్పందం ద్వారా శాంతియుత ద్వైపాక్షిక సంబంధాలను



పునరుద్ధరించుకోవాలని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించుకోవాలని రెండు దేశాలు తీర్మానించాయి. ఇందులో కశ్మీర్ అంశమూ ఉంది. ఈ ఒప్పందంపై అప్పటి భారత ప్రధాని ఇందిరా గాంధీ, పాక్ అధ్యక్షుడు జుల్ఫికర్ అలీ భుట్టో సంతకాలు చేశారు. దీని ప్రకారం ఇరుదేశాలు మూడో దేశం జోక్యం లేకుండా ద్వైపాక్షిక చర్చల ద్వారా వివాదాలను పరిష్కరించుకోవాలి. జమ్మూ కశ్మీర్‌లో కాల్పుల విరమణ లైన్‌గా నియంత్రణ రేఖను పునర్నిర్వచించడం. దానిని మార్చకూడదన్న నిర్ణయానికి రెండు దేశాలు కట్టుబడటం. బంగ్లాదేశ్ సార్వభౌమత్వాన్ని గుర్తించడంతోపాటు- ఆ దేశంతో సంబంధాలను సాధారణ స్థితికి తేవడానికి పాకిస్థాన్ కట్టుబడటం వంటి అంశాలున్నాయి.

# ఛత్తీస్‌ఘడ్‌లో కొనసాగుతున్న ఎన్‌కౌంటర్లు

మొదటిపేజీ తరువాయి..

సమయంలోనే రాష్ట్ర కమిటీ స్థాయికి భాస్కర్ ఎదిగారు. తెలంగాణ, ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల రిక్రూట్‌మెంట్‌లో ఆయన కీలక పాత్ర పోషించారు. అతడి తలపై రూ.25లక్షల రివార్డు ఉంది. ఈ ఎన్‌కౌంటర్ జరిగిన ఘటనా స్థలంలో ఏకే 47తోపాటు పలు ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని సమాచారం. కాగా మావోల, భద్రతా దళాల మధ్య ఇంకా ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయి. గురువారం నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారంటూ భద్రతా బలగాలకు సమాచారం అందింది. దీంతో ఈ ప్రాంతంలో భద్రతా బలగాలు, పోలీసులు కూంబింగ్ చేపట్టారు. ఈ విషయాన్ని మావోయిస్టులు పసిగట్టారు. కూంబింగ్ నిర్వహిస్తున్న భద్రతా బలగాలపైకి కాల్పులు జరిపారు. దీంతో వారు ఎదురుకాల్పులకు దిగారు. ఈ కాల్పుల్లో మావోయిస్టు అగ్రనేత సుధాకర్ మరణించారు. అతడి తలపై రూ. కోటి రివార్డు ఉన్న సంగతి తెలిసిందే. ఇదే ఎన్‌కౌంటర్‌లో పలువురు మావోయిస్టు సైతం మృతిచెందిన విషయం విదితమే. ఇదే ప్రాంతంలో భారీగా ఆయుధాలను సైతం భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. మరోవైపు వచ్చే ఏడాది మార్చి నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించేందుకు ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్రం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అందులో భాగంగా ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన పలు ఎన్‌కౌంటర్‌లలో ఇప్పటికే వందలాది మంది మావోయిస్టులు మృతి చెందారు. అలాగే ప్రభుత్వం ఎదుట మరికొంతమంది మావోయిస్టులు లొంగిపోయారు. ఇంకొంతమంది మావోయిస్టులను పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే.

## ఎపి గోదావరి, కృష్ణాలు దోచుకుంటున్నా

# కళ్లు తెరవరా?

మొదటిపేజీ తరువాయి..

అబద్దాలు చూస్తే గోబెల్స్ అనేవాడు ఉంటే ఉరి పెట్టుకునేవాడు అని హరీశ్‌రావు అన్నారు. దుబ్బాకలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు– బీజేపీ ఎంపీలపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

రాష్ట్ర ప్రభుత్వ కేబినెట్ సమావేశం నిరాశపరిచిందని మాజీ మంత్రి హరీష్ రావువ్యాఖ్యలు చేశారు. ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం మరిచిపోయిందన్నారు. గాలి మోటార్‌పై తిరుగుతూ గాలి మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఒక్క డీఏ ఇచ్చేందుకు ముచ్చటగా మూడు కమిటీలు వేశారని... దీనికి కేబినెట్‌లో అయిదు గంటల చర్చ చేశారని వ్యాఖ్యలు చేశారు. ఉద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం నిట్ట నిలువునా ముంచుతోందన్నారు. తక్షణమే మూడు డీఏలు చెల్లించాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు. ఉద్యోగస్తులపై సర్కార్ కేసులు పెడుతోందన్నారు. ప్రతి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు అప్పులు తెచ్చి గ్రామాల్లో పనులు నిర్వహిస్తున్నారని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అబద్ధాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మించిపోయారని వ్యాఖ్యలు చేశారు. ఉత్తమ్ కుమార్ ఏది మాట్లాడినా అబద్ధమే అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో క్రాప్ హాలిడే ప్రకటించిందన్నారు.

65 టీఎంసీల నీటిని ఉపయోగించకుండా చేసింది ఉత్తమ్ అంటూ ఆరోపించారు. నీతి ఆయోగ్ మీటింగ్‌లో ప్రధానిని రేవంత్ రెడ్డి ఎందుకు ప్రశ్నించలేదని అడిగారు. గోదావరి బనకచర్ల కోసం బీఆర్ఎస్ పార్టీ సుప్రీంకోర్టు వెళ్తుందన్నారు. గోదావరి బనకచర్ల మీద బీజేపీ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. శ్రీశైలం రైడింగ్ ప్రాజెక్టు పనులు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. గోదావరి బనకచర్ల ప్రాజెక్టును ఉత్తమ్ కుమార్ రెడ్డి అడ్డుకోవాలన్నారు. కాళేశ్వరం కుప్ప కూలిందని చెప్పే రేవంత్ రెడ్డి గంధమళ్ళకు నీళ్లు ఎక్కడి నుంచి వస్తాయని ప్రశ్నించారు. కాళేశ్వరం కూలిందని కాంగ్రెస్ ప్రభుత్వం గ్లోబల్ ప్రచారం చేస్తోందని మాజీ మంత్రి హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను స్టే తెచ్చి ఆపిందే బిఆర్ఎస్, కేసీఆర్ అని హరీశ్‌రావు గుర్తు చేశారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి విజయవాడకు పోయి చంద్రబాబును కలిసి బజ్జీలు తిని వచ్చిండు. అప్పటి నుంచి ఏం మాట్లాడటం లేదు. కృష్ణా నది జలాల్లో రాష్ట్ర చరిత్రలో ఎప్పుడు వాడనంత తక్కువ నీళ్లు వాడింది కాంగ్రెస్ ప్రభుత్వం. ఆంధ్రాకు దాసోహం చేసి, ఖమ్మం, నల్లగొండ, మహబూబ్ నగర్‌లో పంటలను ఎండబెట్టింది కాంగ్రెస్. తాత్కాలిక కేటాయింపుల ప్రకారం, 65 టీ–ఎంసీలు తక్కువ వాడిన చేతగాని దద్దమ్మ ప్రభుత్వం.

ఆరున్నర లక్ష ఎకరాలకు నీళ్లు ఇవ్వకపోవడమే, పంట ఎండబెట్టడమే. దీనికి సమాధానం చెప్పు, చెంపేలేసుకొని ముక్కు భూమికి రాయి ఉత్తమ్ కుమార్ రెడ్డి అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కేబినెట్‌లో బనకచర్ల గురించి మాట్లాడేందుకు సమయం లేదా? ఇంతకంటే ముఖ్యమైన అంశం ఇంకోటి ఉ ంటదా? ఐదు గంటలు కమిషన్లు, పర్సెంటేజీలు, హైకమాండ్‌కు పంపే మూటల గురించి మాట్లాడారా? 400 టీఎంసీల గోదావరి జలాలను అక్రమంగా ఏపీ తరలిస్తుంటే గుడ్లు అప్పగించుకొని చూస్తారా? సుప్రీం కోర్టుకు వెళ్లరా, కేంద్ర మంత్రిని కలవరా, నీతి అయోగ్‌లో సీఎం ఎందుకు మాట్లాడలేదు. ఉత్తమ్ కుమార్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నట్లు హరీశ్‌రావు పేర్కొన్నారు. అపెక్స్ కమిటి అనుమతి లేకుండా, అంతర్ రాష్ట్ర అనుమతి లేకుండా, గోదావరి ట్రిబ్యునల్ అనుమతి లేకుండా ప్రాజెక్టు కడుతుంటే ఎందుకు మౌనం. చంద్రబాబును ఎదురించే దమ్ము సత్తా లేదా, ఎందుకు లాగులు తడుస్తున్నాయి. ఎందుకు సుప్రీం కోర్టుకు వెళ్లరు, ఎందుకు ప్రధానిని ప్రశ్నించరు. బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నారు. పూర్తిగా ఏపీకి దాసోహం అయిపోయారు. రాష్ట్రం స్పందించకుంటే సుప్రీం కోర్టుకు బిఆర్ఎస్ వెళ్తుందని చెప్పినం. ఇప్పటికీ ఆ మాటకు కట్టు–బడి ఉన్నామని హరీశ్‌రావు స్పష్టం చేశారు. లేఖలు రాసి చేతులు దులుపుకుంటన్నారు. అఖిల పక్షాన్ని కేంద్రం వద్దకు తీసుకువెళ్లాలి, జంతర్ మంతర్ వద్ద ధర్నా చేద్దాం పదండి. కృష్ణా నదిలో న్యాయమైన వాటా కిందకి వదిలింది మీరు, గోదావరి బనకచర్ల కడుతుంటే చేతులు కట్టు–కొని చూస్తున్నది మీరు, శ్రీశైలం రైట్ కెనాల్ లైనింగ్ జరుగుతుంటే ఆపకుండా చూస్తున్నది మీరు, బిఆర్ఎస్ లైనింగ్ పనులు ఆపిస్తే ఇప్పుడు మీరు వచ్చాక మొదలు పెట్టారు. తక్షణం ఆ పనులను నిలిపి వేయించాలని డిమాండ్ చేసారు. రాష్ట్రానికి అన్యాయం జరుగుతుంటే బిజేపీ పెదవి విప్పడం లేదు. గోదావరి బనకచర్ల మీద బిజేపీ నాయకులు, కేంద్ర మంత్రులు ఎందుకు మాట్లాడటం లేదు. రాష్ట్ర ప్రయోజనాలు బిజేపికి పట్టవా? బనకచర్ల ద్వారా తెలంగాణ గోదావరిలో వాటా కోల్పోయే పరిస్థితి? శ్రీశైలం రైట్ బ్యాంక్ కెనాల్ లైనింగ్ పూర్తి అయితే రోజుకు 90వేల క్యూసెక్కుల చొప్పున తరలిస్తారు. బిజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు కండ్లు తెరవండి. ఏపీ నీటి దోపిడిని అడ్డుకోవాల్సిన కేఆర్ఎంబీ చంద్రబాబు అడుగులకు మడుగులు ఒత్తుతున్నది. శ్రీశైలం రైట్ బ్యాంక్ కెనాల్ లైనింగ్ అక్రమ పనులు ఆపడం లేదు? గోదావరి బనకచర్ల అక్రమ ప్రాజెక్టును ఆపడం లేదని హరీశ్‌రావు ప్రశ్నించారు. గంధమల్ల ప్రాజెక్టు అంటే కాళేశ్వరంలో అంతర్భాగం. కాళేశ్వరం కూలితే గంధమల్లకు నీళ్లు ఎలా వస్తాయి రేవంత్ రెడ్డి. గంధమల్లకు ఎట్ల కొబ్బరి కాయ కొడుతున్నవు. గంధమల్ల, మల్లన్నసాగర్, రంగనాయర్ సాగర్, మిడ్ మానేర్, ఎల్లంపల్లి.. ఇదంతా కాళేశ్వరం కాదా రేవంత్ రెడ్డి. కుప్పకూలింది అని ప్రచారం చేసావు. కాళేశ్వరం కూలితే గంధమల్లకు గోదావరి జిలాలు ఎట్ల వస్తాయి. నువ్వు ఇన్ని రోజులు చేసిన ప్రచారం శుద్ధ తప్పు అని తేటతెల్లమైంది. నువ్వు చేసింది అదంతా గోబెల్స్ ప్రచారం అరని తేలిందన్నారు. మూసీలో గోదావరి నీళ్లు పోస్తా అంటవు, ఎట్ల సాధ్యమైతది రేవంత్ రెడ్డి? అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

# ఆర్బీఐ సంచలన నిర్ణయం

మొదటిపేజీ తరువాయి..

గవర్నర్ సంజయ్ మల్హోత్రా తెలిపారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం 3.16 శాతంగా ఉంది. ఎస్‌బీఐ నివేదిక ప్రకారం 2025–26 ఆర్థిక సంవత్సరంలో రెపోరేటు– మరో 75 బేసిస్ పాయింట్లు తగ్గింపు జరిగే అవకాశం ఉంటుంది. దీంతో రెపో రేటు– 5.0నుంచి 5.25కు చేరుకోవచ్చు. దీనివల్ల బ్యాంకులు కూడా రుణాలపై వడ్డీ రేట్లను తగ్గించడానికి వీలుంటుంది. వడ్డీ రేట్లను తగ్గించడం ఈ ఏడాదిలో వరుసగా ఇది మూడోసారి అని చెప్పాలి. ఫిబ్రవరి, ఏప్రిల్‌లో 25 బేసిస్ పాయింట్లు చొప్పున తగ్గించారు. తాజాగా మళ్లీ వడ్డీ రేట్లు తగ్గించడం ద్వారా వివిధ రకాల ప్రయోజనాలు కలగనున్నాయి. గృహ, వాహన, వ్యక్తిగత రుణాలపై వడ్డీ రేట్లు తగ్గే అవకాశం ఉ ంటుంది. కాబట్టి రుణాలు తీసుకున్న వారందరికీ ఇది శుభవార్త అనే చెప్పాలి. నెలవారీ చెల్లింపుల వాయిదా భారం మోస్తున్న గృహ వినియోగదారులకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరోసారి శుభవార్త చెప్పిందనే అనుకోవాలి. కీలక వడ్డీరేట్లను ఏకంగా 50 బేసిస్ పాయింట్లు– తగ్గించి మరింత ఊరట కల్పించింది. తాజా నిర్ణయంతో గృహ రుణగ్రహీతలపై ఈఎంఐ భారం మరింత తగ్గనుంది.ఫ్లోటింగ్ రేట్‌పై గృహ రుణాన్ని తీసుకున్న వారికి సవరించిన వడ్డీరేటు– ఆధారంగా ఊరట లభించనుంది. 2019 అక్టోబర్ 1 తర్వాత జారీ చేసిన గృహ రుణాలన్నీ ఫ్లోటింగ్ రేటు–తో జారీ అయినవే. కాబట్టి వారికి బ్యాంకులు ఆ మేరకు వడ్డీ రేట్లను సవరిస్తాయి. పాత వినియోగదారులకే కాదు.. కొత్తగా రుణాలు తీసుకునేవారు తక్కువ వడ్డీకే రుణాలు పొందొచ్చు. పైగా ఎక్కువ మొత్తం రుణం పొందేందుకు అవకాశం ఉంటుందని బ్యాంకింగ్ నిపుణులు చెబుతున్నారు. ఆర్‌బీఐ రెపో రేటు తగ్గించిన నేపథ్యంలో రుణగ్రహీతల ముందు ఇప్పుడు రెండు ఆప్షన్లు ఉ ండబోతున్నాయి. ఒకటి ఈఎంఐ తగ్గించుకోవడం. రెండోది కాలవ్యవధి తగ్గించుకోవడం. దీంట్లో రెండో ఆప్షన్ ఎంచుకోవడం మంచిదని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల దీర్ఘకాలంలో ఎక్కువ మొత్తంలో వడ్డీని ఆదా చేసుకోవచ్చని పేర్కొంటున్నారు. ఉ దాహరణకు ఈ ఏడాది జనవరిలో 20 ఏళ్ల కాలవ్యవధికి రూ.50 లక్షల రుణం తీసుకున్నారనుకుందాం. అప్పట్లో బ్యాంకు వడ్డీ రేటు 8.50శాతం ఉంటే.. నెలకు రూ.43,391 చెల్లించాల్సి వచ్చేది. ఇప్పుడు ఆర్‌బీఐ మూడు దఫాల్లో వడ్డీ రేట్లను సవరించడంతో ఈఎంఐ మొత్తం రూ. 40,280కి తగ్గనుంది. అంటే నెలకు దాదాపు రూ.3వేల పైనే ఆదా అవుతుంది. దీర్ఘకాలంలో మొత్తంగా దాదాపు రూ.7.12లక్షల మేర వడ్డీ భారం తగ్గుతుంది. ఒకవేళ ఈఎంఐని స్థిరంగా ఉంచుకొని కాలవ్యవధిని మార్చుకుంటే గనుక.. రుణ చెల్లింపు గడువు దాదాపు మూడు సంవత్సరాల వరకు తగ్గుతుంది. ఈ ఏడాది జనవరిలో 240 నెలల కాల వ్యవధికి రూ.50 లక్షల రుణం తీసుకున్నారనుకుంటే.. ఆర్‌బీఐ ఊరటతో ఈ కాలవ్యవధి 206 నెలలకు తగ్గుతుంది. అంటే వడ్డీ భారం దాదాపు రూ.14.78 లక్షల మేర ఆదా అవుతుంది. ఆర్‌బీఐ తీసుకున్న నిర్ణయంతో బ్యాంకులు ఎంత వేగంగా వినియోగదారులకు ఆ ప్రయోజనాన్ని బదిలీ చేస్తారనే దానిపై ఈ ఊరట ఆధారపడి ఉంటు–ంది. ఎక్స్‌టర్నల్ బెంచ్ మార్క్ లెండింగ్ రేటుపై తీసుకున్న రుణాలను బ్యాంకులు వెంటనే సవరించాల్సి ఉంటు–ంది. మూడు నెలలకోసారి సమీక్షించి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని ఆర్‌బీఐ నిబంధనలు చెబుతున్నాయి. ఆర్‌బిఐ రెపోరేటు తగ్గింపు ప్రకటనతో భారత స్టాక్ మార్కెట్లు బ్లాక్‌బస్టర్ ఫ్రైడేని చవిచూశాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెపో రేటు తగ్గింపుతో నిఫ్టీ 25,000 మార్క్ దాటింది. బ్యాంక్ నిఫ్టీ అయితే, ఏకంగా రికార్డు గరిష్ట స్థాయికి చేరుకుంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఊహించిన దానికంటే ఎక్కువ రెపో రేటు తగ్గింపుతో పాటు నగదు నిల్వ నిష్పత్తి తగ్గింపుతో శుక్రవారం భారత బెంచ్‌మార్క్ సూచీలు మూడవ సెషన్‌లోనూ లాభాలు మూటగట్టుకున్నాయి. ఇక, నిఫ్టీ మూడు వారాల్లో ఉత్తమ ట్రేడ్ డే ను నమోదు చేసింది. శుక్రవారం వారాంతంలో మార్కెట్లు– ముగిసే సమయానికి సెన్సెక్స్ 746.95 పాయింట్లు– లేదా 0.92 శాతం పెరిగి 82,188.99 వద్ద ఉంది. నిఫ్టీ 252.15 పాయింట్లు– లేదా 1.02 శాతం పెరిగి 25,003.05 వద్ద ఉంది. ఇక, నిఫ్టీ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 1.2 శాతం పెరగగా, స్మాల్ క్యాప్ ఇండెక్స్ 0.8 శాతం పెరిగాయి. ఇక, బిఎస్ఇ–లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ నిన్నటి రూ. 447.5 లక్షల కోట్ల నుండి రూ.451 లక్షల కోట్లకు పెరగడంతో పెట్టుబడిదారుల సంపద ఒక్కరోజులో రూ. 3.5 లక్షల కోట్లకు పైగా పెరిగింది. ఆర్‌బిఐ రెపో రేటును తగ్గించాలనే నిర్ణయం ద్రవ్యోల్బణం తగ్గిస్తుందని అంచనా వేయడం, హోం లోన్స్ ఇచ్చే బ్యాంకు షేర్లకు ఊతం వచ్చింది. దీంతో బ్యాంకింగ్ స్టాక్స్ తోపాటు రియాల్టీ ఇండెక్స్ 4 శాతం పెరిగింది. దీంతోపాటు–, బంగారు రుణాలకు సంబంధించి లోన్–టు–వాల్యూ నిష్పత్తి పరిమితిని 85శాతానికిపెంచుతామని ఆర్‌బిఐ చెప్పడంతో గోల్డ్ ఫైనాన్సింగ్ కంపెనీల షేర్లు 5 నుంచి 7 శాతం వరకూ పెరిగాయి. ఆర్బీఐ తాజా నిర్ణయం..



బ్యాంకింగ్ వ్యవస్థలోకి రూ.2.5 లక్షల కోట్ల లిక్విడిటీ–ని ఇంజెక్ట్ చేయడానికి దోహదపడింది. ఆర్బీఐ.. ఈని దశలవారీగా 100 బేసిస్ పాయింట్లు– తగ్గించి 3శాతానికి తీసుకురావడంతో ఇది సాధ్యమైంది. తద్వారా బ్యాంకుల దగ్గర నగదు నిల్వలు పెరిగి మరిన్ని రుణాలిచ్చేందుకు వీలవుతుంది. ఫలితంగా మార్కెట్లోకి మనీ మరింతగా వస్తుంది. ఇలా ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకూ ఆర్బీఐ 9.5లక్షల కోట్ల డబ్బును వ్యవస్థలోకి తీసుకువచ్చింది. ఆర్బీఐ తాజా నిర్ణయాలతో నిఫ్టీ బ్యాంక్ ఇండెక్స్ 1.5 శాతం పెరిగి కొత్త రికార్డు గరిష్ట స్థాయి 56,695కి చేరుకుంది. ఆటో, మెటల్, కన్స్యూమర్ డ్యూరబుల్స్, ప్రైవేట్ బ్యాంక్ ఇండెక్స్‌లు ఒక్కొక్కటి 1 శాతానికి పైగా పెరిగాయి. మరోవైపు, మీడియా ఇండెక్స్ 1 శాతం తగ్గింది. నిఫ్టీలో అత్యధికంగా లాభపడిన వాటిలో శ్రీరామ్ ఫైనాన్స్, బజాజ్ ఫైనాన్స్, జెఎస్‌డబ్ల్యు స్టీల్, యాక్సిస్ బ్యాంక్, మారుతి సుజుకి ఉన్నాయి. అయితే హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, భారత్ ఎలక్ట్రానిక్స్, టాటా స్టీల్, భారతి ఎయిర్–టెల్, సన్ ఫార్మా నష్టపోయిన వాటిలో ఉన్నాయి. బాంబే స్టాక్ ఎక్స్చేంజ్ లో 110 కంటే ఎక్కువ స్టాక్‌లు వాటి 52 వారాల గరిష్ట స్థాయిలను తాకాయి. వీటిలో గోద్రేజ్ ఇండస్ట్రీస్, ముత్తూట్ ఫైనాన్స్, బజాజ్ హోల్డింగ్స్, మణప్పురం ఫైనాన్స్, మహారాష్ట్ర స్కూటర్స్, ఃఈ÷ౖ ఇండియా, ఆ÷ఖ స్మాల్ ఫైనాన్స్, ఐఉ ఎఈ ఆఃఈ, ఐఉఎఈ బ్యాంక్, ఫోర్టిస్ హెల్త్‌కేర్, ÷ూఎ, ఆర అపోలో, వెల్‌స్పన్ కార్ప్, అబాట్ ఇండియా, అనుపమ్ రసాయన్, భారత్ ఎలక్ట్రానిక్స్, ఆస్ట్రాజెనెకా ఫార్మా, సోలార్ ఇండస్ట్రీస్, లాయిడ్స్ మెటల్స్, మొదలైన స్టాక్స్ ఉ న్నాయి.

# జీ7 సదస్సుకు భారత్‌కు ఆహ్వానం

మొదటిపేజీ తరువాయి..

ఆయన్ను అభినందించినట్లు ప్రధాని మోడీ తెలిపారు. భారత్, కెనడా శక్తిమంతమైన ప్రజాస్వామ్య దేశాలన్న మోదీ.. పరస్పర ఆసక్తులను గౌరవించుకుంటూ పని చేస్తామన్నారు. మార్క్ కార్నేతో కలిసి పని చేసేందుకు ఆసక్తిగా ఎదురు చూస్తున్నట్లు చెప్పారు. 51వ జీ–7 సదస్సుకు కెనడా ఆతిథ్యమిస్తున్న సంగతి తెలిసిందే. జీ7 దేశాల్లో భారత్ లేకున్నప్పటికీ.. నిర్వహణ దేశాల ఆహ్వానం మేరకు మన ప్రధాని ఆ శిఖరాగ్ర సదస్సుల్లో పాల్గొంటున్నారు. గతేడాది ఇటలీ వేదికగా జరిగిన సదస్సుకు భారత్‌తోపాటు ఆఫ్రికా, దక్షిణ అమెరికా, పలు అభివృద్ధి చెందుతున్న దేశాలు పాల్గొన్నాయి. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ కూడా పాల్గొని తన గళాన్ని వినిపించారు. ఇటీవలి వరకు ఆహ్వానం అందలేదు. అయితే హాజరు కావడం లేదని పిఎంవో తెలిపింది. తాజా ఆహ్వానంతో ప్రధాని వెళతారా లేదా అన్నది తెలియాల్సిఉంది.




## కాళేశ్వరం రిపోర్ట్ త్వరగా

# బయటపెట్టాలి

మొదటిపేజీ తరువాయి..

అన్నారు. కాళేశ్వరం విచారణ అనంతరం ఎంపీ మీడియాతో మాట్లాడుతూ.. కంఠంపై తుపాకీ పెట్టినా ఈటెల నిజమే మాట్లాడుతారని స్పష్టం చేశారు. ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు డిజైన్లు, నిర్మాణంతో సంబంధం ఉందా అని కమిషన్ అడిగిందని.. తనకేం సంబంధం లేదని చెప్పానన్నారు. కాళేశ్వరం కార్పొరేషన్‌పై అధికారం ఉండేదా అని అడగ్గా.. తనకు ఎలాంటి అధికారం లేదని చెప్పినట్లు తెలిపారు. కాళేశ్వరం నిర్మాణం క్వాలిటీ– గురించి ఇంజనీర్లు చూసుకోవాలని.. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హరీష్ నాయకత్వంలో కేబినెట్ సబ్ కమిటీ వేశారన్నారు. మంత్రివర్గ ఉపసంఘం, సీడబ్ల్యూసీ రిపోర్ట్ ఆర్థిక శాఖ ముందు పెట్టారని తెలిపారు. నిజాయితీగా ఉ ండాలని కోరే పార్టీ బీజేపీ అని ఎంపీ తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు సృష్టికర్త కేసీఆర్ అని ఆయనే చెప్పుకున్నారని.. ప్రాజెక్టు కట్టాలనే ఆలోచన ఆనాటి ప్రభుత్వానిదే అని స్పష్టం చేశారు. కాళేశ్వరంపై నిర్ణయం తీసుకుంది కేసీఆర్ అని.. అప్పుడు ఆయనే బాస్ అన్నారు. 25 ఏళ్ల రాజకీయ జీవితంలో ఏ పార్టీలో ఉన్నా విలువలతో ఉన్నట్లు తెలిపారు. తెలంగాణలో మొట్టమొదటి ఆర్థిక మంత్రిగా పనిచేశానన్నారు. తెలంగాణ సాధించుకుంది నీళ్లు, నిధులు, ఉద్యోగాల కోసమని చెప్పారు. 2006లో తుమ్మిడిహట్టి రూ.16 వేలు ఉంటే 2015లో రూ.38 వేల కోట్లకు పెరిగిందన్నారు. తుమ్మిడిహట్టి దగ్గర కట్టాలని అనుకున్నా మహారాష్ట్ర ఒప్పుకోలేదన్నారు. మూడు బ్యారేజీలు సీడబ్ల్యూసీ రిపోర్ట్, టెక్నికల్ కమిటీ– ఆధ్వర్యంలో కట్టారన్నారు. మూడు బ్యారేజీలు సబ్ కమిటీ, టె–క్నికల్ కమిటీ రిపోర్టు ఆధారంగా కట్టారని వెల్లడించారు. మొదట రూ.63వేల కోట్ల అంచనాతో ప్రారంభం అయితే.. రైతుల డిమాండ్ మేరకు రూ.82 వేల కోట్లకు పోయిందన్నారు. కాళేశ్వరం కార్పొరేషన్ ఏ పర్పస్ కోసం పెట్టారని కమిషన్ ప్రశ్నిస్తే.. కాళేశ్వరం కార్పొరేషన్‌కు ఫైనాన్స్ శాఖకు సంబంధం లేదని చెప్పినట్లు తెలిపారు. 'మా బతుకులో నిబద్ధతతో ఉ ంది... నా గొంతుపై తుపాకీ పెట్టినా నిజాలే మాట్లాడతా. ఎవరు పిలిచినా ఎక్కడైనా నిజాలే చెప్తా. కొందరు బట్టకాల్చి మీదేస్తే నాకేమీ కాదు' అని అన్నారు. మూడు బ్యారేజీలు రూ.10వేల కోట్ల లోపే అని చెప్పారు. కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్‌ను త్వరగా బయటపెట్టాలని.. నిజమైన దోషులు ఎవరో ప్రభుత్వం తేల్చాలని రాజేందర్ డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అవకతవకలపై పీసీ ఘోష్ కమిషన్ విచారణ కొనసాగుతోంది. శుక్రవారం బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ కమిషన్ ముందు విచారణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఓపెన్ కోర్టులో ఈటెలతో అంతా నిజమే చెప్తానని కమిషన్ ప్రమాణం చేయించింది. అనంతరం కమిషన్ ప్రశ్నలు సంధించింది. కమిషన్ ముందు 113వ సాక్షిగా మాజీ మంత్రి హాజరయ్యారు. దాదాపు 40 నిమిషాల పాటు– విచారణ సాగింది. బ్యారేజీల నిర్మాణం, కాళేశ్వరం కార్పొరేషన్, డీపీఆర్‌పై మొత్తం 19 ప్రశ్నలను కమిషన్ సంధించింది. కేబినెట్ నిర్ణయం తీసుకున్న తర్వాతే మూడు బ్యారేజీల నిర్మాణం మొదలుపెట్టామని చెప్పారు. తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజీ నిర్మాణానికి మహారాష్ట్ర ఒప్పుకోలేదని తెలియజేశారు.

# బెంగళూరు తొక్కిసలాటలో మరో వికెట్ డౌన్

## సిఎం రాజకీయకార్యదర్శి గోవిందరాజన్‌కు ఉద్వాసన

బెంగళూరు,జూన్6(సాక్ష్యం): కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య రాజకీయ కార్యదర్శి కె.గోవిందరాజ్‌ను ఆ పదవి నుంచి తొలగించారు. ఆయన నియమాకాన్ని రద్దు చేస్తూ తీసుకున్న నిర్ణయం వెంటనే అమల్లోకి వచ్చినట్టు– ఒక అధికారిక ప్రకటన తెలిపింది. ఆర్‌సీబీ ఐపీఎల్ టీ–మ్ విజయోత్సవం సందర్భంగా బెంగళూరులోని స్టేడియంలో ఈనెల 4న జరిగిన తొక్కిసలాటలో 11 మంది దుర్మరణ పాలయ్యాయి. ఈ నేపథ్యంలో గోవిందరాజ్‌కు ఉద్వాసన చెప్పినట్టు– తెలుస్తోంది. అయితే ఆయనను తొలగించడానికి కారణం ఏమిటనేది అధికారిక ప్రకటనలో వెల్లడించలేదు. ఆర్‌సీబీ ఐపీఎల్ టీమ్ విజయోత్సవాన్ని విభేదిస్తూ తాను సీఎంకు సలహా ఇచ్చానని గోవిందరాజ్ పేర్కొన్నట్టు– ఒక కథనం వచ్చింది. అయితే తన మాటలను వక్రీకరించారని, ఈ అంశంపై తాను ఎప్పుడూ ముఖ్యమంత్రికి సలహా ఇవ్వలేదని గోవిందరాజ్ వివరణ ఇచ్చారు. ముఖ్యమంత్రికి సలహా ఇవ్వడానికి నేనెవర్ని? అని ఆయన ప్రశ్నించారు. విషాదంతంగా మారిని ఫెలిసిటేషన్ ఈవెంట్ ఎ÷–లానింగ్, నిర్ణయం విషయంలో తనకెలాంటి ప్రమేయం లేదన్నారు. క్రికెట్‌కు సంబంధించిన విషయంలో తాను ఎలాంటి బ్రీఫింగ్ ఇవ్వలేదని, నిజానికి తాను కర్ణాటక ఒలంపిక్ అసోసియేషన్‌కు హెడ్‌గా ఉన్నానని చెప్పారు. ఆ కారణంగా క్రికెట్ సెలబ్రేషన్‌పై తాను సలహాలివ్వడం సరికాదన్నారు. కాగా, తొక్కిసలాట ఘటన అనంతరం బెంగళూరు సిటీ– పోలీస్ కమిషనర్ బి.దయానంద సహా పలువురు ఐపీఎస్ అధికారులను కర్ణాటక పోలీసులు సస్పెండ్ చేశారు. సిటీ– కొత్త పోలీస్ కమిషనర్‌గా సీనియర్ ఐపీఎస్ అధికారి సీమంత్ కుమార్ సింగ్ శుక్రవారంనాడు బాధ్యతలు చేపట్టారు.

ICICI Home Finance | కార్పొరేట్ ఆఫీస్: ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ICICI HFC టవర్, అంధేరి - కుర్లా రోడ్, అంధేరి (ఈస్ట్), ముంబై- 400059, ఇండియా

బ్రాంచ్ ఆఫీస్: సుప్రియ టవర్స్, మొదటి అంతస్తు, డి.నం.5-37-155, 4/15 బ్రాడిపేట్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002
బ్రాంచ్ ఆఫీస్: 54-20-1బి, యూనిట్ నం.4, మూడవ అంతస్తు, సూర్యప్రకాష్ స్క్వేర్, గురునానక్ కాలనీ, రెవెన్యూ వార్డ్ నం.2, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520007 బ్రాంచ్ ఆఫీస్: డోర్ నం. 23-8-156/ఏ, మొదటి అంతస్తు, ఆర్.ఆర్. ఎన్‌క్లేవ్, న్యూ బాలాజీ కాలనీ, ఎ.ఐ.ఆర్. బైపాస్ రోడ్, ఐసిఐసిఐ బ్యాంక్ పైన, తిరుపతి-517502

[రూల్ 8(6)కి సంబంధించిన నిబంధనను చూడండి] స్థిరాస్తుల విక్రయానికి నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002రూల్ 8(6)తో చదవబడిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 అనుసరించి స్థిరాస్తుల విక్రయం కోసం ఇ-వేలం విక్రయ ప్రకటన.
దిగువ వివరించిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖాగా/ఛార్జ్ చేయబడిందని సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కి దీని ద్వారా నోటీసు ఇవ్వబడింది, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకోవడం జరిగింది, ఇవ్వబడిన సంక్షిప్త వివరాల ప్రకారం, **"ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా"** మరియు **"ఏదయితే ఉందో అది"** అనే వాటిపై విక్రయించబడతాయి.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/ సహ రుణగ్రహీతలు/ హామీదారులు/ చట్టపరమైన వారసుల పేరు లోన్ అకౌంట్ నం. | సెక్యూర్డ్ అసెట్(లు)కు తెలిసినంతవరకు ఎన్‌కంబ్రెన్స్, ఇంకా ఏవైనా | మొత్తం బకాయి | రిజర్వ్ ధర | ఎర్నెస్ట్ మని డిపాజిట్ | ప్రాపర్టీ తనిఖీ తేదీ మరియు సమయం | వేలం తేదీ & సమయం | వేలం తేదీకి ఒక రోజు ముందు | SARFAESI స్టేజి |
|---|---|---|---|---|---|---|---|---|---|
| (ఎ) | (బి) | (డి) | (సి) | (ఇ) | | (ఎఫ్) | (జి) | (హెచ్) | (ఐ) |
| 1. | దర్శి రమేష్‌బాబు (రుణగ్రహీత) దర్శి సుమలత (సహ-రుణగ్రహీత) లోన్ అకౌంట్ నెం. LHGTR00001362641 | డి.నం.6-3-81, డి.నం. 200-1ఏ1, క్రిస్టియన్‌పేట్, 1వ వార్డ్ (రెవెన్యూ), సత్తెనపల్లి మున్సిపాలిటీ, నర్సరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, గుంటూరు జిల్లా | రూ. 18,72,435.00/- జూన్ 03, 2025 | రూ. 29,52,450/- | రూ. 2,95,245/- | జూన్ 17, 2025 ఉ॥ 11:00 గం॥లు మ॥ 03:00 గం॥లు | జూన్ 24, 2025 మ॥ 02:00 గం॥లు మ॥ 03:00 గం॥లు | జూన్ 23, 2025 సా॥ 05:00 గం॥ల లోపు | ఫిజికల్ స్వాధీనం |
| 2. | కొందూరు సునీల్ (రుణగ్రహీత) కొందూరు అనురాధ (సహ-రుణగ్రహీత) వాసవి పైప్స్ (సహ-రుణగ్రహీత) లోన్ అకౌంట్ నెం. LHVJW00001423715 | డి.నం.42-55-13, ఆర్ఎస్ నం. 17పి, సబ్ డివిజన్ ఆర్ఎస్ నం. 17/1, న్యూ అసెస్‌మెంట్ నం. 1073056544 గంగానమ్మ టెంపుల్ దగ్గర, అజిత్ సింఘ్‌నగర్, విజయవాడ 17/1 విజయవాడ ఆంధ్రప్రదేశ్ 520015 | రూ. 54,66,209.00/- జూన్ 03, 2025 | రూ. 53,83,098/- | రూ. 5,38,310/- | జూన్ 17, 2025 ఉ॥ 11:00 గం॥లు మ॥ 03:00 గం॥లు | జూన్ 24, 2025 మ॥ 02:00 గం॥లు మ॥ 03:00 గం॥లు | జూన్ 23, 2025 సా॥ 05:00 గం॥ల లోపు | ఫిజికల్ స్వాధీనం |
| 3. | హీరాపురం శషావలి (రుణగ్రహీత) హీరాపూర్ సర్‌తాజ్ మున్ని (సహ-రుణగ్రహీత) లోన్ అకౌంట్ నెం. LHTRU00001502056/ LHTRU00001297298 | డోర్ న. 21/346, జాక్ పాలెం ప్రొద్దటూర్ మున్సిపాలిటీ, ప్రొద్దటూర్, కడప 516360 | రూ. 31,65,958.00/- జూన్ 03, 2025 | రూ. 39,73,468/- | రూ. 3,97,347/- | జూన్ 17, 2025 ఉ॥ 11:00 గం॥లు మ॥ 03:00 గం॥లు | జూన్ 24, 2025 మ॥ 02:00 గం॥లు మ॥ 03:00 గం॥లు | జూన్ 23, 2025 సా॥ 05:00 గం॥ల లోపు | ఫిజికల్ స్వాధీనం |
| 3. | పాండు రంగా రావు క్యానం (రుణగ్రహీత) వన రాజేశ్వరి క్యానం (సహ-రుణగ్రహీత) లోన్ అకౌంట్ నెం. LHVJW00001291465 | ప్లాట్ నం: 92, రోడ్ నం: 2, ఫేజ్-2, డ్రీమ్ సిటీ, కొమరవోలు బస్టాప్ దగ్గర, విలేజ్ రోడ్, ఆంధ్రప్రదేశ్-520001 | రూ. 21,18,798.00/- జూన్ 03, 2025 | రూ. 8,74,800/- | రూ. 87,480/- | జూన్ 17, 2025 ఉ॥ 11:00 గం॥లు మ॥ 03:00 గం॥లు | జూన్ 24, 2025 మ॥ 02:00 గం॥లు మ॥ 03:00 గం॥లు | జూన్ 23, 2025 సా॥ 05:00 గం॥ల లోపు | ఫిజికల్ స్వాధీనం |

ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ వాల్యూట్రస్ట్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ (URL Link-https://BidDeal.in) లో నిర్వహించబడుతుంది. తనఖాదారులు/ నోటీసుకు జూన్ 23, 2025 సాయంత్రం 05:00 గంటలలోపు వరకు తదుపరి వడ్డీతో మొత్తం బకాయిలు చెల్లించడానికి చివరి అవకాశం ఇవ్వబడింది. లేనట్లయితే ఈ సెక్యూర్డ్ అసెట్స్ పై షెడ్యూల్ ప్రకారం విక్రయించబడతాయి.
కాబోయే బిడ్డర్(లు) ఆర్టికల్ పైన పేర్కొన్న ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ బ్రాంచ్ ఆఫీస్ అడ్రస్‌లో జూన్ 23, 2025 సా॥ 4:00 గం॥లలోపు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) RTGS/డిమాండ్ డ్రాఫ్ట్ (DD) (కాలమ్ (ఇ) ని చూడండి) సమర్పించాలి. కాబోయే బిడ్డర్(లు) తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ ఫారమ్ & బిడ్ నిబంధనలు మరియు షరతుల ఫారమ్ యొక్క సంతకం కాపీని కూడా ఆర్టికల్ పైన పేర్కొన్న ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ బ్రాంచ్ ఆఫీస్ చిరునామాలో జూన్ 23, 2025న సాయంత్రం 05:00 గంటలలోపు సమర్పించాలి. ఆర్టికల్ పైన పేర్కొన్న బ్రాంచ్ ఆఫీస్ అడ్రస్‌లో చెల్లించవలసిన "ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్. - వేలం"కు అనుకూలంగా జాతీయ/షెడ్యూల్డ్ బ్యాంక్ నుండి ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ డిమాండ్ డ్రాఫ్ట్ (DD) ఉండాలి.
తనిఖీ, వేలం లేదా టెండర్ల సమర్పణ యొక్క నిబంధనలు మరియు షరతులకు సంబంధించి ఏవైనా మరిన్ని వివరణల కోసం, దయచేసి ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌ని 9920807300లో సంప్రదించండి.
అధీకృత అధికారికి ఇతర కారణాలను అందించకుండా ఏదైనా లేదా అన్ని బిడ్‌లను తిరస్కరించే హక్కు ఉంది. విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి https://www.icicihfc.comని సందర్శించండి.

తేదీ : జూన్ 07, 2025
ప్రదేశం : గుంటూరు, విజయవాడ, కడప, కొమరవోలు

అధీకృత అధికారి, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
CIN Number:- U65922MH1999PLC120106

CAN FIN HOMES LTD

Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS + DEPOSITS Translating Dreams into Reality

Branch Office:1-7-96/2,First Floor,Mahesh nagar,ECIL Post, A S Rao Nagar,Hyderabad-500062
Mobile :7625079248 E-Mail:asraonagar@canfinhomes.com

DEMAND NOTICE

**Under Section 13(2) of the Securitisation and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act 2002 (SARFAESI Act) read with Rule 3(1) of the Security Interest (Enforcement) Rules, 2002 (Rules)**

Whereas the undersigned being the Authorized Officer of Can Fin Homes Ltd., under SARFAESI Act and in exercise of powers conferred under Section 13(12) read with Rule 3, issued Demand Notice under Section 13(2) of the said Act, calling upon the Borrowers / guarantors listed hereunder (hereinafter referred to as the "said Borrowers"), to repay the amounts mentioned in the Notice, within 60 days from the date of receipt of Notice, as per details given below.
The said Notices have been returned undelivered by the postal authorities / have not been duly acknowledged by the borrowers. Hence the Company by way of abundant caution is effecting this publication of the demand notice (as per the provisions of Rule 3 (1)). The undersigned has, therefore, caused these Notices to be pasted on the premises of the last known addresses of the said Borrowers, as per the said Act.As security for due repayment of the loan, the following assets have been mortgaged to the Company by the respective parties as detailed below.

| S. No. | Name of the Borrowers/ Guarantors with address | Amount claimed as per demand notice | Description of the secured Assets | Date of NPA |
|---|---|---|---|---|
| 1 | **1)Mr.G.Mahesh Goud S/o Mr.G.Pentaiah** Plot No.88, New Maruthi Nagar, Moulali, Malkajgiri, Hyderabad-500045. **2)Mrs. Dipti Singh B S D/o Mr.Sathyanarayana Singh** Plot No.88, New Maruthi Nagar, Moulali, Malkajgiri, Hyderabad-500045. | **Rs.23,84,987/-** (Twenty three Lakhs Eighty four Thousand Nine hundred and eighty Seven Rupees Only) as on 05-06-2025 | All that the Semi-Finished part of Residential House No.43-191/1B ( Old 43-191) PTI No.1281069716, admeasuring 72.0 sq yards or 60.19 sq mtrs with a plinth area 500 sq feet of RCC, in Sy No 425, situated at Hanuman Nagar, Moulali, Under GHMC of Malkajgiri circle and Mandal, Medchal-Malkajgiri District, Telangana and bounded by:-North: Part of H.No.43-191 South: 15 ft wide Road, East: Neighbour's House Nos 43-187 & 43-190, West: part of H No 43-191. | **26-03-2024** |
| 2 | **1)Mr.Mohammed Arshad ali S/o Mr.Mohammed Ahmed Ali** H No 42-949, Old Moulali, Moulali, Malkajgiri, Hyderabad-500040.**2)Mrs. Nasreen Begum W/o Mr.Mohammed arshad ali** H No 42-949, Old Moulali, Moulali, Malkajgiri, Hyderabad-500040 | **Rs.:34,81,975/-** (Thirty four Lakhs Eighty one Thousand Nine hundred and Seventy five Rupees Only) as on 05-06-2025 | All that the H No. 43-148/14/14 & 46, PTIN No.1171067253 (Old No. 41-115/14 & 16), on part of plot No.14, in Sy No.401, admeasuring 76.0 sq yards or 63.53 sq meters, situated at Hanuman Nagar, Moulali, Under GHMC of Malkajgiri circle and Mandal, Medchal-Malkajgiri District, Telangana and bounded by:-North:25 ft wide Road,South: Hills,East:Neighbor's plot, West: part of H No41-115/14 & 16 on plot No.14 part | **29-11-2023** |

***Payable with further interest at contractual rates as agreed from the date mentioned above till date of Payment.**
You are hereby called upon the pay the above said amount with contracted rate of interest thereon with in 60 days from the date of publication this notice, failing which the under signed will be constrained to initiate action under SARFAESI Act to enforce the aforesaid security. Further, the attention of borrowers /guarantors is invited to provision of section13(8)of the Act. Inrespect of time available to them to redeem the secured assets.

Date: 06-06-2025,Place:A S RAO NAGAR
Sd/- Authorised Officer, Can Fin Homes Ltd

# ఘనంగా 108 శత ఘటాభిషేకం

### అంగరంగ వైభవంగా శ్రీ శ్రీదేవి భూదేవి కళ్యాణ వెంకటేశ్వరా స్వామి తృతీయ వార్షిక బ్రహ్మోత్సవాలు

### వేలాది మంది భక్తులతో కిటకిటలాడిన దేవాలయం

నేరేడ్ మెట్, జూన్ 06 (సాక్ష్యం): అత్యంత వైభవోపేతంగా శ్రీ శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గత నాలుగు రోజులుగా తృతీయ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు శ్రీ బాలాజీ టెంపుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం బ్రహ్మోత్సవాల ముగింపు రోజు సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామిని ప్రత్యేకంగా అలంకరించారు. తృతీయ వార్షికోత్సవ వేడుకలు శ్రీ బాలాజీ టెంపుల్ ట్రస్ట్ కమిటీ ఆధ్వర్యంలో స్థానాచార్యులు ఊ. వే. బ్ర ధరూరి మురళీధరా చార్యులు, ప్రధాన అర్చకులు ఊ. వే. శ్రీహరా చార్యులు చేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఉత్సవాలు వేదమంత్రాలు, ప్రత్యేక పూజలతో ఉత్సవ వేడుకలు భక్తులను మహిమరపించేలా నిర్వహించారు..మొదటి రోజు విశ్వక్సేన ఆరాధన, వాసుదేవ పుణ్య హవాచనం అంకురార్పణ, గరుడ ఆదివాసము, తీర్థ ప్రసాద లతో ఉ త్సవ వేడుకలు మొదలయ్యాయి. రెండవ రోజు అఖండ దీపారాధన,యాగ శాల ప్రవేశం, ద్వార తోరణం, చతుష్టానార్చన, మూర్తి కుంభ ఆరాధన, అగ్ని ప్రతిష్ట,మూల మంత్ర హావనం, సకల కార్యసిద్ధి కొరకు విశ్వక్సేన, తదితర



కార్యక్రమాలతో ఉత్సవాలు మొదలయ్యాయి. నిత్యం వేలాది మంది భక్తులు దేవుని తీర్థప్రసాదాలు అందుకుని వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు పొందారు. బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా శ్రీదేవి భూదేవి కళ్యాణ వెంకటేశ్వర స్వామి ని ప్రత్యేకంగా అలంకరించారు. ఉ దయం 6 గంటల నుంచి నిత్య సేవా కాలం, ద్వారా తోరణ ధ్వజ కుంభ ఆరాధన, మూల మంత్ర హవనం, ఆదిత్య హృదయ హవనం, భక్తుల ఆయురారోగ్యాలు బాగుండేందుకు మన్యుసూక్త హవనం, యాగశాల బలిహరణం, మహా పూర్ణాహుతి, 108 కలషాలతో స్వామివారికి శత ఘటాభిషేకం లతో ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వేడుకలు ముగిసాయని ఆలయ కమిటీ పేర్కొన్నది. గత నాలుగు రోజులుగా నిత్యం అన్నదానం,ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలు జరిగాయి. నిత్యం హోమాలతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసి పోయింది.దాదాపు పదివేల మంది భక్తులు స్వామివారిని గత నాలుగు రోజుల నుంచి దర్శించుకున్నారు. శ్రీ శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం తృతీయ ఉత్సవ వేడుకలు ఆలయ కమిటీ చైర్మన్ గుబ్బ మహేష్, అధ్యక్షులు ఇల్లందుల సంతోష్, ప్రధాన కార్యదర్శి యం సాని శ్రీనివాస్, ప్రాజెక్టు చైర్మన్ గుంత సాంబమూర్తి, కోశాధికారి అత్తిలి ప్రవీణ్, వైస్ చైర్మన్ తుమ్మనపల్లి జగదీశ్వర్ ల ఆధ్వర్యంలో ఘనంగా ఉత్సవ ముగింపు వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమాన్ని వేలాది



మంది భక్తులు పాల్గొని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులను పొందారు. నిత్యం కల్యాణ వెంకటేశ్వర స్వామి వేద పండితులతో పూజలు అందుకుంటూ స్థానిక ప్రజలకు ఆశీస్సులు అందిస్తూ సైనిక్పురి వినోబా నగర్ లో ఉన్న కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం నిత్యం భక్తులతో కిటకిట లాడుతుంది.

## నాలుగో రోజు రెవెన్యూ సదస్సులు

చిట్యాల జూన్ 6 (సాక్ష్యం న్యూస్)

నల్గొండ జిల్లా, నకిరేకల్ నియోజకవర్గం, చిట్యాల మండలంలో తాళ్ల వెల్లంల, చిన్న కాపర్తి గ్రామాలలో తహసిల్దార్ జి కృష్ణ నాయక్, నాయబ్ తహసిల్దార్ విజయ ఆధ్వర్యంలో రెవిన్యూ సదస్సులు నిర్వహించడం జరిగింది. భూ సమస్యలు ఉన్న రైతులు రెవిన్యూ సదస్సులో అధికారులకు ఆర్జీలు అందజేశారు. రికార్డుల్లో పేరు నమోదు కాలేదని, విస్తీర్ణంలో భూమి తక్కువగా నమోదయిందని, పేర్ల మార్పిడి జరగలేదని ఇలాంటి



సమస్యలు ఉన్న రైతులు ఆర్జీలు అందజేశారు తాళ్లవెల్లంల గ్రామంలో 120, చిన్నకాపర్తి లో 133 దరఖాస్తులు అందజేసి అధికారుల నుండి రసీదు పొందారు. తహసిల్దార్ మాట్లాడుతూ భూభారతి చట్టంలో సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. తమ స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను ఆర్డిఓ కలెక్టర్ కు పంపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ రజనీకాంత్, ఆర్ ఐ లు అమర్నాథరెడ్డి, జానీ షరీఫ్, సీనియర్ అసిస్టెంట్ శశిధర్, జూనియర్ అసిస్టెంట్లు కృష్ణవేణి, దయాకర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

బోయిన్పల్లి జూన్ 6 (సాక్ష్యం న్యూస్)

ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తులు చేసుకున్న మల్కాజిగిరి



నియోజకవర్గం పరిధిలోని అల్వాల్ సర్కిల్ వాసులకు అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మల్కాజ్గిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. మచ్చ బొల్లారం డివిజన్ కి చెందిన లబ్ధిదారులు స్వప్న రెడ్డి 8500, నరేందర్ 60,000, లక్ష్మయ్య 60,000, సుశ్మీన 25000, అల్వాల్ డివిజన్ కు చెందిన లబ్ధిదారులు మల్లేష్ 60,000, అనిత 60,000, వెంకటాపురం డివిజన్ కు చెందిన లబ్ధిదారులు విగ్నేశ్వర్ 60,000 . ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, మాజీ కౌన్సిలర్ డోలి రమేష్, ఢిల్లీ పరమేష్, పవన్ , ప్రశాంత్ రెడ్డి, రేవంత్ రెడ్డి, జావేద్ , తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఎమ్మెల్యేకు, కార్పొరేటర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# జిల్లాలో రోడ్లపై ప్రమాదాలు జరగకుండా నివారించాలి

### ప్రమాదాలు కారణమయ్యే ప్రాంతాలను గుర్తించి రక్షణ జాగ్రత్తలు తీసుకోవాలి

### మాదక ద్రవ్యాల రహిత జిల్లా గా తీర్చిదిదేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్గొండ జూన్ 06(సాక్ష్యం న్యూస్): జిల్లాలో ఉన్న జాతీయ రాష్ట్ర రహదారులపై ప్రమాదాలు తగ్గించడానికి అవలంబించాల్సిన విధానాలపై తీసుకోవాల్సిన 575 లతోపాటు నార్కట్పల్లి నుండి అద్దంకి వెళ్లే రాష్ట్ర రహదారులపై మొత్తం ప్రమాదాలు జరిగే ప్రాంతాలను బ్లాక్ స్పాట్స్ గా గుర్తించడం జరిగిందని, వీటిలో ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రమాదాల నివారణకు రోడ్డుకు ఇరువైపుల మట్టి పోయించి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అన్ని



జాగ్రత్తలపై నల్గొండ కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో కలెక్టర్, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అధ్యక్షతన జిల్లా రోడ్డు సేఫ్టీ మీటింగ్ జరిగింది. రహదారులపై ఎక్కువగా ప్రమాదాలు చోటుచేసుకునే ప్రాంతాలలో ప్రమాదాలు జరగకుండా నివారించడం కోసం పోలీసు, రోడ్లు మరియు భవనాలు, ఎక్సైజ్, ఆర్టీవో, ఆర్టీసీ తదితర శాఖలు సమన్వయంతో పని చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. నల్గొండ జిల్లా గుండా వెళ్లే జాతీయ రహదారులు 65, 167, 565, 365, అత్యధికంగా హైదరాబాద్ నుండి విజయవాడ వెళ్లే జాతీయ రహదారి 65 పై ఎక్కువగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, ఆ ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. పాఠశాలలు ప్రారంభమైతున్న క్రమంలో ప్రవేట్ బస్సులను ఫిట్నెస్ చెక్ చేయాలని, అలాగే ఓవర్ లోడ్ వెళ్లడం వలన అధిక ప్రమాదాలు జరగకుండా నివారించుటకు తనిఖీలు చేయాలని అన్నారు. నల్గొండ నుంచి కొండమల్ల పై ఎన్.హెచ్ 18 పైన తరచూ అధిక నేషనల్ హైవే, స్టేట్ హైవే, పంచాయితీ రోడ్లకు మూలలపై కంపచెట్లు తొలగించాలని అన్నారు. ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటుకు ప్రమాదాలు జరిగిన వెంటనే బాధితులను ప్రాథమిక తక్షణ చర్యల కోసం చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో ఆర్ ఆర్ ఆర్ ద్వారా ప్రజలకు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. అన్ని శాఖలు కలిసి ఒక్క ప్రాణం కూడా పోకుండ చూడాలని కోరారు. మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా నల్గొండ జిల్లాను తీర్చిదిద్దేందుకు అన్ని శాఖల సమన్వయంతో కృషి చేయాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మరియు




ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి నార్కోటిక్ సమన్వయ కమిటీ సమావేశంలో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మాదక ద్రవ్యాలను అమ్మేవారిని, వినియోగించే వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా నల్గొండ జిల్లాను తీర్చిదిద్దేందుకు గాను మిషన్ పరివర్తన క్రింద అవగాహన కార్యక్రమాలను, చర్యలను తీసుకుంటున్నప్పటికీ మరోసారి అన్ని పాఠశాలలు, కళాశాలల్లో గంజాయి, మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఎవరైనా విద్యార్థులు గంజాయి, మాదకద్రవ్యాలు తీసుకుంటున్నట్లు దృష్టికి వస్తే వెంటనే తెలియజేయాలని అన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. రైతులు ఎక్కడైనా గంజాయి పండిస్తున్నట్లయితే గుర్తించి అలా గంజాయి పండించిన వారికి రైతు భరోసా వంటివి నిలిపివేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలను అరికట్టడంలో నిఘా పెంచి పూర్తిస్థాయిలో చర్యలు తీసుకొని ఎక్కడికక్కడే గంజాయిని అరికట్టుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో యస్.బి సిఐ రాము, డి.టి.ఆర్పి రిటైర్ సిఐ అంజయ్య, ఆర్ అండ్ బి, నేషనల్ స్టేట్ హైవే ఇంజనీర్ అధికారులు, ఎక్సైజ్ అధికారులు, ఆర్టీసీ అధికారులు, విద్యా శాఖ అధికారులు, హెల్త్ డిపార్ట్మెంట్, అగ్రికల్చర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచి పూర్వవైభవం తీసుకురావడమే లక్ష్యం

### చుట్టిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమానికి శ్రీకారం

మెదక్ జిల్లా ప్రతినిధి సాక్ష్యం న్యూస్ 6 జూన్: శుక్రవారం చేగుంట మండల కేంద్రంలో సుభాష్ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన గ్రామసభలో జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్, ఎంఈఓ, సంబంధిత ప్రధానోపాధ్యాయులు, గ్రామ





ప్రజలతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలల ద్వారా మాత్రమే సాధ్యమని విద్యార్థుల సంఖ్య పెంపే లక్ష్యంగా సర్కారు బడుల్లో సౌకర్యాలను మెరుగుపరిచి ఊరు వాడ తిరిగి బడి ఈడు పిల్లలందరినీ పాఠశాలల్లో చేర్పించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాల ప్రాముఖ్యత ,ప్రభుత్వ పాఠశాల ప్రయోజనాలు గురించి, ప్రభుత్వ పాఠశాల్లో కల్పించే మౌళిక వసతులు, విద్యార్థినీ విద్యార్థులకు యూనిఫార్మ్స్, టెక్స్ట్ అండ్ నోట్ బుక్స్, అందించుట కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు రూపుదిద్దుకుంటూ సదుపాయాలు మెరుగుపరుస్తూ విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక విద్య అందిస్తున్నామని బడి ఈడు పిల్లలందరూ బడిలో చేరాలని గ్రామ ప్రజలు విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు.గ్రామ సభల్లో ప్రజల నుంచి ఫిర్యాదులు, సూచనలు వింటం వినడం జరిగిందని మరియు వాటిని పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలు ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించడానికి ముందుకు రావాలని మరియు దీని ద్వారా విద్య యొక్క ప్రాముఖ్యతను పెంచడం లక్ష్యంగా ముందుకు పోతున్నామన్నారు..కలెక్టర్ బడిబాట కార్యక్రమాన్నివిజయవంతం నిర్వహించడానికి సహకరించాలని మరియు ప్రజలందరూ ఈ కార్యక్రమాన్ని సమర్థంగా ఉపయోగించుకోవాలని కోరారు. అనంతరం మండల కేంద్రంలో బడిబాట ర్యాలీలో కలెక్టర్ పాల్గొని బడిబాట గ్రామసభ విజయవంతానికి చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత విద్యాశాఖ అధికారులు ప్రజా ప్రతినిధులు,ప్రజలు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యం వచ్చిన తర్వాతే మెదక్ నియోజకవర్గంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు

### మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు

మెదక్ జిల్లా ప్రతినిధి, సాక్ష్యం న్యూస్ 6 జూన్: శుక్రవారం హవేలీ ఘనపూర్ మండల్ ఫంక్షన్ హాల్ నందు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు 450 మంజూరి పత్రాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా హవేలీ ఘన్ పూర్ మండలం ముఖ్య నాయకులకు మహిళా సోదరీమణులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత పాలకులు పదేళ్ల కాలంలో కనీసం ఒక ఇల్లు కూడా ఇవ్వలేదని ఈరోజు మన మెదక్ నియోజకవర్గ వ్యాప్తంగా ఏ మండలానికి వెళ్లి ఏ గ్రామం పోయినా చూసిన గతంలో ఇందిరమ్మ రాజ్యం లో ఇచ్చిన ఇందిరమ్మ ఇల్లు దర్శనమిస్తాయని అన్నారు. ఎన్నికల ముందు ఎన్నికల తర్వాత ఒకలాగా చేసే పద్ధతి మా ప్రభుత్వానికి కాదని ,మీ ఇంట్లో ఒక కుటుంబ సభ్యుని లాగా ప్రజా సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు చెప్పిన విధంగానే అభివృద్ధి సంక్షేమ సేవా కార్యక్రమాలు చేపట్టి మెదక్ నియోజకవర్గాన్ని బ్రహ్మాండంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు . గత ప్రభుత్వ పాలనలో ప్రభుత్వ బాలికల పాఠశాలల్లో మరుగుదొడ్లు లేని పరిస్థితి ఉ ండేదని అన్ని పాఠశాలల్లో కూడా ఈరోజు బాత్రూంలు నిర్మించి ఉపయోగాలు తీసుకురావడం జరిగిందన్నారు ఏడుపాయల టెంపుల్ కి గత ప్రభుత్వం 100 కోట్లు ఇస్తాము 200 కోట్లు ఇస్తామని మాటలతో సరిపెట్టుకున్నదని మేము గెలిచిన14 నెలల కాలంలో ఏడుపాయల టెంపుల్ బ్రహ్మాండంగా అభివృద్ధి చేసి భక్తులకు సకల సౌకర్యాలు కల్పించి దర్శన భాగ్యం కల్పించామన్నారు విద్యా ,వైద్యం ప్రధాన అజెండాగా చేసుకొని పిల్లలకు నాణ్యమైన గుణాత్మక విద్య అందించాలని రామాయంపేట మెయిన్ రోడ్ లో 25 ఎకరాలలో 200 కోట్ల రూపాయలు వ్యయంతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మించుకునే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు , ఈ కార్యక్రమంలో హౌ సింగ్ పీడీ మాణిక్యం, ఎంపీడీవో ,%ఆ జు% యాదగిరి ఇతర ప్రజాప్రతినిధులు ఇందిరమ్మ గృహ నిర్మాణ లబ్ధిదారులు పాల్గొన్నారు



## సన్న బియ్యం పంపిణీ లక్ష్యాలను సాధించాలి

మెదక్ జిల్లా ప్రతినిధి సాక్ష్యం న్యూస్ 6 జూన్: గురువారం సన్న బియ్యం పంపిణీ పై కలెక్టర్ చేగుంట మండల కేంద్రంలో పట్టణంలోని నిత్యవసర దుకాణాలను సందర్శించి పంపిణీ



విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... మూడు నెలల సన్న బియ్యం జూన్ నెలలోనే సరఫరా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నందున అధికారులు సన్న బియ్యం పంపిణీలో జాప్యం చేయరాదని వేగవంతం చేయా లన్నారు. మండల స్టాక్ పాయింట్లను కూడా సందర్శించి రిజిస్టర్ లను పరిశీలించారు. సన్న బియ్యం పంపిణీ లో జాప్యం తగదని వేగవంతంగా చేపట్టాలన్నారు.

## కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధిలో చెరువుల అభివృద్ధి కోసం ప్రాజెక్టు రిపోర్టులు సిద్ధం

కంటోన్మెంట్ జూన్ 6 (సాక్ష్యం న్యూస్): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు కంటోన్మెంట్ నియోజకవర్గంలోని రామన్నకుంట చెరువు, తిరుమలగిరి చెరువుల అభివృద్ధికి సంబంధించి కంటోన్మెంట్ బోర్డు కార్యాలయంలో బోర్డు అధికారులతో, హెచ్ఎండిఏ అధికారులతో ఎమ్మెల్యే శ్రీగణేష్ సమన్వయ సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలోని రామన్నకుంట,



తిరుమల గిరి చెరువును అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని హెచ్ఎండిఏ అధికారులు ఇప్పటికే చెరువులను పరిశీలించారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ చెరువుల అభివృద్ధి కోసం ప్రాజెక్ట్ రిపోర్ట్ లు కూడా సిద్ధం అయ్యాయని టెండర్లు కూడా పిలవడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందని కాని అందుకోసం బోర్డు నుంచి ఎన్వోసి కావల్సిన నేపథ్యంలో ఈ రోజు హెచ్ఎండిఏ ఛీఫ్ ఇంజనీర్ రవీందర్, ఈఈ హరికృష్ణ ఎమ్మెల్యే శ్రీగణేష్ కంటోన్మెంట్ బోర్డు సిఇవో తో సమావేశమయ్యారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కంటోన్మెంట్ నియోజకవర్గం మీద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ నిధులు కేటియిస్తూ, అధికారులకు ఆదేశాలిస్తూ అభివృద్ధికి సహకరిస్తున్న నేపథ్యంలో ఎమ్మెల్యే ఆయనకు కృతజ్ఞతలు తెలియచేశారు.

## పలు కేసులలో నేరస్తుడి అరెస్ట్

**-సిసిఎస్ పోలీస్ సిబ్బందిని అభినందించిన కమిషనర్**

ఆర్మూర్ సాక్ష్యం న్యూస్ : నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో 24 కేసులలో నాన్ బెయిల్ వారెంట్ ఇష్యూ అయి తప్పించుకుతిరుగుతున్నటువంటి నేరస్థని శుక్రవారం సిసిఎస్ పోలీసులు పట్టుకున్నట్లు నిజామాబాద్



పోలీస్ కమిషనర్ వెల్లడించారు. కామారెడ్డి జిల్లాలో గత కొన్ని సంవత్సరాలుగా నేరాలకు పాల్పడుతూ పోలీసులకు చిక్కకుండా తిరుగుతున్నటువంటి బబ్లు బాలాజీ గైక్వాడ్ అలియాస్ ధన్ల బాబు (47)తండ్రి పేరు బాలాజీ కులము, వడ్డెర, వృత్తి డ్రైవర్, స్వస్థలం, ఖానాపూర్, గ్రామం, దేగ్లూర్ తాలూకా, నాందేడ్ జిల్లాకు చెందిన వాడుగా తెలిపారు. సదరు వ్యక్తి నాన్ బెయిల్ వారెంట్స్ ఇష్యూ అయినా కానీ ఇప్పటికీ పోలీసులకు చిక్కకుండా పలు నేరాలు చేస్తూ తిరుగుతున్నారు. ఇతని కోసం పోలీసులు గత కొన్ని సంవత్సరాలుగా ఎంత గాలించినా చిక్కడం లేద నీఇతనిపై ఇప్పటి వరకు 24 వారెంట్లు ఇష్యూ కావడం జరిగింది. ఈ నేరస్తుడు నిజామాబాద్ పరిసర ప్రాంతాలలో నేరాలు చేయడానికి తిరుగుతున్నట్లు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐ.పీ.ఎస్. కి సమాచారం రాగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు నిజామాబాద్ సి.సి.ఎస్ పోలీసులు చాకచక్యంగా పట్టుకొని కామారెడ్డి పోలీసులకు అప్పగించారు. ఈ నేరస్తుని పట్టుకోవడంలో నిజామాబాద్ సిసిఎస్ ఏసిపి కె. నాగేంద్ర చారి, సిసిఎస్ సీఐ. సురేష్,సిసిఎస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది. ఈ ఈ సందర్భంగా సిబ్బందిని ఆయన అభినందించారు.

## స్థానిక గ్రామ మత్స్యకారులకు మాత్రమే చేపలు పట్టే హక్కు

మెదక్ జిల్లా ప్రతినిధి సాక్ష్యం న్యూస్ 6 జూన్: ఇప్పటివరకు వల్లూరు గ్రామం ముదిరాజులకు అండగా ఉండి జిల్లా కలెక్టర్ కు జిల్లా ఎస్పీకి గతంలో చెప్పడం జరిగింది అయినప్పటికీ కూడా వల్లూరు గ్రామ ప్రజలు హైకోర్టును



ఆశ్రయించి తరువాత హైకోర్టు తీర్పు ఇవ్వడం జరిగింది వల్లూరు గ్రామంలో ఉన్నటువంటి మత్స్యకారులకు మాత్రమే చేపలు పట్టే హక్కు ఉంటదని తీర్పు ఇవ్వడం జరిగింది అందులో భాగంగా వల్లూరు గ్రామ ప్రజలు మాకు 20 రోజుల టైం కావాలని అడగగా 20 రోజుల టైం ఇచ్చి 20 రోజులు పూర్తికాగానే చాపలు పట్టడం జరిగింది చాపలు పట్టే కార్యక్రమంలో తూప్రాన్ డిసి పి గారు గతం నుండి ముదిరాజులకు చాపలు పట్టే హక్కుల గురించి క్లియర్ గా అన్ని జీవోల గురించి పూర్తిగా వివరణ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమానికి సహకరించిన వల్లూరు ప్రజలకు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బండ ప్రకాష్ అన్న చొరవతో కలెక్టర్ తో మాట్లాడి ఈ సమస్యకు పూర్తిగా సహకరించినందుకు మెదక్ ఎంపీ కాంటెస్టెడ్ నీలం మధు ముదిరాజ్ గారికి మెదక్ ఎమ్మెల్యే రోహిత్ గారికి జిల్లా తెలంగాణ ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు రామకృష్ణయ్య ముదిరాజ్ తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి పుట్టి అక్షయ్ కుమార్ గారు దుబ్బాక కాంసెన్సీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారికి తెలంగాణలో ఉన్నటువంటి అన్ని ముదిరాజ్ అధ్యక్షులకు కుల సంఘ నాయకులకు ధన్యవాదాలు తెలియజేస్తూ తెలంగాణ ముదిరాజ్ మహాసభ మహాసభ రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి దమ్మి గారి కనకయ్య ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ధన్యవాదాలు తెలిపారు.

## 11 సంవత్సరాల మోదీ పాలన సుభిక్షమైనది : ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి

ఆర్మూర్ సాక్ష్యం న్యూస్ : 11 సంవత్సరాల మోదీ పాలన సుభిక్షమైనదని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి వెల్లడించారు. శుక్రవారం



మాక్లూర్ మండలం అడవి మామిడిపల్లి లోని వంజర సంఘం లో జరిగిన ప్రభుత్వం సంకల్పం తో సాకరం " అనే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై ఆయన మాట్లాడారు. బీజేపీ మండల అధ్యక్షురాలు గంగోనే మదరి మమత రాజేశ్వర్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులగా హాజరైమాట్లాడుతూ బూత్ అధ్యక్షులకు పార్టీ కార్యక్రమల గురించి, మోడీజీ అభివృద్ధి సంక్షేమం గురుంచి వివరించి ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని ఆయనకోరారు. ముఖ్యంగా యోగా దినోత్సవం ప్రతి గ్రామంలో,మండల కేంద్రాలలో జరిగే విధంగా చూడలని, పర్యావరణ పరిరక్షణలో భాగంగా మోడీ పిలుపుమేరకు మాకే నాంపే ఏక్ పేడ్ మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని సూచించారు. డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిధన్ దివాస్ ను జరుపలని, కాశ్మీర్ కొరకు బలిధన్ చేసిన పోరాటాలు ప్రజలకు వివరి%శీ%చాలని, ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ విధించి 50 సంవత్సరాలు గడుస్తున్న సందర్భముగా ప్రజలలోకి వెళ్లి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలను మరచి ప్రజలను మోసం చేస్తున్న విధానాలను ఎండగడుతూ రాబోయే 25 రోజులు పార్టీ ప్రణాళిక రూపొందించి గ్రామాలలో ఇట్టి కార్యక్రమాలను నిర్వహించే విధంగా పార్టీ నాయకులు కార్యకర్తలను సమయతం చేయాలని సూచించారు.ఇట్టి సమావేశానికి అతిథులు గా కలిగోట గంగాధర్ మండల ప్రబారి,జిల్లా కో-కన్వీనర్ %ు% గంగొనె సంతోష్ జిల్లా కో - కన్వీనర్,జిల్లా కార్యదర్శి, మరియు కొత్తూరు గంగాధర్ బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాల్గొని ప్రసంగించారు. మండల కన్వీనర్ శివలాల్, బొబ్బిలి రమేష్ మండల కో కన్వీనర్ మరియు మండల నాయకులు, బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు. అనంతరం వంజరి కళ్యాణ మండపంలో ఎమ్మెల్యే మొక్కను



నాటి ఇంకా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని చాటి చెప్పారు, మండలంలోని సంస్థాగత ఎన్నికలలో భాగంగా మండల కార్యవర్గాన్ని పూర్తిస్థాయిలో ఈరోజు నియమించి నియామక పత్రాలు అందజేయడం జరిగింది. అదేవిధంగా ఆపరేషన్ సింధూర్ విజయవంతం చేయడంలో మోడీ గారి అకుంఠిత దీక్ష దేశం ఎంతటి సాంకేతిక నైపుణ్యంతో శత్రుదేశాలను మట్టి కల్పించగలము ప్రపంచ దేశాలకు చాటి చెప్పినటువంటి మహాత్ములు నరేంద్ర మోడీ గారికి భారతదేశం హర్షిస్తూ మాక్లూరు మండల సమావేశంలో ధన్యవాదములు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానం చేసి ఆమోదించడం జరిగింది. ప్రస్తుత కాంగ్రెస్, అప్పటి %దీ=ా% నిర్లక్ష్యం వల్ల ఏర్పడిన స్థానిక సమస్యలను పరిష్కారించాలని తీర్మానించడం జరిగింది. కార్యక్రమం జ్యోతి ప్రజ్వలన, వందే మాతరం గీతం తో ప్రారంభమై వందన సమర్పణ, జాతీయ గీతం తో సమావేశాన్ని ముగించడం జరిగింది.

## ఇందిరమ్మ రాజ్యంలోనే మనకు న్యాయం జరుగుతుంది

### మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు

మెదక్ జిల్లా ప్రతినిధి సాక్ష్యం న్యూస్ 6 జూన్ శుక్రవారం రామాయంపేట ఫంక్షన్ హాల్లో ఇందిరమ్మ గృహ నిర్మాణ లబ్ధిదారులకు మంజూరి పత్రాలు ఎమ్మెల్యే అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామాయంపేటలో 366 గృహ నిర్మాణ లబ్ధిదారులకు మంజూరి పత్రాలు అందజేయడం జరిగిందని నిరుపేదలకు సొంతింటి కల సహకారం చేయాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం నియోజకవర్గంలో సత్ఫలితాలు దిశగా ముందుకు పోతుందన్నారు. గత ప్రభుత్వం మెదక్ నియోజకవర్గ సంక్షేమాన్ని విస్మరించిందని ఎద్దేవా చేశారు.మన ప్రభుత్వం వచ్చిన వెంటనే 16 నెలల్లోనే నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసి ప్రత్యక్షంగా కనపడుతుందన్నారు. నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ నియోజకవర్గంలో సమర్థవంతంగా అమలవుతుందన్నారు. విద్యా ,వైద్యం ప్రధాన ఎజెండాగా ముందుకు పోతూ కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలకు వసతులు కల్పిస్తూ భవిష్యత్ తరాలు మన పిల్లలు నాణ్యమైన గుణాత్మక విద్య అందించాలని రామాయంపేట మెయిన్ రోడ్ లో 25 ఎకరాలలో రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మించే విధంగా ముందుకు పోతున్నామన్నారు నియోజకవర్గంలో ప్రజలందరూ



బాగుండాలి ప్రజల సమస్యలు తీరాలని మీ కుటుంబ సభ్యుల్లో ఒకరిగా పనిచేసి నియోజకవర్గ అభివృద్ధి సంక్షేమానికి కట్టుబడి ఉంటామన్నారు మాటలు తక్కువ చేతలు ఎక్కువగా చేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని చెప్పారు. అనంతరం గృహ నిర్మాణ లబ్ధిదారులకు 366 మంజూరి పత్రాలు అందించారు ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ మాణిక్యం,రామాయంపేట మున్సిపల్ కమిషనర్ , దేవేందర్,ఎంపీడీవో, సజీలుద్దీన్, సంబంధిత ప్రజాప్రతినిధులు గృహ నిర్మాణ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## బడిబాట కార్యక్రమం అంగరంగ వైభవంగా ప్రారంభించిన జిల్లా అదనపు కలెక్టర్ (ఎల్.బి) లెనిన్ వత్సల్ టొప్పో

మహబూబాబాద్ జిల్లా ప్రతినిది . జూన్ 06 (సాక్ష్యం న్యూస్): మహబూబాబాద్ జిల్లా కేంద్రంలొ బడిబాట కార్యక్రమం అంగరంగ





వైభవంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (ఎల్.బి) లెనిన్ వత్సల్ టొప్పో వివేకానంద విగ్రహం వద్ద బడిబాట ర్యాలీ జెండా ఊపి ప్రారంభించారు. బడి బాట ర్యాలీలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పలువురు అధికారులు పాల్గొన్నారు. విద్యాశాఖ నిర్వహించిన ఈ ర్యాలీ విద్యాభివృద్ధి లో ప్రజల భాగస్వామ్యాన్ని ప్రతిబింబించింది. మదర్ థెరిస్సా సెంటర్ వద్ద విద్యార్థులు మరియు అధికారులు కలిసి మానవహారాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట సంకల్పంతో ప్రతిజ్ఞ చేయించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్క విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో చేరాలని, విద్య అనేది ప్రతి ఒక్కరి హక్కు అనే సందేశాన్ని ఈ బడిబాట కార్యక్రమం ఇవ్వాలిఅని తెలిపినారు. అలాగే, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమిష్టిగా పని చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా విద్యాధికారి డాక్టర్ ఏ. రవీందర్ రెడ్డి, మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల ప్రాముఖ్యతను తెలుపుతూ బడి ఈడు పిల్లలందరినీ బడిలో చేర్పించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని,ప్రభుత్వ బడి అంటే అమ్మ ఒడి అని, ప్రభుత్వ బడిలో చదివే విద్యార్థులు ఒత్తిడి లేకుండా స్వేచ్ఛ వాతావరణం లో విద్యను అభ్యసించి అన్ని రంగాల్లో ముందు ఉంటారని, ప్రభుత్వ పాఠశాలలో ఉచిత మధ్యాహ్న భోజన పథకం, టెక్స్ట్ పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్, లతో పాటు నాణ్యమైన, గుణాత్మక విద్యాబోధన జరుగుతుందని, ప్రభుత్వ పాఠశాలపై ప్రజలందరికీ అవగాహన కల్పించారు . తెలంగాణ సంస్కృతిక సారధి బృందం సభ్యులు ప్రభుత్వ పాఠశాలలో కల్పించిన సౌకర్యాల గురించి వివరంగా పాటల ద్వారా పిల్లలను తల్లిదండ్రులను చైతన్యపరిచారు, ఈ కార్యక్రమంలో రాజేశ్వర్, శ్రీరాములు, మెప్మా బృందం, సర్కిల్ ఇన్స్పెక్టర్, డిస్ట్రిక్ సైన్స్ ఆఫీసర్ అప్పారావు, కమ్యూనిటీ మొబిలైజింగ్ ఆఫీసర్ చంద్రశేఖర్ ఆజాద్,ప్లానింగ్ కోఆర్డినేటర్ పూర్ణచందర్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉ పాధ్యాయుని, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొని బడిబాట ర్యాలీని విజయవంతం చేశారు.



## మహబూబాబాద్ మున్సిపాలిటీలో ఉచిత వైద్య శిబిరం

**వర్షాకాలంలో వచ్చేవ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి**

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో**

మహబూబాబాద్ జిల్లా ప్రతి జూన్.06 (సాక్ష్యం న్యూస్): వర్షాకాలంలో వచ్చేవ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా శుక్రవారం మహబూబాబాద్ మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన వైద్య శిబిరానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పోముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,వర్షాకాలంలో వచ్చే వ్యాధులు, అరికట్టాలని, మున్సిపల్ సిబ్బంది అప్రమంతంగా ఉండాలని, డ్రైనేజీ





నీరు నిలవకుండా చూడాలని, మెప్మా సిబ్బందిని కోరారు. అదేవిధంగా ఈ శిబిరాన్ని ఉద్దేశించి డాక్టర్ బి రవి రాథోడ్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ, సీజనల్ వ్యాధి లు ప్రబలకుండా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, నీటి సంబంధిత వ్యాధుల గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలని, గత సంవత్సరం మాదిరిగా డెంగ్యూ జ్వరాలు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, పరిశు ద్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని క్లోరినేషన్ చేసిన నీటినే త్రాగాలని, మెప్మా సిబ్బంది అందరికీ బీపీ షుగర్ టెస్టులు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ మౌనిక, డాక్టర్ సురేష్, కె వి రాజు హెల్త్ ఎడ్యుకేటర్, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, మున్సిపల్ డి.ఈ ఉ పేందర్, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు

### మహబూబాబాద్ జిల్లా మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 06 (సాక్ష్యం న్యూస్): బక్రీద్ సందర్భంగా ముస్లిం సోదర, సో ద రీ మ ణు ల కు మహబూబాబాద్ జిల్లా మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గుడిపూడి నవీన్ రావు మాట్లాడుతూ త్యాగానికి ప్రతీకగా జరుపుకునే పండుగ బక్రీద్ అన్నారు. త్యాగం, సహనం ఈ పండుగ ఇచ్చే సందేశాలు.



అచంచలమైన దైవ భక్తి,త్యాగ నిరతికి బక్రీద్ పండుగ అద్దం పడుతుందన్నారు. అల్లా అనుగ్రహం, మహ్మద్ ప్రవక్త ఆశీస్సులు తెలంగాణ, మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గం లో ప్రజలందరికీ, ఎల్లప్పుడూ ఉండాలని సుఖ సంతోషాలతో ఉండాలని గుడిపూడి నవీన్ రావు కోరారు.

## దళిత బాలికపై సామూహిక అత్యాచారం

గర్భం దాల్చడంతో వెలుగులోకి దాష్టీకం

పుట్టపర్తి,జూన్ 6(సాక్ష్యం): మరో దారుణంవెలుగు చూసింది. మైనర్ బాలికను సామూహిక అత్యాచరంతో గర్భవతిని చేశారు. తొమ్మిదో తరగతి చదువుతోన్న ఓ దళిత బాలికను పలువురు యువకులు మాయ మాటలతో మభ్యపెట్టారు. ఆ క్రమంలో ఆ బాలికపై వారు సామూహిక లైంగిక దాడి చేశారు. ఈ నేపథ్యంలో ఆ బాలిక గర్భవతి అయింది. అయితే ఆ బాలిక ఇటీవల కాలంలో తరచూ తీవ్ర అనారోగ్యానికి గురవుతోంది. దీంతో ఆమెను తల్లిదండ్రులు ఆసుపత్రికి తీసుకు వెళ్లారు. వైద్యులు ఆ బాలికకు వైద్య పరీక్షలు నిర్వహించి.. ఆమె గర్భవతి అని తెలిపారు. ప్రస్తుతం ఆ బాలికకు ఆరో నెల అని వైద్యులు వెల్లడించారు. దీంతో కుమార్తెను నిలదీయడంతో.. జరిగిన సంఘటనను తన తల్లిదండ్రులకు వివరించింది.అనంతరం వారు పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ సంఘటన శ్రీసత్యసాయి జిల్లాలోని రామగిరి మండల పరిధిలోని ఏడుగుర్రాలపల్లి గ్రామంలో చోటు- చేసుకుంది. ఈ ఘటనపై రామగిరి పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను తల్లిదండ్రుల సమక్షంలో ఆ బాలికను పోలీసులు విచారించారు.

## ఇకనుంచి ఏటా డిఎస్సీ నిర్వహణ : లోకేశ్

అమరావతి,జూన్ 6(సాక్ష్యం): ఏడేళ్ల తర్వాత విజయవంతంగా మెగా డీఎస్సీ చేపట్టామని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఇకనుంచిఏటా డిఎస్సీ నిర్వహించి పోస్టులు భర్తీ చేస్తామన్నారు. శుక్రవారం నుంచి మొదలైన డిఎస్సీ సందర్భంగా ఆయన మాట్లాడారు. పకడ్బందీగా పరీక్షలు ప్రారంభించిన యంత్రాంగానికి అభినందనలు చెప్పారు. ఇకపై ఏటా డీఎస్సీ నిర్వహించి టీ-చర్ పోస్టులు భర్తీ చేస్తామని స్పష్టం చేశారు. పారదర్శకంగా బదిలీలు, ప్రమోషన్ల ప్రక్రియ కూడా ప్రారంభించామన్నారు. మొట్టమొదటి సారిగా నాలుగు వేల మందికి స్కూల్ అసిస్టెంట్లు-గా పదోన్నతి కల్పించామని గుర్తు చేశారు. నూరుశాతం అక్షరాస్యత కోసం ప్రాజెక్ట్ ప్రారంభించినట్లు- వెల్లడించారు. విద్యాశాఖ అధికారులతో మంత్రి నారా లోకేశ్ సమీక్ష నిర్వహించారు.

## ఆత్మహత్య చేసుకున్న వైకాపా నాయకుడు

కుటుంబాన్ని ఫోన్‌లో పరామర్శించిన జగన్

కుటుంబానికి అండగా ఉంటానని హామీ

అమరావతి,జూన్ 6(సాక్ష్యం): ఆత్మహత్య చేసుకున్న వైఎస్సార్సీపీ నాయకుడు నారాయణరెడ్డి కుటుంబాన్ని మాజీ సీఎం వైఎస్ జగన్ ఫోన్లో పరామర్శించారు. పార్టీ క్రమశిక్షణ సంఘం ఛైర్మన్, మైదుకూరు మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి ఫోన్ నుంచి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. నారాయణరెడ్డి ఆత్మహత్యకు కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఖాజీపేట మండలం దుంపలగట్టుకు చెందిన నారాయణరెడ్డిపై అక్రమంగా గంజాయి కేసు పెట్టి జైలుకు పంపడంతో పరువు పోయిందని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. అరెస్టు సమయంలో డబ్బులు ఇవ్వకపోవడంతో పోలీసులు తీవ్రంగా హింసించారని వైఎస్ జగన్‌కు కుటుంబ సభ్యులు తెలిపారు. పూలు అమ్ముకుని జీవించే నారాయణరెడ్డి మరణంతో భార్య, ఇద్దరి పిల్లల భవిష్యత్తు అంధకారంలోకి మారింది. అధైర్య పడవద్దని కుటుంబ సభ్యులను వైఎస్ జగన్ ఓదార్చారు. వారి కుటుంబానికి వైఎస్సార్సీపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. నారాయణరెడ్డి ఆత్మహత్యకు కారణమైన వారిపై చర్యలు తీసుకునే వరకూ పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

## అధికారంలో ఉండగా అన్నీ వెన్నుపోట్లే

ఇప్పుడు వెన్నుపోటు అంటూ రాజకీయాలా

వైఎస్ జగన్ తీరుపై మండిపడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

నంద్యాల,జూన్ 6(సాక్ష్యం): వైసీపీ హయాంలో అక్రమ కేసులు పెట్టి ప్రజలకు వెన్నుపోటు పొడిచారు... మద్య నిషేధం పేరుతో ప్రజలకు వెన్నుపోటు పొడిచారని అంటూ..వైసీపీ పై ఎమ్మెల్యే భూమా అఖిల ఫైర్ అయ్యారు.. వైసీపీ వెన్నుపోటు దినంతో ప్రజలకు ఏం మెసేజ్ ఇస్తున్నారని ప్రశ్నించారు. నంద్యాలలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. వివేకానంద రెడ్డి హత్య కేసులో సొంత సోదరికి వెన్నుపోటు పొడిచారు.. సొంత చెల్లిని, తల్లిని బయటికి గెంటేసి జగన్ వారికి వెన్నుపోటు పొడిచారు.. రైతులకు, రాష్ట్రానికి ప్రజలకు వెన్నుపోటు పొడిచింది వైసీపీ నాయకులే.. వైసీపీ వెన్నుపోటు పొడిచిందనే ప్రజలు ఓటుతో సమాధానం చెప్పారు.. రఘురామ కృష్ణంరాజును అత్యంత దారుణంగా కొట్టి హింసించి కనీసం మెడికల్ ట్రీట్‌మెంట్ కోసం కూడా సహకరించలేదు.. అమర్నాథ్ గౌడ్ అనే బాబును అత్యంత దారుణంగా పెట్రోల్ పోసి అంటించి చంపినప్పుడు ఏం చేసింది వైసీపి అని ఆమె ప్రశ్నించారు. ఏ రోజు అసెంబ్లీకి రాని వైసీపీ ఎమ్మెల్యేలు కూటమి ప్రభుత్వంలో జీతం తీసుకుంటున్నారని ఎమ్మెల్యే భూమా అఖిల ఆరోపించారు.. వైసీపీ నేతలు నేరాలకు కూడా కులాలు మతాలు తీసుకొస్తున్నారని... ఎంతోమంది ఆత్మహత్య చేసుకుని చనిపోతున్నా పరామర్శించని జగన్ గంజాయి బ్యాచ్ లను పరామర్శించడానికి వెళ్లారని విమర్శించారు.. వైసీపీ ప్రభుత్వంలో పెద్ద ఎత్తున డ్రగ్స్ గంజాయి పట్టు-కున్న ఒక్క మాట కూడా జగన్ మాట్లాడలేదన్నారు. రెడ్ బుక్కును తలుచుకొని జగన్, వైసీపీ నేతలు భయపడుతున్నారని ఎమ్మెల్యే అన్నారు.. తాము ఇంకా బతికున్నాము అని తెలియజేయడానికే వైసీపీ నాయకులు వెన్నుపోటు- దినం ర్యాలీని చేపట్టారా? అని ప్రశ్నించారు.

## బాల కార్మికులను గుర్తించాలి

అలాంటి వారు ఉంటే విముక్తి చేయాలి

పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్

విజయవాడ,జూన్ 6(సాక్ష్యం): బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు. స్థానిక కలెక్టరేట్ చాంబర్లో శుక్రవారం కార్మిక, మహిళా శిశు సంక్షేమ శాఖ,



చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనపై రూపొందించిన గోడ పత్రికను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ- సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, బాల కార్మిక వ్యతిరేక మాసం సందర్భంగా ఈనెల 30వ తేదీ వరకు కార్మిక, పోలీస్, స్వచ్ఛంద సంస్థలు ,రెవెన్యూ, శాఖల అధికారులు స్పెషల్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి బాల కార్మికులను గుర్తించాలన్నారు. బాల, కౌమార కార్మిక నిషేధం, నియంత్రణ చట్టం మేరకు 14 సంవత్సరాల లోపు బాలలను, 14 నుంచి 18 ఏళ్ల లోపు వయస్సు వారిని ప్రమాదకర పనుల్లో పెట్టడం నేరమన్నారు. బాలల చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. బాలలను, కౌమార బాలలను, బాల కార్మికులుగా పనిచేస్తున్నట్లు- గుర్తిస్తే ఫోన్:100,1098, 1800 102 7222 టోల్ ఫ్రీ నెంబర్లకు సమాచారం అందించాలని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో ఉప కార్మిక కమిషనర్ సి.హెచ్.ఆశారాణి, ఐసిడియస్ పిడి డి. శ్రీలక్ష్మి, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ యం.రాజేశ్వరరావు, వాసవ్య మహిళామండలి డా. వి.కీర్తి, సి ఆర్ ఏ ఎఫ్ ప్రతినిధి ప్రభాకర్, ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ సభ్యులు ఎ.రమేష్, సహాయ కార్మిక అధికారులు పాల్గొన్నారు.

# బనకచర్ల కోసం టెండర్ల ఆహ్వానం

## ఆర్థిక వనరుల కోసం కేంద్రానికి ప్రతిపాదనలు
## త్వరగా అటవీ,పర్యావరణ అనుమతులు, డీపీఆర్ ఆమోదం
## ఉన్నతాధికారులకు సిఎం చంద్రబాబు ఆదేశాలు

అమరావతి,జూన్ 6(సాక్ష్యం): త్వరలో పోలవరం - బనకచర్లకు టెండర్లు ఆహ్వానిస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రాజెక్టు నిర్మాణం నేపథ్యంలో ఆర్థిక వనరుల సమీకరణ కోసం కేంద్ర ప్రభుత్వానికి ఇప్పటికే ఏపీ ప్రతిపాదనలు పంపించిందన్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి అటవీ - పర్యావరణ అనుమతులు, డీపీఆర్ ఆమోదం తదితర అంశాలన్నీ అనుకున్న సమయానికి జరగాలని జలవనరుల శాఖ ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి సంబంధించి భూసేకరణకు సైతం సిద్ధంగా ఉండాలని ఆయన సూచించారు. హైబ్రీడ్ యాన్యుటీ- విధానంలో పోలవరం - బనకచర్ల అనుసంధానం ప్రాజెక్టును చేపట్టాలని ఉన్నతాధికారులకు ఆయన వివరించారు. శుక్రవారం రాజధాని అమరావతిలోని సచివాలయంలో జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామా నాయుడుతోపాటు- ఆ శాఖ ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఉన్నతాధికారులకు ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. టెండర్లకు సంబంధించిన రాష్ట్ర స్థాయి సాంకేతిక కమిటీతో డ్రాఫ్ట్ డాక్యుమెంట్ రూపొందించడం, సాంకేతిక నిపుణుల పర్యవేక్షణ అనంతరం టెండర్లు పిలవడం వంటి అంశాలన్నీ జూన్ మాసాంతానికి పూర్తి కావాలని ఆ శాఖ ఉన్నతాధికారులకు సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. జల హారతి కార్పొరేషన్ కింద పోలవరం - బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు నిర్మాణం చేపడుతుండగా.. దీని కోసం స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్పీవీ)



ఇప్పటికే ఏర్పాటు- చేశామన్నారు.మొత్తం ప్రాజెక్టు నిర్మాణానికి రూ.81,900 కోట్ల వ్యయం అవుతుందన్నారు. అందులో 50 శాతం అంటే రూ.40,950 ఈఏపీ రుణంగా పొందాలని నిర్ణయించారు. అలాగే కేంద్ర ప్రభుత్వ గ్రాంట్‌గా 20 శాతం నిధులు రూ.16,380 కోట్లు- సమకూర్చుకోవాలని.. రాష్ట్ర ప్రభుత్వ ఈక్విటీగా 10 శాతం నిధులు రూ.8,190 కోట్లు-.. హ్యామ్ విధానంలో మరో 20 శాతం నిధులు రూ.16,380 కోట్లు- ఖర్చు చేస్తుందన్నారు. ఈ ఏడాది చివరి నాటికి ఈ ప్రాజెక్ట్ డయాఫ్రమ్ వాల్ నిర్మాణం పూర్తి కావాలని ఆయన ఆదేశించారు.కృష్ణా - గోదావరి డెల్టాకు తక్షణమే నీరు విడుదల చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. తుపాన్ల ముప్పు తప్పేలా పంట కాలం ముందుకు జరగాల్సి ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. 365 రోజులు భూమి పచ్చగా ఉండేలా.. అందుకోసం 3 పంటలు నిరంతరం పండించేలా చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. బుడమేరులో పూడిక తొలగించాలని.. ఆ క్రమంలో వాగులో నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా పూడిక తీత, ముళ్ల కంపలు తొలగించాలని సూచించారు. శాస్త్రీయంగా వాటర్ ఆడిటింగ్ - వాటర్ మేనేజ్‌మెంట్ జరగాలన్నారు. పిజియో మీటర్లు, సెన్సర్లు కొనుగోలుకు రూ.30 కోట్లు- కేటాయిస్తున్నట్లు- ప్రకటించారు. భూగర్భ జలాలు పెంచడం, రిజర్వాయర్లు నింపడం, జల వనరుల సమర్థ వినియోగం జరిగేలా చూడాలన్నారు. ప్రధానంగా ఈ 3 అంశాలపై దృష్టి సారించాలని ఉన్నతాధికారులకు ఈ సందర్భంగా ఆయన సూచించారు. భూగర్భ జలాల వివరాలతో బులి-టె-న్లు విడుదల చేయాల్సి ఉందని అన్నారు. సీలేరు నీటిని కృష్ణా డెల్టాకు వినియోగించే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. ఇక హంద్రీ నీవా మెయిన్ కెనాల్ వైడనింగ్ పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. వెలిగొండ స్టేజ్ వన్ పనులు 2026 జూన్ నాటికి పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్ర ఆర్థిక సాయం కోసం సాస్కిలో పెట్టండన్నారు. శ్రీశైలం ప్రాజెక్టు ప్లంజ్ పూల్ మరమ్మతులకు తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ఒక్క ఏడాది సమృద్ధిగా వర్షాలు కురిసినా.. ఆ నీటితో మూడునాలుగేళ్లు కరువొచ్చినా వాటర్ మేనేజ్‌మెంట్ జరగాలని ఆయన ఆకాంక్షించారు. క్రాప్ ప్యాట్రన్ మార్చి.. తడి- ఆరుతడి పంటల సాగుకు యాక్షన్ ఎ÷-లాన్ రూపొందించాలని ఆదేశించారు. జల సంరక్షణ కోసం వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్లు నిర్మించాలని అధికారులకు సీఎం చంద్రబాబు కీలక సూచనలు చేశారు.

# తొలకరి జల్లులు..

## ఖరీఫ్ ప్రణాళిక సిద్ధం.. సబ్సిడీపై విత్తనాల సరఫరా
## పచ్చిరొట్ట ఎరువు సాగుకు విత్తనాలు పంపిణీ

గుంటూరు,జూన్6(సాక్ష్యం: ఈ ఏడాది ఖరీఫ్‌లో సాధారణ సాగు విస్తీర్ణం జరుగుతుందని వ్యవసాయ శాఖ అంచనా వేస్తోంది. ఈ మేరకు ఖరీఫ్ ప్రణాళికలను వ్యవసాయ అధికారులు సిద్ధం చేశారు. తొలకరి జల్లులు కురవగానే వరిసాగు చేసే పొలాల్లో పచ్చి రొట్టె ఎరువు సాగు చేయాలని వ్యవసాయ శాఖ రైతులకు సూచిస్తోంది. గ్రామాల్లో వ్యవసాయ సదస్సులు నిర్వహించి పంటల సాగుపై వ్యవసాయ అధికారులు సూచనలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. సబ్సిడీపై రైతులకు పచ్చిరొట్ట ఎరువు సాగుకు విత్తనాలు పంపిణీ వ్యవసాయ శాఖ చేపట్టింది. పిల్లి పెసర, జనుము, జీలుగ విత్తనాలు సబ్సిడీపై పంపిణీ చేస్తున్నట్లు వ్యవసాయ శాఖ అధికారి ఒకరు తెలిపారు. ఖరీఫ్ సీజన్ పంటల సాగుకు అన్నదాతలు దుక్కులు దున్ని పొలాలను సిద్ధం చేస్తున్నారు.
తొలకరి జల్లులు కురవగానే సాగు ఆరంభించేందుకు అన్నదాతలు విత్తన సేకరణలో నిమగ్నమయ్యారు. కోటి ఆశలతో రైతులు పంటల సాగుకు సమయత్తమయ్యారు.గత ఏడాది పంటల సాగు ఆశాజనకంగా ఉంది. సకాలంలో వర్షాలు కురవటం, సాగర్ జలాశయం నిండటంతో వరి, పత్తి, మిరప ప్రధాన పంటలు విస్తృతంగా సాగయ్యాయి. ఈ ఏడాది కూడా సకాలంలో వర్షాలు కురవాలని రైతులు వరుణుడిని ప్రార్థిస్తున్నారు. రుతుపవనాలు ప్రభావంతో మే నెలాఖరుకే వర్షాలు మొదలయ్యాయి. అయితే మధ్యలో మళ్లీ వారం రోజుల గ్యాప్ వచ్చింది.ఈయేడు భార వర్షపాతం నమోదు అవుతుందని వాతావరణశాఖ వెల్లడించింది. గత ఏడాది జిల్లా అంతట పంటల సాగు ఆశాజనకంగా ఉంది. ఖరీఫ్, రబీ సీజన్‌లలో సాధారణ విస్తీర్ణంలో 90 శాతానికి పైగా ఒక్క ఖరీఫ్‌లో పంటలు సాగు అయ్యాయి. గత ఖరీఫ్‌లో వరి, మిరప సాగు గణనీయంగా పెరిగింది. రబీలో కూడా విస్తృతంగా వరి సాగు



చేశారు. పత్తి, అపరాల పంటల సాగు గత ఏడాది గణనీయంగా తగ్గింది. సకాలంలో వర్షాలు కురవటంతో గత ఏడాది జూన్ నెలాఖరుకు పత్తి సాగు ప్రారంభమైంది. ఈ ఏడాది పత్తి, మిరప, వరి విత్తనాలను పంపిణీ చేయాలని వ్యవసాయ శాఖ నిర్ణయించింది. వర్షాలు కురవగానే పత్తి సాగు చేసేందుకు రైతులు సిద్ధమయ్యారు. ఈ పరిస్థితి కానరావడం లేదు. పత్తి, మిరప విత్తనాలు పంపిణీ చేయాలంటే విత్తన ఒప్పందం తప్పనిసరి. ఈ పక్రియ ఇంకా ఒక కొలిక్కిరాలేదు. దీంతో విత్తన పంపిణీ జరుగుతుందా లేదా అనే సందేహాలు నెలకొన్నాయి. వరి విత్తనాలు కూడా పంపిణీపై ఇంకా స్పష్టత రాలేదు. డిమాండ్‌కు తగ్గట్టుగా ఏపీ సీడ్స్ వద్ద విత్తన నిల్వలు లేవు. విత్తన డిమాండ్‌పై మండలాల వారీగా వ్యవసాయ అధికారులు నివేదికలు సిద్ధం చేశారు. విత్తన సమస్యలు రైతులను వెంటాడే పరిస్థితులు ఏర్పడే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు విత్తన నిల్వలపై దృష్టి సారించాలి. అన్నదాతలు వ్యవసాయ పనులు మొదలు పెట్టారు. వీరి ఆత్రుతను విత్తనాలు వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. డిమాండ్ ఉన్న ప్రత్తి విత్తనాల ప్యాకెట్‌ను అధిక ధరలకు విక్రయిస్తున్నారు. దీంతో రైతులు అదే బీటీ విత్తనం కొనుగోలుకు మక్కువ చూపుతున్నారు.

## చీనాబ్ బ్రిడ్జితో కాశ్మీర్‌లో కొత్త శకం

### ప్రధాని మోడీని అభినందించిన చంద్రబాబు

అమరావతి,జూన్ 6(సాక్ష్యం): ప్రధాని మోదీ నాయకత్వంలో జమ్మూకశ్మీర్‌లో కొత్త పురోగతి యుగం ప్రారంభమైందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. సవాళ్లతో కూడిన భూభాగంలో రెండు కీలక ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తి చేసి దేశానికి అంకితం చేసిన మోదీని అభినందిస్తున్నట్లు చెప్పారు. చినాబ్ బ్రిడ్జ్.. ప్రపంచంలోనే ఎత్తయిన రైలు ఆర్చ్ వంతెన కాగా.. దేశంలోనే మొట్టమొదటిసారిగా తీగలతో అనుసంధానించిన అంజీ రైల్వే వంతెనను నిర్మించినట్లు వెల్లడించారు. ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైలు లింక్ ఆధ్యాత్మిక పర్యాటకాన్ని మెరుగుపరుస్తుందని, జీవనోపాధి అవకాశాలను సృష్టిస్తుందని అభిప్రాయపడ్డారు. వందేభారత్ రైళ్ల ద్వారా అన్ని వాతావరణ పరిస్థితుల్లో మాతా వైష్ణోదేవి కొలువైన కట్‌ఢా నుంచి శ్రీనగర్ వరకు రైలు కనెక్టివిటీ అందుబాటులో ఉంటుందని తెలిపారు. చీనాబ్ రైల్వే బ్రిడ్జ్



ప్రారంభోత్సవంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందించారు. ఈ సందర్భంగా కొత్త రైల్వే బ్రిడ్జ్ నిర్మాణంపై ప్రధానికి సీఎం అభినందనలు తెలియజేశారు. ప్రధాని నాయకత్వంలో కొత్త దశ మొదలైందని.. చీనాబ్ రైలు వంతెన ప్రపంచంలోనే ఎత్తైనదంటూ ముఖ్యమంత్రి కొనియాడారు. జమ్మూకాశ్మీర్ అభివృద్ధిలో నూతన అధ్యాయం, ప్రధాని మోడీ నాయకత్వం లో కొత్త దశ మొదలైంది. క్లిష్టమైన భౌగోళిక పరిస్థితుల్లో నిర్మించబడిన అద్భుత నిర్మాణ శైలికి నిదర్శనంగా ఈ కట్టడం నిలుస్తుంది. ప్రపంచంలోనే ఎత్తయిన రైలు వంతెన.. చీనాబ్ రైలు వంతెన. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైలు ఆర్చ్ వంతెనగా గుర్తింపు. భారతదేశంలోనే తొలి కేబుల్-స్టేయిడ్ రైలు వంతెన. అంజి బ్రిడ్జ్ భారతదేశపు మొట్టమొదటి కేబుల్ స్టేయిడ్ రైలు వంతెనగా నిలుస్తుంది. ఉద్యోగ అవకాశాలు పెరిగే అవకాశం ఉంది. ఏ కాలాని-కై-నా అనుకూలమైన రవాణా వ్యవస్థతో వందే భారత్ రైలు.. మాతా వైష్ణవి దేవి కట్రా - శ్రీనగర్ మధ్య నడవనుంది. ఈ నిర్మాణాలు దేశ గౌరవానికి ప్రతీకగా నిలుస్తున్నాయి' అంటూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు.

# ఏపీలో మెగా డీఎస్సీ పరీక్షలు ప్రారంభం

**శుభాకాంక్షలు తెలిపిన బాబు, లోకేశ్**

**విజయవాడలో కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్**

అమరావతి,జూన్ 6(సాక్ష్యం): ఏపీలో మెగా డీఎస్సీ పరీక్షలు ప్రారంభమయ్యాయి. పరీక్షా కేంద్రాల్లోకి ఉదయం విడతలో 9 గంటల వరకు అభ్యర్థులను అనుమతించారు. 9.30 నుంచి 12 గంటల వరకు ఎగ్జామ్ ఉండనుంది. ఈ నెల 30 వరకు పరీక్షలు కొనసాగనున్నాయి. ఏపీలో 137, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, ఒడిశా రాష్ట్రాల్లో 17 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు.మెగా డీఎస్సీలో 16,347 ఉపాధ్యాయ పోస్టులకు 3,36,305 మంది అభ్యర్థులు 5,77,675 దరఖాస్తులు సమర్పించారు. మధ్యాహ్నం విడతలో 2 గంటలకు అభ్యర్థులను కేంద్రాల్లోకి అనుమచారు. 2.30 నుంచి 5 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. మరోవైపు డీఎస్సీ అభ్యర్థులందరికీ సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. మెగా డీఎస్సీలో భాగంగా తొలిరోజు శుక్రవారం నిర్వహించిన పరీక్షలు ప్రశాంతంగా



ముగిశాయి. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగిన సెషన్-1లో విద్యార్థులు హాజరయ్యారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ నగరంలోని పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలోని పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎలాంటి ఇబ్బందిలేకుండా ప్రశాంత వాతావరణంలో అభ్యర్థులు పరీక్ష రాసేందుకు చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ నెలరోజుల పాటు జరిగే మెగా డీఎస్సీ పరీక్షలు రాసేందుకు నగరంలో దాదాపు 30 వేల మందికి ఏర్పాట్లు చేశామని, జిల్లా పరిధిలోని పది పరీక్షా కేంద్రాలకు ప్రత్యేకంగా అధికారులను నియమించామని వెల్లడించారు. తాగునీటి సౌకర్యం, వైద్య శిబిరం, నీడ సౌకర్యం వంటివాటిని ఏర్పాటు- చేసినట్లు తెలిపారు. కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ) కావడంతో సాంకేతికంగా ఎలాంటి ఇబ్బందులు తెలెత్తకుండా ప్రత్యేక బృందాలతో డెస్క్‌టాప్, పవర్ బ్యాకప్ వంటివాటిని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా పోలీసు శాఖ భాగస్వామ్యంతో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు- చేశామని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలుకు చర్యలు తీసుకున్నామన్నారు. ట్రాఫిక్ సమస్యలు ఎదురుకాకుండా ప్రణాళిక ప్రకారం చర్యలుతీసుకోవడం జరిగిందని.. తిరువూరు, మైలవరం వంటి ప్రాంతాలకు ప్రత్యేకంగా బస్సులు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

## కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు





**కోదాడ జూన్ 6 (సాక్ష్యం)** స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు జరిగినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి గాంధీ గారు తెలిపారు. స్టార్ టెక్ కంపెనీ, హైదరాబాద్ వారు ఈ రోజు నిర్వహించిన 06.06.2025 న ప్రాంగణ ఎంపికలో 17 మంది సెలెక్ట్ అయ్యారని తెలిపారు. సెలెక్ట్ అయిన వారికి వార్షిక వేతనం 3.0 లక్షలు ఉ ంటుందని కంపెనీ హెచ్.ఆర్ వినయ్ మరియు విద్య సాగర్ గారు తెలిపారు. ప్రాంగణ ఎంపికలకు సెలెక్ట్ అయిన విద్యార్థులను కళాశాల చైర్మన్ డాక్టర్ నీలా సత్యనారాయణ గారు అభినందించడం జరిగింది. ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ నాగార్జున రావు గారు సెలెక్ట్ అయిన విద్యార్థులను అభినందించారు. ఈ ప్రాంగణ ఎంపికలకు సెలెక్ట్ కావడానికి కృషి చేసిన ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ మహమ్మద్ ఏజాజ్, రమేష్, నరేష్ రెడ్డి అధ్యాపక మిత్రులను అభినందించడం జరిగింది.

## భూ భారతితోనే భూ సమస్యలు శాశ్వత పరిష్కారం

### తాసిల్దారు వజిద్ అలీ







**కోదాడ జూన్ 6 (సాక్ష్యం)** భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూ భారతీ రెవిన్యూ సదస్సు లని కోదాడ తాసిల్దార్ వజిద్ అలీ అన్నారు. గురువారం కోదాడ మండలం ఎర్రవరం రామలక్ష్మి పురం భీక్యా తండా లో భూ భారతీ రెవిన్యూ సదస్సు ప్రారంభించి మాట్లాడారు. రైతులు తమ సమస్యల దరఖాస్తులను సదస్సుల్లో అందజేయాలన్నారు. దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. తహసిల్దార్ వాజీద్ అలీ, ఆర్ఐలు రాజేష్, జగదీష్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మాజీ సర్పంచ్ వీరేపల్లి వెంకట సుబ్బారావు, ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బాషబోయిన భాస్కర్, పీఏసీఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ కొప్పుల సుభాష్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు లతీఫ్, వెంకటేశ్వర్లు, సుదర్శన్, నాగేంద్రబాబు, మధు పాల్గొన్నారు.

## ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన శ్రీరామ్ శివకుమార్

**సికింద్రాబాద్, సాక్ష్యం జూన్ 6...**ఆలేరు నియోజకవర్గం శాసనసభ్యుడు, ప్రభుత్వ చీఫ్ విప్ బిర్లా ఐలయ్య ను హైదరాబాద్ జిల్లా ప్రచార కమిటీ కోఆర్డినేటర్ శ్రీరామ్ శివకుమార్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



## గ్రామాల్లో బడిబాట ర్యాలీలు





**కోదాడ జూన్ 6 (సాక్ష్యం)** కోదాడ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల యందు శుక్రవారం నాడు బడిబాట ర్యాలీ కార్యక్రమం ప్రారంభించారు. పాఠశాలలో ఉన్నటువంటి సౌకర్యాలు కల్పిస్తున్న వసతులు ప్రత్యేక దృష్టి పెడుతున్న అంశాల గురించి తెలియజేస్తూ కరపత్రం ఫ్లెక్సీలతో బడిబాట ర్యాలీ కార్యక్రమం ప్రారంభించారు. కోదాడ మండల విద్యాధికారి, పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఎండి సలీం షరీఫ్ పాల్గొని మాట్లాడినారు. చెరువు కట్ట బజారు ముస్లిం బజార్లో ఇంటింటికి తిరిగి తల్లిదండ్రులకు వివరించి, పిల్లల నమోదు కార్యక్రమాన్ని చేపట్టినారు. పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి మార్కండేయ, ఈ. శ్రీనివాసరెడ్డి, కె. రామకృష్ణ, బి. కనకమ్మ, కె. పాండురంగ చారి, ఎస్ కె. ఖాజామియా, ఎం. జానకిరామ్, కె. రవి, అశోక్ గౌడ్ పాల్గొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఆయా పాఠశాలల ఆధ్వర్యంలో బడిబాట ర్యాలీలు నిర్వహించారు.

## పేకాట ఆడుతున్న పలువురి అరెస్ట్

**ఆర్మూర్ సాక్ష్యం న్యూస్ :** ఆలూరు మండల కేంద్రంలో పేకాట ఆడుతున్నారన్న పక్క సమాచారం మేరకు దాడి చేసి పేకాట ఆడుతున్న పలువురిని అరెస్టుచేసినట్లుశుక్రవారంఆర్మూర్ ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్ తెలిపారు.ఆలూరు గ్రామంలో మూడు ముక్కలాట ఆడుతున్నారని వచ్చిన సమాచారం మేరకు సాయంత్రం మూడుగంటలకు వెళ్లి మూడు ముక్కల పేకాట ఆడుతున్న అబ్దుల్ కరీం, బంజే ప్రవీణ్, చామంతి నరసయ్య, నీలం రంజిత్, దోర నారాయణ, సున్నపు లింగం అను ఏడుగురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి పదివేల ఎనిమిది వందల ముప్పై రూపాయలు నగదు, ఐదు సెల్ ఫోన్లు,మూడు మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుగుతున్నట్లు ఆయన తెలిపారు.

## భారత దేశ యువతా మేల్కొను, ఆలోచించు

– యంయస్ విద్యా సంస్థల సీఈఓ, రచయితల సంఘం కోదాడ కోశాధికారి సేకు శ్రీనివాస రావు



**కోదాడ జూన్ 6( సాక్ష్యం)** భారత దేశ యువతా మేల్కొను, ఆలోచించు అని యం యస్ విద్యా సంస్థల సీఈఓ, రచయితల సంఘం కోదాడ కోశాధికారి సేకు శ్రీనివాస రావు అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఇది ఖాళీ కడుపు తొక్కిసలాట కాదు. కడుపు నిండిన తొక్కిసలాట. ఆఫ్రికా లాంటి పేద దేశాలు, పాలస్థీనా లాంటి యుద్ధదేశంలో ఆకలి కోసం తోక్కిసలాట, చావులు విన్నాం. కానీ మన భారతదేశంలో ఆటల చావులు వింటున్నాము.గెలుపును స్ఫూర్తిగా తీసుకోవాలి.కానీ 20 సంవత్సరాల లోపు పిల్లల ప్రాణాలు పోగొట్టు కోవాలా అని ప్రశ్నించారు. చిత్ర విచిత్రమైన భారత చావులు, క్రికెట్ స్టేడియం దగ్గర చావులు, సినిమా హాల్ దగ్గర చావులు, నదుల దగ్గర చావులు, టిక్ టాక్ చావులు, రోడ్లపై విన్యాసాల చావులు, ఇలా చెప్పుకుంటూ పోతే మరి ఎన్నో చావులు.ఏమి చేస్తున్నాం మనం. ఎటు పోతున్నాం అని ఆవేదన వ్యక్తం చేశారు. వాళ్ళు ఏమైన దేశాన్ని కాపాడిన సైనికులా? ప్రపంచాన్ని జయించిన విశ్వవిజేతలా?నోబెల్ ప్రైజ్, ఆస్కార్ గ్రహీతలా?మన మీద, మనం గెలిస్తే సంబరాలా అన్నారు. మనం మారనంత వరకు మన దేశం మారదు.మన పాలకులు మారరు. మన బ్రతుకులు మారవు. యువతా మేల్కొనండి, ఆలోచించండని హితవు పలికారు.

## ఉస్మానియా యూనివర్సిటీ ఆవరణలో ఘనంగా భూక్య జాన్సన్ నాయక్ జన్మదిన వేడుకలు





**సికింద్రాబాద్, సాక్ష్యం జూన్ 6...**నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి భూక్య జాన్సన్ నాయక్ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి శ్రీను నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. జన్మదిన సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి నాయకులు ఆర్ట్స్ కళాశాల ఆవరణలో మొక్కలు నాటి, కేక్ కట్ చేయడం తో పాటు ఉద్యోగాలకు ప్రిపేరవుతున్న విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి శ్రీను నాయక్ మాట్లాడుతూ భూక్య జాన్సన్ నాయక్ ఖానాపూర్ నియోజకవర్గ ప్రజల కోసం అహర్నిశలు పనిచేస్తున్నారని టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సలహా మేరకు విదేశాలలో చిక్కుకున్న బాధితులను తన సొంత ఖర్చులతో స్వరాష్ట్రానికి తీసుకొచ్చారని అదేవిధంగా భూక్య జాన్సన్ నాయక్ గత ఎన్నికల్లో ఓటమి పాలైన నియోజకవర్గ ప్రజల సంక్షేమమే తన ధ్యేయమని నియోజకవర్గంలో ఎ సమస్య ఉన్న పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నారని కొనియాడారు.ఈ జన్మదినం వేడుకలలో ఉ స్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకులు కృష్ణ నాయక్, అమూల్ నాయక్, అనిల్ నాయక్, రాజేందర్ నాయక్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు

– డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి



**సికింద్రాబాద్, సాక్ష్యం జూన్ 6....** బక్రీద్ సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులకు గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ త్యాగానికి ప్రతీకగా జరుపుకునే పండుగ బక్రీద్ అన్నారు. త్యాగం, సహనం ఈ పండుగ ఇచ్చే సందేశాలు. అచంచలమైన దైవ భక్తి,త్యాగ నిరతికి బక్రీద్ పండుగ అద్దం పడుతుందన్నారు. అల్లా అనుగ్రహం, మహ్మద్ ప్రవక్త ఆశీస్సులు తెలంగాణ ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని డిప్యూటీ మేయర్ అభిలాషించారు.

## అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

– అంగన్వాడీ టీచర్ ముదిరెడ్డి శ్రీలత



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 6 (సాక్ష్యం న్యూస్)** అంగన్వాడీ కేంద్రాలను గర్భిణులు బాలింతలు చిన్నారులతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అంగన్వాడీ టీచర్ ముదిరెడ్డి శ్రీలత అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని ఓసీ అంగన్వాడీ సెంటర్లో బాలనాగు ఉపేందర్, శ్రామణిల కుమార్తె భవ్యశ్రీ అన్నప్రాసన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీలత మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రానికి తమ ప్రీ స్కూల్ పిల్లలను పంపించాలన్నారు. కేంద్రం ద్వారా అందించే పౌష్టికాహారాన్ని తీసుకోవాలని తెలిపారు. అంగన్వాడీలో ఇచ్చే బలవర్ధక ఆహారంతో చిన్నారులు త్వరితగతిన ఎదుగుతారని తెలిపారు. ఆరు నెలలు నిండిన ప్రతి చిన్నారికి అంగన్వాడీ కేంద్రంలో బాలామృతం ఇస్తామన్నారు. బరువు, ఎత్తు తక్కువ ఉన్న పిల్లలను గుర్తించి వారికి బాలమృతం ప్లస్ ఇస్తున్నామన్నారు. పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందన్నారు. పోషక విలువలు కూడిన పాలు, గుడ్లు, ఆకుకూరలు, పప్పు, చిరుధాన్యాలు తదితర ఆహార పదార్థాలను తీసుకోవడం ద్వారా రక్త హీనత, తదితర సమస్యలు తలెత్తకుండా ఆరోగ్యం జీవించడంతో పాటు ఉల్లాసంగా ఉండవచ్చన్నారు. ప్రభుత్వం చిన్నారుల సంక్షేమం అంగన్వాడీ కేంద్రాలను అభివృద్ధి చేసి చిన్నారులకు మంచి విద్యను అందించేందుకు కృషి చేస్తుందన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం అందిస్తూ నాణ్యమైన విద్యను అందిస్తామన్నారు. మీ పిల్లలను అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలని తల్లిదండ్రులను ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో శివమణికంఠ,ఆయా, గర్భిణులు,బాలింతలు, చిన్నారులు,తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ సిబ్బందికి, మెప్మా సిబ్బందికి ఉచిత వైద్య శిబిరం

– మరిపెడ వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 6 (సాక్ష్యం న్యూస్)** మహబూబాబాద్ జిల్లా మరిపెడప్రాథమిక కేంద్రం ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలో 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా మరిపెడ మున్సిపాలిటీ కార్యాలయం లో మున్సిపాలిటీ సిబ్బందికి, మెప్మా సిబ్బందికి ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం విలేకరుల సమావేశంలో డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ ఈ శిబిరం లో ముఖ్యం గా బిపి, షుగర్, హీమోగ్లోబిన్ శాతం , రొమ్ము, గర్భశాయ కాన్సర్ స్క్రీనింగ్ చేయడం జరిగింది. కాన్సర్ లక్షణాలు ఏమైనా ఉంటే తదుపరి పరీక్షల నిమిత్తం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో జిల్లా ఆసుపత్రి లో చేయడం జరుగుతుందని డాక్టర్ రవి తెలిపారు. ఈ కార్యక్రమం లో పల్లె దావఖన సిబ్బంది డాక్టర్ స్వామి, సాయి శ్రీ, సిరి, సరిత,, ఏ ఎన్ ఎం ఎస్, నర్సబాయి, నాగమణి, హెల్త్ అసిస్టెంట్ వీరన్న, ఆశ ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



## సమగ్ర వ్యవసాయ విధానం ద్వారా అధిక లాభాలు

– జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**నర్సంపేట జూన్ 6 (సాక్ష్యం న్యూస్ ) :** కృషి విజ్ఞాన కేంద్రం మామునూర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ యాత్ర కార్యక్రమాన్ని చెన్నారావు పేట మండలం అమీన్‌బాద్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథిగా పాల్గొని రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్ జిల్లాలోని నర్సంపేట డివిజన్ రైతులు ఒక నెల వరి పంటను ఆలస్యంగా వేస్తున్నారని, ముందుగా వేయాలని సూచించారు.ముఖ్యంగా నీటి వనరులు అందుబాటులో ఉన్న ప్రాంతాల్లో వరిని తొందరగా విత్తడం వలన అధిక దిగుబడి సాధించవచ్చని, తెగుళ్ల మరియు చీడ పీడలప్రభావం తగ్గించవచ్చని అలాగే ముందుగా వరి కోయవచ్చని వివరించారు. అలాగే, సేంద్రీయ వ్యవసాయ పద్ధతులు వాడాలని అలాగే రసాయన ఎరువులు మరియు పురుగుమందుల వినియోగాన్ని తగ్గించాలన్న సూచనలు చేశారు.రైతులు వ్యవసాయంతో పాటు పశుపోషణ,చేపల పెంపకం వంటి అనుబంధ రంగాలను కూడా చేయాలని, సమగ్ర వ్యవసాయ విధానం ను అనుసరించాల్సిన అవసరాన్ని జిల్లా కలెక్టర్ వివరించారు. రైతుల ఆదాయాన్ని పెంచడమే కాక, వ్యవసాయాన్ని స్థిరీకరిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఈ ప్రాంతంలో 1.8 లక్షల క్వింటాళ్ల వరి ధాన్యం సేకరించబడినదని విషయాన్ని వారు మరోసారి గుర్తు చేశారు. అదేవిధంగా, చిన్న తరహా వ్యవసాయ యంత్రాల వాడకం ద్వారా పెట్టుబడి తగ్గించి దిగుబడి పెంచుకోవచ్చని వివరించారు. రైతు ముంగిట్లో శాస్త్ర వేత్తలు అనే కార్యక్రమం లో మరియు వికాసిత్ కృషి సంకల్ప అభియాన్ లోని శాస్త్రవేత్తల సలహాలను క్రమం తప్పకుండా పాటించడం ద్వారా అధిక దిగుబడిని సాధించవచ్చని రైతులకు సూచించారు. వికాషిత్ కృషి సంకల్ప్ జిల్లా నోడల్ ఆఫీసర్ డా. రాజన్న ప్రోగ్రాం కోఆర్డినేటర్, కేవికే మాట్లాడుతూ ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యాలు, కార్యాచరణ అంశాలు గురించి రైతులకు వివరించారు. కార్యక్రమం ద్వారా రైతులలో శాస్త్రీయ అవగాహన పెంపొందించి, మెరుగైన వ్యవసాయ పద్ధతులు అమలు చేయడం లక్ష్యమని చెప్పారు. అలాగే డా. తమ్మీ రాజు పశు పోషణ, టీకాలు మరియు పరి శుభ్రమైన పాల ఉత్పత్తి గురించి వివరించారు. జిల్లా వ్యవసాయ అధికారిని అనురాధ ఖరీఫ్ సీజన్లో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులు, పచ్చి రొట్ట పంటలను సాగు చేయడం నేలలో భూసారం పెరుగుతుందని మరియు అధిక దిగుబడి రకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖజాయింట్ డైరెక్టర్, డా. బాలకృష్ణ , మాట్లాడుతూ నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ క్రింద ఎవరైనా లోన్ తీసుకొని పశువుల పెంపకం చేపట్టాలి అని తెలిపారు. దామోదర్ రెడ్డి , నర్సంపేట, శాస్త్రవేత్తలు డా. రాజు మరియు శతీష్ చంద్ర , స్థానిక మండల రెవిన్యూ అధికారి ఫణికుమార్ , మండల వ్యవసాయ అధికారి గోపాల్ రెడ్డి గార్లతో పాటు రైతులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు. భూభారతి రెవెన్యూ సదస్సుల పరిశీలించిన కలెక్టర్ అనంతరం చెన్నారావుపేట మండలం అమినాబాద్ లో కొనసాగుతున్న భూభారతి రెవెన్యూ సదస్సును కలెక్టర్ సందర్శించి రైతులు అందించిన దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. రైతులకు సులభతరమైన విస్తృత సేవలు అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలనీ తెలిపారు. స్వీకరించిన దరఖాస్తులను రికార్డులతో సరి చూసి క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే దిశగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు. ఈ నెల 20 వరకు జిల్లాలో వర్ధన్నపేట మినహా అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. ధరఖాస్తు కోసం వచ్చే వారికి కేంద్రంలో ఏర్పాట్లు చేసిన హెల్ప్ డెస్క్ ద్వారా వారికి సహాయ సహకారాలు అందించాలని అన్నారు. రెండు బృందాలుగా రెవెన్యూ సిబ్బందిని నియమించి క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమాల్లో తహసీల్దార్ ఫణి కుమార్, నాయబ్ తహసీల్దార్, రెవెన్యూ సిబ్బంది రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పాలనలో దేశాభివృద్ధి

– మరిపెడమండల అధ్యక్షుడు కట్టోజు గంగాధర్



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 6 (సాక్ష్యం న్యూస్)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం లో భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పాలనలో దేశాభివృద్ధి అయిందని మరిపెడమండల అధ్యక్షుడుకట్టోజు గంగాధర్ అన్నారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో పరిశుభ్రత మరుగుదొడ్లు నిర్మాణం రైతన్న కు వ్యవసాయ అభివృద్ధి రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర ఫసల్ బీమా యోజన పేద మధ్యతరగతి మహిళలకు ఉచిత గ్యాస్ పథకం , శత్రు దేశం పాకిస్థాన్ పైఉగ్రవాదులపై జరిగిన సర్జికల్ స్ట్రైక్, ఆపరేషన్ సింధూర్ విజయవంతం చేయడంలో మోడీ అకుంఠిత దీక్ష దేశం ఎంతటి సాంకేతిక నైపుణ్యంతో శత్రుదేశాలను మట్టి కల్పించగలము ప్రపంచ దేశాలకు చాటి చెప్పినటువంటి మహాత్ములు నరేంద్ర మోడీభారతదేశం హర్షిస్తూ మరిపెడ మండల సమావేశంలో ధన్యవాదములు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానం చేసి ఆమోదించడం జరిగింది. ప్రస్తుత స్థానిక సమస్యలను పరిష్కారించాలని తీర్మానించడం జరిగింది. కార్యక్రమం జ్యోతి ప్రజ్వలన, వందే మాతరం గీతం తో ప్రారంభమై వందన సమర్పణ, జాతీయ గీతం తో సమావేశాన్ని ముగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గెస్ట్ తాడ పూర్ణచంధర్ రెడ్డి, గిరిజన మోర్చ మండల అధ్యక్షులు జరుపుల సురేష్, ఎస్సీ మోర్చ మండల అధ్యక్షులు తప్పట్ల రాములు, మండల నాయకులు గుగులోతు శ్రీనివాస్, మండల జనరల్ సెక్రటరీ బానోతు సాయి కుమార్, మండల నాయకులు హుస్సేన్ సురేష్, బిజెపికార్యకర్తలు పాల్గొన్నారు.

## స్నేహ సొసైటీ ఆధ్వర్యంలో దివ్యాంగుల బడిబాట




**ఆర్మూర్, సాక్ష్యం న్యూస్ జూన్ 06** ఆర్మూర్ పట్టణంలో వ్యవసాయం మార్కెట్ కమిటీ ఆవరణలో స్నేహ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన దివ్యాంగుల బడిబాట శిబిరానికి మంచి స్పందన వచ్చిందని స్నేహ సొసైటీ కార్యదర్శి డాక్టర్ సిద్దయ్య తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆర్మూర్ ప్రాంతంలోని దివ్యాంగుల ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారని తెలిపారు. మానసిక వికలాంగుల అందుల ప్రత్యేక అవసరాల గుర్తింపు శిబిరాన్ని శుక్రవారం ఆరవ తేదీన వ్యవసాయ మార్కెట్ కమిటీ బస్టాండ్ ఎదురుగా ఆర్మూర్ లో నిర్వహించారు. ఆర్మూర్ నియోజకవర్గ ప్రాంతాల దివ్యాంగులు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నందుకు సంతోషంగా ఉందన్నారు. 18 సంవత్సరాల లోపు మానసిక వికలాంగులు, అంతత్వం ఉన్న పిల్లలు మాత్రం హాజరు అయ్యారని అన్నారు. బుద్ధి వికాసం చెందిన మానసిక వికలాంగులు, చదువులో వెనుకబడి ఉండటం చదివిన వెంటనే మర్చిపోవడం జ్ఞాపక శక్తి తక్కువ ఉండడం అడిగిన ప్రశ్నలకు వెంటనే సమాధానం చెప్పకపోవడం డౌన్ సింద్రోమ్, ఆటిజం,ఏ డి హెచ్ డి తో బాధపడుతున్న వారు. పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ భార్గవి, సూపర్వైజర్లు అంగన్వాడి టీచర్లు దివ్యాంగుల తల్లిదండ్రులు స్నేహ సొసైటీ బ్లైండ్ ఉపాధ్యాయులుపరమేశ్వరి, శారద, సౌందర్య, పద్మ,రవి, మౌనిక, వీణ, ఐసిడిఎస్ పాల్గొన్నారు.

## సైబర్ క్రైం నిందితుడు అరెస్టు



**నిజామాబాద్ క్రైం, సాక్ష్యం న్యూస్ జూన్ :** నిజామాబాద్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ పోలీసు సిబ్బంది ఒక్కరి ని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచడం జరిగింది. పాండురంగ్ సుభాష్ మహాపంకర్ ఏ సాగర్ వయస్సు: 30 సంవత్సరాలు, కాజూపడ బొరువల్లి ఈస్ట్ ముంబాయి మహారాష్ట్ర కు చెందిన వ్యక్తిని సైబర్ క్రైం పోలీసులు అరెస్టు చేసారు. ఇన్వెస్ట్మెంట్ పేరు మీద మోసం చేయడం ఇతనిపని. కంప్లైంటు ఐన శ్రావణ కుమార్ ను ఇన్వెస్ట్మెంట్ పేరుతో 31,36,900 /- లకు మోసపోయి సదరు మోసగాడు మహారాష్ట్రలో ఉంటూ తన యొక్క బ్యాంకు ఎకౌంటు ను ఉపయోగించి ఫిరాయాధి దారుడిని మోసం చేయడం జరిగింది. సదరు మూసాగాడిపై దేశ వ్యాప్తంగా 38 కేసులు నమోదు అయ్యాయి. మహారాష్ట్రలో ఉంటున్నాడని విషయం తెలిసి ఇన్స్పెక్టర్ ముఖిద్ పాషా సిబ్బంది సురేష్, నాగభూషణం, ప్రవీణ్, నరేష్ లు ఈ నెల ఒకటో తారీకు నాడు మా రాష్ట్ర వెళ్లారు నిన్న అనగా తేదీ 5-6-2025 న మహారాష్ట్రలో సదరు మోసగాడిని అరెస్టు చేసి అక్కడ సంబంధించిన కోర్టులో హాజరు పరిచి ఈరోజు రిమాండ్ నిమిత్తం మన ఇక్కడికి తీసుకొచ్చి ఇక్కడి కోర్టు లో హాజరు పరచగా 14 రోజులు జ్యూ డీషియల్ రిమాండ్ విధించి నిజామాబాద్ జైల్ కు పంపారు.

## నాన్ బెయిల్ నేరస్తుడు అరెస్ట్

**నిజామాబాద్ క్రైం, సాక్ష్యం న్యూస్ జూన్ :** 24 కేసులలో నాన్ బెయిల్ వారెంట్ ఇష్యూ అయిన నేరస్థుని నిజామాబాదు సి.సి.ఎస్ పోలీసులు పట్టుకున్నారు. కామారెడ్డి జిల్లాలో గత కొన్ని సంవత్సరాలుగా నేరాలకు పాల్పడుతూ పోలీసులకు చిక్కకుండా తిరుగుతున్న బబ్లు బాలాజీ గైక్వాడ్ అలియాస్ ధన్ల బాబు ( 47) ఖానాపూర్, గ్రామము, దేగ్లూర్ తాలూకా, నాందేడ్ జిల్లాకు సంబంధించిన ఇతను నాన్ బెయిల్ వారెంట్స్ ఇష్యూ అయినా కానీ ఇప్పటికీ పోలీసులకు చిక్కకుండా నేరాలు చేస్తూ తిరుగుతున్నారు. ఇతని కోసం పోలీసులు గత కొన్ని సంవత్సరాలుగా ఎంత గాలించినా చిక్కడం లేదు. ఇతనిపై ఇప్పటి వరకు 24 వారెంట్లు ఇష్యూ కావడం జరిగింది. ఈ నేరస్తుడు నిజామాబాద్ పరిసర ప్రాంతాలలో నేరాలు చేయడానికి తిరుగుతున్నట్లు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, సమాచారం రాగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు నిజామాబాదు సి.సి.ఎస్ పోలీసులు చాకచక్యముగా పట్టుకొని కామారెడ్డి పోలీసు వారికి అప్పగించారు. నేరస్తుని పట్టుకోవడంలో నిజామాబాద్ సిసిఎస్ ఏసిపి కె. నాగేంద్ర చారి , సిసిఎస్ సీ.ఐ సురేష్, సిసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.




## ఫోన్ దొంగిలించబడితే సంబంధిత పోలీస్టేషన్‌లో పిర్యాదు చెయ్యండి

– నరసింహులపేట ఎస్ఐ సురేష్

**సాక్ష్యం న్యూస్ జూన్ 06 దంతాలపల్లి ప్రతినిధి** కొన్ని రోజుల నుండి వివిధ రూపాల్లో పోగొట్టుకున్న సుమారు 40వేల రూపాయల విలువ గల 2 ఫోన్ల ను గుర్తించి రికవరీ చేసి సంబంధిత మొబైల్ ఫోన్ల యజమానులకు (భాదితులకు) అందజేయడం జరిగిందని ఎస్ఐ సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ సురేష్ మాట్లాడుతూ.. ప్రస్తుత రోజుల్లో మొబైల్ ఫోన్ ప్రతి ఒక్కరికీ నిత్యవసరమైనది, దీనిని కమ్యూనికేషన్ కోసం, ఆన్లైన్ విద్య కోసం వినియోగిస్తున్నాం, మన యొక్క విలువైన సమాచారం బ్యాంక్ అకౌంట్స్, పాస్ వర్డ్స్, సోషల్ మీడియా అకౌంట్స్, వ్యక్తిగత ఫోటోలు మొదలైన వంటివి ఫోన్ లో నిక్షిప్తం చేసుకుంటున్నాము అలాంటి మొబైల్ చోరికి గురైనా, పోగొట్టుకున్నా అందులో ఉన్న సమాచారం పోతుంది. నేరగాళ్లు మొబైల్ దొంగిలించి, వీక్ పాస్ వర్డ్స్ లను బ్రేక్ చేసి ఫోన్ పే, గూగుల్ పే తదితర మధ్యమాల ద్వారా డబ్బులు కాజేస్తున్నారన్నారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తులు కేవలం మొబైల్ ఫోన్ మాత్రమే కాకుండా తమ వ్యక్తిగత సమాచారంతో సహ డబ్బులను కూడా కోల్పోవడం జరుగుతుందన్నారు. సెల్ ఫోన్ దొంగతనాల నుండి విముక్తి కల్పించడానికై డి.ఓ.టి (డిపార్ట్మెంట్ ఆఫ్ టెలీ-కమ్యూనికేషన్) సి.ఈ.ఐ.ఆర్



పోర్టల్ ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, ఈ పోర్టల్ ద్వారా మంచి ఫలితాలు రాబట్టడం జరుగుతుందని ఎస్ఐ వివరించారు. ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే సిఈఐఆర్ పోర్టల్ https://www.ceir.gov.in నందు నమోదు చేసుకోవాలి, మొబైల్ ను బ్లాక్ చేసి, మీ సేవా ద్వారా ధరఖాస్తు సంభందిత పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రజలు, వినియోగదారులు ఎవరైనా సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్ లను కొనుగోలు చేసినట్లైతే అట్టి షాప్ యజమాని నుండి రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. సెల్ ఫోన్ దొంగలు దొంగిలించిన ఫోన్ లను మొబైల్ షాప్ లలో అమ్ముతున్నారని, తక్కువ ధరకు వస్తుందని దొంగిలించబడిన ఫోన్ అని తెలియక కొనుగోలు చేసి అమాయక ప్రజలు మోసాలకు గురి అవుతున్నారని అన్నారు. ఎవరైన దొంగిలించబడిన ఫోన్ అని తెలిసి కూడా కొనుగోలు చేసినట్లైతే అట్టి వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ మొబైల్స్ రికవరీ చేయడం కోసం పోలీసు శాఖ కృత నిచ్చయంతో పని చేసినారు, ఒక్కో ఫోన్ రికవరీ కోసం చాలా కృషి చేశారు, ప్రజల కోసం పోలీసు ఎప్పుడు అందుబాటులో అంటారు, సమస్యలు వస్తె పోలీసు సేవలు వినియోగించుకోవాలి, పోలీసులు మనకోసం అన్నారు అని భావన ప్రతి ఒక్కరిలో ఉండాలి అన్నారు.పోయిన మొబైల్ ఫోన్లు మళ్లీ దొరకదనుకున్న బాధితులు పోలీస్ టెక్నాలజీ ఉపయోగించి ఫోన్ రికవరీ చేసి అందించినందుకు సంభందిత బాధితులు ఎస్ఐ సురేష్ మరియు పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## నవోదయ విద్యాలయం తరగతులకు ఆటంకాలు ఉండొద్దు

– మరమ్మతు పనులను శరవేగంగా పూర్తి చేయాలి

– అధికారులను ఆదేశించిన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు – క్షేత్రస్థాయిలో పనుల పరిశీలన




**నిజామాబాద్ కలెక్టరేట్, సాక్ష్యం న్యూస్ జూన్ 06** నిజామాబాద్ జిల్లాకు నూతనంగా మంజూరైన జవహర్ నవోదయ విద్యాలయంలో ఈ ఏడాది నుండే తరగతులను నిర్వహించనున్న దృష్ట్యా మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని నాగారంలో గల ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణ సంస్థ (డైట్) కళాశాల ఆవరణలోని భవన సముదాయాలలో తాత్కాలికంగా జవహర్ నవోదయ విద్యాలయాన్ని నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం డైట్ కాలేజీని సందర్శించి, తరగతుల నిర్వహణకు అనువైన పరిస్థితులు, అందుబాటులో ఉన్న వసతులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రస్తుత విద్య సంవత్సరంలో జవహర్ నవోదయలో ఆరవ తరగతిలో ప్రవేశాలు చేపట్టి తరగతులను నిర్వహించడం జరుగుతుందని, రెండు సెక్షన్లలో 80 మంది విద్యార్థిని, విద్యార్థులు ప్రవేశం పొందుతారని కలెక్టర్ అన్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థులతో పాటు అధ్యాపకులు, సిబ్బందికి తగిన వసతి, బోధనా తరగతుల నిర్వహణ వంటి వాటికి ఇబ్బందులు లేకుండా అవసరమైన సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని ఇంజినీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. తరగతి గదులు, డార్మెటరీ, డైనింగ్ హాల్, లైబ్రరీ, బాలబాలికలకు వేర్వేరుగా హాస్టల్ భవనాలు, స్టాఫ్ క్వార్టర్స్ కోసం ఎంపిక చేసిన గదులను కలెక్టర్ పరిశీలించారు. తాత్కాలిక భవనాలలో కొనసాగుతున్న మరమ్మతు పనులను శరవేగంగా జరిపించాలని, నూతన విద్యా సంవత్సరం తరగతులు ప్రారంభం అయ్యే నాటికి, ఈ నెల 12వ తేదీ లోపు పనులను పూర్తి చేయించాలని సూచించారు. లీకేజీలు లేకుండా మరమ్మతు పనులను నాణ్యతతో జరిపించాలని, చెత్తాచెదారం, నిరుపయోగంగా ఉన్న వస్తువులను తొలగించి భవన సముదాయాలను పరిశుభ్రం చేయించాలని అన్నారు. శాశ్వత భవనం అందుబాటులోకి వచ్చే వరకు జవహర్ నవోదయ విద్యాలయం డైట్ కళాశాల ప్రాంగణంలోని భవన సముదాయాల్లోనే కొనసాగనున్న నేపథ్యంలో, మరమ్మతు పనులు పక్కాగా జరిపించి అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చొరవ చూపాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యా శాఖ అధికారి పి.అశోక్, జవహర్ నవోదయ విద్యాలయం ఇంచార్జ్ ప్రిన్సిపాల్ యోహన్నన్, పంచాయతీరాజ్ ఈ.ఈ శంకర్ తదితరులు ఉన్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలను దివ్యాంగులు పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలి

– జోగులంబా గద్వాల జిల్లా కలెక్టర్ బియం సంతోష్






**గద్వాల డివిజన్‌సాక్ష్యం న్యూస్ జూన్ 06:** జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ సమావేశం హాల్ నందు శుక్రవారం మహిళలు శిశు వయోవృద్ధులు దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వసహకారంతో అలిమ్కో సంస్థ ద్వారా జిల్లాలోని 93 మంది దివ్యాంగులకు 21.27 లక్షలతో 114 పరికరాలను గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో ప్రతి దివ్యాంగులు అభివృద్ధి చెందడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యంమని తెలిపారు. దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం ఎప్పుడూ వినడానికి పరిష్కరించడానికి సిద్ధంగాఉంటుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ మద్దతుతో ఆర్టిఫిషియల్ లింబ్స్ మాన్యుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సహకారంతో జిల్లాలోని గట్టు మండలంలో గత సెప్టెంబర్ 28న నిర్వహించిన ప్రత్యేక శిబిరంలో అర్హులైన దివ్యాంగులను గుర్తించి ఇప్పుడు వారికి అవసరమైన అత్యాధునిక పరికరాలను అందజేస్తున్నట్లు తెలిపారు. దివ్యాంగుల సంక్షేమం కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో పథకాలను అమలు చేస్తున్నాయని అందులో భాగంగా ప్రతి దివ్యాంగుడు %ఖణ×ణ% కార్డ్ పొందడం ద్వారా దేశంలో ఎక్కడైనా ఆయాసదుపాయాలు పొందగలరని తెలిపారు. ప్రభుత్వం ద్వారా రూ.4000 పింఛన్ ఉద్యోగాల్లో 4% రిజర్వేషన్ ఆర్థిక సహాయ సబ్సిడీలు వంటి అనేక పథకాలు అమలులో ఉన్నాయని వివరించారు. త్రైసైకిళ్లు 28, బ్యాటరీతో నడిచే త్రైసైకిళ్లు 35, వీల్ చైర్లు 7, వాకింగ్ స్టిక్స్ 8, క్రచెస్ 4,బీటీఈ డిజిటల్ హెయిరింగ్ ఎయిడ్స్ (జింక్ ఎయిర్ బ్యాటరీస్‌తో) 16, టీఎల్ యం కిట్లు 12,సుగమ్య కేన్ 2 ,స్క్రీన్ రీడర్‌తో కూడిన స్మార్ట్‌ఫోన్‌లు 2 పంపిణీ మొత్తం 114 పరికరాలు చేయడం జరిగిందని తెలిపారు. మీరు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం ఎల్లప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకుంటూ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలాని సూచించారు. గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగుల కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో అలిమ్కో సంస్థ ద్వారా త్రైసైకిళు ,,బ్యాటరీ త్రైసైకిళ్లు,వీల్ చైర్లు, అవసరమైన ఇతర పరికరాలను పంపిణీ చేస్తునట్లు తెలిపారు. దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని తెలిపారు. జిల్లాలో 93 మంది దివ్యాంగులకు పరికరాలను పంపిణీ చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. దివ్యాంగులకు అందించిన పరికరాలను సమర్థవంతంగా ఉపయోగించాలని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు అందించేందుకు ప్రభుత్వంతో కలిసి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మినారాయణ,నర్సింగ రావు,జిల్లా సంక్షేమ అధికారి సునంద,ఆల్మికో ప్రతినిధి సునీత దాస్ తో పాటు అధిక సంఖ్యలో దివ్యంగులు పాల్గొన్నారు.

## కొనుగోలు చేసిన వరి ధాన్యానికి వెంటనే చెల్లింపులు జరిగే విధంగా చర్యలుచేపట్టాలి

– అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ బియం సంతోష్

**గద్వాల డివిజన్‌సాక్ష్యం న్యూస్ జూన్ 06:** జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్‌లో శుక్రవారం వరి ధాన్యం కొనుగోలుపై సంబంధిత అధికారులతో మండలాల వారిగా జిల్లా కలెక్టర్ సంతోష్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూజిల్లాలో 90 శాతం ధాన్యంసేకరించడం జరిగిందని మిగిలిన 10 శాతం ధాన్యాన్ని త్వరితగతిన సేకరణ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గత రబి సీజన్ లో 3 వేల టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయగా ఈసారి ఎన్నడు లేని విధంగా 90 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్నిసేకరించడం జరిగిందని తెలిపారు. గతం కంటే 3 వేల శాతం వరి ధాన్యం అధికంగా సేకరించినట్లు వివరించారు. వర్షాలుకురుస్తున్నప్పటికిని రైతులకు ఇబ్బందికలగకుండా జిల్లాలో వరి ధాన్యం సేకరణ పట్ల అధికారుల కృషి పట్ల కలెక్టర్ సంతృప్తిని వ్యక్తపరిచారు. సేకరించిన వరి ధాన్యానికి వెంటనే చెల్లింపులు జరగేలా ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను వారం రోజుల్లో 100 శాతం పూర్తి చేయాలని అన్నారు. గన్ని బ్యాగుల వినియోగాన్ని పునఃసమీక్షించి వివరాలతో కూడిన నివేదికను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ సీజన్‌లో ఎదురైన సమస్యలుఅవసరమైన కొత్త కొనుగోలుకేంద్రాలపై వివరాలతో కూడిన నివేదికను ఒక వారం లోపు సమర్పించాలని తద్వారా తదుపరి సీజన్‌లోప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవచ్చని సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమన్వయంతో వేగంగాపూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ నర్సింగ రావు పౌరసరఫరాల అధికారి స్వామికుమార్ జిల్లా కోఆపరేటివ్ అధికారి శ్రీనివాసులు ఏపీఎం లు తదితరులు పాల్గొన్నారు.



# రోహిత్ శర్మనే నాకు ఆదర్శం

## యువ క్రికెటర్ శుభ్‌మన్ గిల్

టీమిండియా క్రికెట్‌లో కొత్త అధ్యాయం ప్రారంభమైంది. ఇటీవల టెస్ట్ కెప్టెన్సీ బాధ్యతలు



చేపట్టిన యువ క్రికెటర్ శుభ్‌మన్ గిల్, గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో తన భావాలను బహిరంగంగా పంచుకున్నాడు. ఈ సమావేశంలో గిల్‌తో పాటు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ కూడా పాల్గొన్నారు. ఇంగ్లండ్ పర్యటన నేపథ్యంలో జరిపిన ఈ సమావేశంలో శుభ్‌మన్ కీలక వ్యాఖ్యలు చేశాడు. గిల్మాట్లాడుతూ,రోహిత్ శర్మ తరహాలోనే ఆటగాళ్ల కెప్టెన్‌గా ఉంటానని టీమిండియా నయా సారథి తెలిపాడు. టీమిండియా టెస్ట్ కెప్టెన్సీ సవాల్‌తో కూడుకున్నదని, ఈ ఛాలెంజ్‌ను స్వీకరించేందుకు తాను సిద్దంగా ఉన్నానని చెప్పాడు. కెప్టెన్‌గా ప్రత్యేకమైన శైలిని అనుసరించానని స్పష్టం చేశాడు. ఆటగాళ్లలో భద్రతభావాన్ని కలిగిస్తానన్నాడు. ఇంగ్లండ్ పర్యటన నేపథ్యంలో హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ తో కలిసి శుభ్‌మన్ గిల్ గురువారం మీడియా సమావేశంలో పాల్గొన్నాడు. ఇంగ్లండ్ పర్యటనను ఉద్దేశించి ఆసక్తికర విషయాలను పంచుకున్నాడు. గిల్ మాట్లాడుతూ,వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా బుమ్రా అన్ని మ్యాచ్‌లకు అందుబాటులో లేకపోతే అతని స్థానాన్ని భర్తీ చేయగల ఆటగాళ్లు జట్టులో ఉన్నారని గిల్ తెలిపాడు. 'భారత జట్టులో నాణ్యమైన పేసర్లు ఉన్నారు. మా పేస్ విభాగం బలంగా ఉంది. మా పేసర్లు ఎలాంటి స్థితిలోనైనా రాణించి జట్టును గెలిపించగలరు.కెప్టెన్‌గా నేను ప్రత్యేకమైన శైలిని అనుసరించను. రోహిత్ శర్మ తరహాలోనే ఆటగాళ్లకు అండగా ఉంటూ వారితో సత్సంబంధాలు పెంచుకుంటా. వారితో మాట్లాడుతూ భద్రతాభావాన్ని కలిగిస్తా. వాళ్లతో వాళ్ల బలాలు, బలహీనతల గురించి చర్చిస్తా.ఓ సారథిగా ఇది చాలా ముఖ్యం. భద్రతా భావం కలిగినప్పుడే ఆటగాళ్లు నూరు శాతం కష్టపడతారు.ఇంగ్లండ్ పర్యటనలో బ్యాటర్‌గా జట్టును ముందుండి నడిపించాలని భావిస్తున్నా. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ సుదీర్ఘ కాలం భారత జట్టుకు ఆడి ఎన్నో విజయాలు అందించారు. వారి స్థానాలను భర్తీ చేయడం చాలా కష్టం.అని శుభ్‌మన్ గిల్ చెప్పుకొచ్చాడు. జూన్ 20 నుంచి టీమిండియా ఇంగ్లండ్ పర్యటన ప్రారంభం కానుంది. లీడ్స్ వేదికగా జరిగే తొలి టెస్ట్‌తో ఐదు టెస్ట్‌ల సిరీస్ మొదలవ్వనుంది. ఈ సిరీస్‌తోనే డబ్ల్యూటీసీ 2027 ఎడిషన్ కు తెరలేవనుంది. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ లేకుండా టీమిండియా ఇంగ్లండ్‌లో పర్యటించనుంది. దాంతో ఈ సిరీస్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

## రిటైర్మెంట్‌తో మా నాన్న నిరాశపడ్డాడు

### టీమ్ఇండియా స్టార్ ప్లేయర్ రోహిత్ శర్మ

టీమ్ఇండియా స్టార్ ప్లేయర్ రోహిత్ శర్మ సడెన్‌గా టెస్టు క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించడం క్రీడా ప్రపంచాన్ని ఆశ్చర్యానికి గురి చేసింది. రోహిత్ టెస్టులకు గుడ్ బై చెప్పడం తన ఫ్యాన్స్‌కు అస్సలు నచ్చలేదు. అయితే ఈ నిర్ణయం అభిమానులనే కాదు, హిట్‌మ్యాన్ తండ్రిని కూడా బాధ పెట్టింది. తన తండ్రికి వన్డే, టీ20 ఫార్మాట్ కంటే టెస్టు క్రికెటే ఎంతో ఆసక్తి అంట. ఈ విషయాన్ని రోహిత్ తాజాగా చెప్పాడు. అందుకే ఈ రిటైర్మెంట్‌తో తన తండ్రి నిరాశ పడినట్లు తెలిపాడు.'మా నాన్న ట్రాన్స్‌పోర్ట్ కంపెనీలో పని చేసేవారు. మా కెరీర్ కోసం ఆయన అనేక త్యాగాలు చేశారు. ఆయనకు టెస్టు క్రికెట్ అంటే చాలా ఇష్టం. నేను వన్డేలో 264 పరుగులు చేసినా, మా నాన్న పెద్దగా ప్రశంసించలేదు. అది నాకు ఇప్పటికీ గుర్తుంది. కానీ టెస్టు క్రికెట్‌లో 30, 40, 50, 60 పరుగులు చేసిన సందర్భాల్లో ఆ ఇన్నింగ్స్ గురించి నాతో కచ్చితంగా మాట్లాడేవారు. ఆయన టెస్టు ఫార్మాట్‌పై ప్రేమ ఉందనేందుకు ఇదే నిదర్శనం. అందుకే నేను టెస్టు రిటైర్మెంట్ అనౌన్స్ చేయడం ఆయనకు నచ్చలేదు. కానీ తర్వాత ఆయన నా నిర్ణయాన్ని అంగీకరించారు' అని రోహిత్ శర్మ ముంబయిలో పాల్గొన్న ఈవెంట్ లో వివరించాడు. కాగా, 2014లో శ్రీలంకపై వన్డే మ్యాచ్‌లో రోహిత్ 264 పరుగులు చేసి చరిత్ర సృష్టించాడు.కాగా, రోహిత్ గతనెల 07న టెస్టుల నుంచి తప్పుకుంటున్నట్లు అకస్మాత్తుగా ప్రకటన చేశాడు. ఈనెలలో ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్తాడని భావించిన క్రమంలో రోహిత్ నిర్ణయం అందర్నీ షాక్‌కు గురి చేసింది. 2013లో టెస్టుల్లో అరంగేట్రం చేసిన హిట్‌మ్యాన్ 12ఏళ్లు టీమ్ఇండియాకు ప్రాతినిధ్యం వహించాడు.సుదీర్ఘ టెస్టు కెరీర్‌లో భారత్ తరపున రోహిత్ 67 మ్యాచ్‌లు ఆడాడు. అందులో 40.58 సగటున 4301 పరుగులు చేశాడు. ఇందులో 12 సెంచరీలు, 18 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. 88 సిక్స్‌లు బాదాడు. గతేడాది డిసెంబర్‌లో ఆస్ట్రేలియాపై చివరి టెస్టు ఆడాడు. 2024లోనే టీ20లకు కూడా రిటైర్మెంట్ ఇచ్చేసిన రోహిత్ ఇకపై వన్డేల్లోనే కనిపించనున్నాడు.





## ఆర్‌సీబీ నుంచి నలుగురు ఔట్..

ఐపీఎల్ 2025 సీజన్‌లో అసాధారణ ప్రదర్శన కనబర్చిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) 18 ఏళ్ల కలను సాకారం చేసుకుంది. రజత్ పటిదార్ సారథ్యంలో తొలి టైటిల్‌ను అందుకుంది. ఈ విజయంతో విరాట్ కోహ్లీ అలుపెరుగని కృషికి ఫలితం దక్కింది. ఈ టోర్నీలో విజేతగా నిలిచినా.. జట్టులో కొన్ని లోపాలున్నాయి. అప్‌కమింగ్ సీజన్‌కు ముందు ఈ బలహీనతలను అధిగమించి జట్టును మరింత బలోపేతం చేసుకునే అవకాశం ఉంది. ఈ క్రమంలోనే జట్టుకు భారంగా మారిన ఓ ఐదుగురు ఆటగాళ్లను రిలీజ్ చేయనుంది.ఐపీఎల్ 2025 మెగా వేలంలో లియామ్ లివింగ్ స్టోన్‌ను ఆర్‌సీబీ రూ. 8.75 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసింది. స్పిన్ ఆల్‌రౌండర్‌గా.. మిడిలార్డర్ బ్యాటర్‌గా జట్టుకు ఉపయోగపడుతాడని ఆశించింది. తన పవర్ హిట్టింగ్ జట్టుకు కొండంత అండగా మారుతుందని భావించింది. కానీ అతను మాత్రం ఆర్‌సీబీ అంచనాలను అందుకోలేకపోయాడు. 10 ఇన్నింగ్స్‌ల్లో 112 పరుగులు మాత్రమే చేశాడు. ఇందులో అత్యధిక స్కోర్ 54. ఫైనల్లో పర్వాలేదనిపించాడు. బౌలింగ్‌లో కేవలం 2 వికెట్లు మాత్రమే తీసాడు. అతని స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేదు. దాంతోనే లివింగ్ స్టోన్‌ను వదిలేసి బడ్జెట్‌ను ఆదా చేసుకోవచ్చు.అనామక ప్లేయర్ రసిక్ సలామ్ దార్‌ను రూ. 6 కోట్లకు కొనుగోలు చేసిన ఆర్‌సీబీ.. అతనికి ఎక్కువ అవకాశాలు ఇవ్వలేదు. రెండు మ్యాచ్‌లు మాత్రమే ఆడిన ఈ యువ పేసర్ ఒకే ఒక్క వికెట్ తీసాడు. 10.50 ఎకానమీతో పరుగులు ఇవ్వడంతో ఆర్‌సీబీ అతన్ని పూర్తిగా బెంచ్‌కే ప్రయత్నం చేసింది. ఆర్‌సీబీ అంచనాలను అందుకోలేకపోయిన రసిక్ సలామ్‌దార్‌ను వదిలేసి మరో ఇండియన్ పేసర్‌ను తీసుకోవాలనే యోచనలో ఆర్‌సీబీ ఉన్నట్లు తెలుస్తోంది.ఐపీఎల్ 2025 వేలంలో నువాన్ తుషారను ఆర్‌సీబీ రూ. 1.60 కోట్లకు కొనుగోలు చేసింది. అయితే టీమ్ కాంబినేషన్‌లో భాగంగా అతనికి తుది జట్టులో చోటు దక్కలేదు. జోష్ హాజెల్‌వుడ్ గైర్హాజరీలో ఒకే ఒక్క మ్యాచ్ ఆడిన నువాన్ తుషార 26 పరుగులిచ్చి ఒకే ఒక్క వికెట్ తీసాడు. పరిమిత అవకాశాలే రావడంతో పెద్దగా ప్రభావం చూపలేకపోయాడు. ఓవర్‌సీస్ ఆటగాళ్ల స్లాట్స్ నేపథ్యంలో అతనికి తుది జట్టులో చోటు దక్కలేదు. ఈ క్రమంలోనే అతన్ని ఆర్‌సీబీ వదిలేసే అవకాశం ఉంది.జాకోబ్ బెతెల్ స్థానంలో తాత్కలిక రిప్లేస్‌మెంట్‌గా ఆర్‌సీబీ జట్టులోకి వచ్చిన టీమ్ సీఫెర్ట్‌ను.. రూల్స్ ప్రకారం వచ్చే సీజన్‌కు ముందు ఆర్‌సీబీ వదిలేయనుంది. తాత్కలిక రిప్లేస్‌మెంట్ ఆటగాళ్లను రిటైన్ చేసుకునే అవకాశాన్ని ఫ్రాంచైజీలకు బీసీసీఐ ఇవ్వలేదు. వెస్టిండీస్‌తో సిరీస్ నేపథ్యంలో జాకోబ్ బెతెల్ జట్టుకు దూరమైన సంగతి తెలిసిందే. తాత్కలిక రిప్లేస్‌మెంట్‌గగా జట్టులోకి వచ్చిన టీమ్ సీఫెర్ట్‌కు ఒక్క మ్యాచ్ కూడా ఆడే అవకాశం దక్కలేదు.

## తొక్కిసలాటపై సోషల్ మీడియాలో పెద్ద యుద్ధమే!!

ఐపీఎల్ 2025 ట్రోఫీ అందుకున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు ఆనందమే లేకుండాపోయింది. ట్రోఫీ



అందుకున్న అనంతరం బెంగళూరులో చిన్నస్వామి స్టేడియం వద్ద సంబరాల్లో జరిగిన తీవ్ర విషాదంతో సర్వత్రా ఆర్సీబీ జట్టుపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తొక్కిసలాట జరుగుతుందన్న సమాచారం ఉన్నా కూడా అలాగే సన్మాన కార్యక్రమంలో ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎంతోపాటు ఆర్సీబీ ఆటగాళ్లు ఉండడం తీవ్ర దుమారం రేపుతోంది. ఈ వ్యవహారంలో వారిని.. వీరిని కాకుండా ఏకంగా విరాట్ కోహ్లీని అరెస్ట్ చేయాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది. ఈ మేరకు సోషల్ మీడియాలో పెద్ద యుద్ధమే మొదలైంది. కోహ్లీని అరెస్ట్ చేయాలంటూ వేలల్లో హ్యాష్‌ట్యాగ్ ఉద్యమం నడుస్తోంది. ఆ వివరాలు ఇలా ఉన్నాయి. విజయోత్సవ యాత్ర బుధవారం ఆర్సీబీ యాజమాన్యం చేపట్టింది. విధానసౌభ, చిన్నస్వామి స్టేడియంలో రాజకీయ ప్రముఖులతోపాటు ఆర్సీబీ జట్టు ఆటగాళ్లు కూడా హాజరయ్యారు. అయితే స్టేడియం వద్ద లక్షలాది సంఖ్యలో అభిమానులు, ప్రేక్షకులు తరలిరావడంతో తొక్కిసలాట జరిగి 11 మంది మృతిచెందిన విషయం తెలిసిందే. పదుల సంఖ్యలో గాయపడిన వారు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. యావత్ క్రీడా ప్రపంచంతోపాటు భారతదేశాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిన సంఘటనలో నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. సీఎం, డిప్యూటీ సీఎంతోపాటు ఆర్సీబీ ఆటగాళ్లు తీవ్ర అలసత్వం ప్రదర్శించి ప్రమాద తీవ్రత పెరగడానికి కారణమయ్యారని తెలుస్తోంది.ఈ వ్యవహారంలో ఆర్‌సీబీ, కర్ణాటక క్రికెట్ సంఘం, ఈవెంట్ మేనేజర్లపై కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటన నేపథ్యంలో ఆర్‌సీబీ జట్టు స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీని అరెస్ట్ చేయాలనే డిమాండ్ వస్తోంది. అరెస్ట్ కోహ్లీ అనే నినాదం సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంది. తొక్కిసలాటకు భాద్యుడిగా కోహ్లీని అరెస్ట్ చేయాలని సోషల్ మీడియాలో నెటిజన్లు డిమాండ్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో నెటిజన్లు ట్రెండ్ చేస్తున్నారు. తొక్కిసలాట సమయంలో విరాట్ కోహ్లీ వ్యవహరించిన తీరు.. ఘటన జరిగి రెండు రోజులైనా కోహ్లీ నుంచి.. ఆర్సీబీ యాజమాన్యం నుంచి సరైన ప్రకటన రాకపోవడంతో విరాట్ కోహ్లీని అరెస్ట్ చేయాలనే డిమాండ్ మొదలైంది.

## ఆర్సీబీ మార్కెటింగ్ హెడ్ అరెస్ట్

రాయల్ చాలెంజర్స్ బెంగళూరు మేనేజ్ మెంట్ కు బిగ్ షాక్ తగిలింది. జూన్ 4 బుధవారం ఎం. చిన్నస్వామి స్టేడియం వెలుపల జరిగిన తొక్కిసలాట ఘటనకు సంబంధించి బెంగళూరు పోలీసులు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మార్కెటింగ్ హెడ్ నిఖిల్ సోసాలేను అరెస్టు చేశారు. నిఖిల్ సోసాలే బెంగళూరు నుండి ముంబైకి బయలుదేరినప్పుడు అరెస్టు జరిగింది. బెంగళూరు విమానాశ్రయంలో ఆయనను అరెస్టు చేశారు.నిఖిల్ తోపాటు విజయోత్సవ ఈవెంట్ నిర్వాహక సంస్థ డీఎన్ఏ ఎంటర్ టైన్ మెంట్ నెట్ వర్క్స్ ప్రైవేట్ లిమిటెడ్ కు చెందిన ముగ్గురు సిబ్బందిని కూడా పోలీసులు అరెస్టు చేశారు. ఆర్సీబీ టీమ్ మేనేజ్ మెంట్ నిఖిల్ కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ విజయోత్సవ ఈవెంట్ను కూడా డీఎన్ఏ సంస్థతో కలిసి ఆయనే కోఆర్డినేట్ చేసినట్లు పోలీసులు చెబుతున్నారు. కాగా బుధవారం సాయంత్రం చిన్నస్వామి స్టేడియం దగ్గర జరిగిన తొక్కిసలాటలో 11 మంది మరణించిన విషయం తెలిసిందే. 50 మందికిపైగా గాయపడ్డారు. విజయోత్సవ ర్యాలీ నిర్వహణపై చేసిన భిన్నమైన ప్రకటనలే ఈ దుర్ఘటనకు ప్రధాన కారణమని సోషల్ మీడియాలో చర్చలు మొదలయ్యాయి. అందర్నీ ఏకకాలంలో అనుమతించడం వల్లే ఈ తొక్కిసలాట జరిగిందని ప్రత్యక్ష సాక్షులు అంటున్నారు. కర్నాటక హైకోర్టు కూడా ఈ ఘటనను సుమోటోగా పరిగణించి విచారణ చేపట్టింది. లక్షలాది మంది క్రీడాభిమానులతో ముడిపడిన కార్యక్రమాన్ని నిర్వహించడంలో వైఫల్యం ఎవరిదో తేల్చి చెప్పాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ నేపథ్యంలో కోర్టు సూచనతో రాష్ట్ర ప్రభుత్వం తొక్కిసలాట ఘటన దర్యాప్తునకు సీఐడీ పోలీసులతో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది. ఘటనకు కర్నాటక క్రికెట్ సమాఖ్య, ఆర్సీబీ ప్రతినిధులను బాధ్యులుగా పేర్కొంటూ వెంటనే అరెస్టు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలోనే తాజాగా అరెస్టులు చోటుచేసుకుంటున్నాయి.

## స్పిన్నర్ పీయూశ్ చావ్లా రిటైర్మెంట్

టీమ్ఇండియా సీనియర్ లెగ్ స్పిన్నర్ పీయూష్ చావ్లా అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. తాను అన్ని ఫార్మాట్ల క్రికెట్ నుంచి తప్పుకుంటున్నట్లు శుక్రవారం ప్రకటించాడు. తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని ఇన్‌స్టాలో ప్రకటిస్తూ పోస్ట్ షేర్ చేశాడు. కెరీర్‌లో తనకు సహాయ సహకారాలు అందించిన కుటుంబ సభ్యులు, ఐపీఎల్ ఫ్రాంచైజీలు, అభిమానులకు ఈ సందర్భంగా థాంక్స్ చెప్పాడు.కాగా, 36ఏళ్ల పీయూష్ 2007 టీ20 ప్రపంచ కప్, 2011 వన్డే వరల్డ్ కప్ గెలిచిన భారత జట్టులో సభ్యుడు. భారత్ తరపున మూడు టెస్టులు, 25 వన్డేలు, 7 టీ20లు ఆడాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో ఎక్కువగా అవకాశాలు దక్కలేదు. అంతర్జాతీయ క్రికెట్‌లో పీయూశ్ ఆఖరి మ్యాచ్ ఆడి దశాబ్దం దాటింది. 2012 డిసెంబర్‌లో ఇంగ్లాండ్‌పై లాస్ట్ మ్యాచ్ అడాడు. టెస్టుల్లో 7, వన్డేల్లో 32, టీ20ల్లో 4 వికెట్లు కూల్చాడు.అయితే అంతర్జాతీయ క్రికెట్‌లో రాణించలేకపోయినా, ఫ్రాంచైజీ క్రికెట్‌లో పీయూష్ చావ్లా సత్తా చాటుకున్నాడు. ఐపీఎల్ మాత్రం అదరగొట్టాడు. కోల్‌కతా నైట్‌రైడర్స్, ముంబయి ఇండియన్స్ జట్ల తరఫున ఆడాడు. కెరీర్‌లో 192 మ్యాచ్‌ల్లో 192 వికెట్లు పడగొట్టాడు. అలాగే 446 ఫస్ట్ క్లాస్ వికెట్లు, 319 టీ20 వికెట్లు పడగొట్టాడు. ఐపీఎల్‌లో పలు టీమ్‌ల తరఫున ఆడాడు. 2012, 2014లో ఐపీఎల్ టైటిల్ గెలిచిన కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టులో సభ్యుడిగా ఉన్నాడు.



## చాహల్ గురించి ఆర్జే మహ్వాష్ భావోద్వేగ పోస్ట్

2025లో యుజ్వేంద్ర చాహల్ జట్టు పంజాబ్ కింగ్స్ ఫైనల్‌కు చేరుకుంది. కానీ విరాట్ కోహ్లీ జట్టు ఆర్సీబీ వారిని 6 పరుగుల తేడాతో ఓడించింది. 17 సంవత్సరాల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఆర్సీబీ ట్రోఫీని గెలుచుకుంది. అందువల్ల, దేశవ్యాప్తంగా సంబరాలు జరిగాయి. ఇంతలో, యుజ్వేంద్ర జట్టు ఓటమిపై గర్ల్‌ఫ్రెండ్ మహ్వష్ తన బాధను వ్యక్తం చేసింది. మహ్వష్ సోషల్ మీడియాలో ఒక భావోద్వేగ పోస్ట్‌ను షేర్ చేసింది. ఇప్పుడు ఈ పోస్టు వైరల్ అవుతోంది. చాహల్



మొత్తం సీజన్ గాయాలతో ఆడిన సంగతి చెప్పుకొచ్చింది. మహ్వాష్ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఇప్పటి వరకు చూడాని చాలా ఫొటోలను పంచుకున్నారు.
ఈ చిత్రాల్లో ఆమె యుజ్వేంద్ర చాహల్, ప్రీతి జింటా, పంజాబ్ కింగ్స్ జట్టు ఆటగాళ్లతో వేర్వేరు ప్రదేశాల్లో దిగిన ఫొటోలు ఉన్నాయి. ఒక చిత్రంలో, ఆమె చాహల్, ప్రీతి ఇద్దరితో కనిపించింది.. ఈ చిత్రాలతోపాటు చాహల్ గురించి సోషల్ మీడియాలో మహ్వాష్ సుదీర్ఘమైన పోస్టు పెట్టారు. 'అతను పోరాడాడు, గట్టిగా నిలబడ్డాడు. చివరి మ్యాచ్ వరకు ఆడాడు. రెండో మ్యాచ్‌లోనే అతని పక్కటెముకలకు గాయాలు అయ్యాయి తరువాత బౌలింగ్ చేస్తున్నప్పుడు అతని వేలు విరిగిపోయిందని ప్రజలకు తెలియదు. కాబట్టి యుజ్వేంద్ర చాహల్ కోసం ప్రత్యేక పోస్ట్, ఈ వ్యక్తి మొత్తం సీజన్‌లో 3 ఫ్రాక్చర్లతో ఆడాడు. అతను నొప్పితో అరుస్తూ బాధపడుతున్న మనమందరం చూశాము కానీ అతను వెనక్కి తగ్గడం ఎప్పుడూ చూడలేదు.' మహ్వాష్ ఇంకా ఏం రాశారంటే, 'మీ వెంట పెద్ద యోధుడు ఉన్నాడు. జట్టు చివరి బంతి వరకు పోరాడుతూనే ఉంది. ఈ సంవత్సరం ఈ జట్టుకు మద్దతుదారుగా ఉండటం గౌరవంగా ఉంది. బాగా ఆడిన వారు, ఈ ఫొటోస్‌లో ఉన్న ప్రతి ఒక్కరూ నా హృదయానికి దగ్గరగా ఉన్నారు. వచ్చే ఏడాది కలుద్దాం. అలాగే, టైటిల్ గెలుచుకున్నందుకు అభిమానులకు చాలా అభినందనలు..' అని ముగించారు.

## జామీ ఓవర్టన్ రీ ఎంట్రీ

### టీమిండియాతో టెస్ట్ సిరీస్ కు ఇంగ్లాండ్ జట్టు ప్రకటన

**భారత్ తో తొలి టెస్టుకు ఇంగ్లాండ్ జట్టు స్క్వాడ్:**
బెన్ స్టోక్స్ (కెప్టెన్), షోయబ్ బషీర్, జేకబ్ బెథెల్, హ్యారీ బ్రుక్, బ్రైడన్ కార్స్, సామ్ కుక్, జాక్ క్రాలీ, బెన్ డకెట్, జేమీ ఓవర్టన్, ఓల్లి పోప్, జో రూట్, జేమీ స్మిత్ (వికెట్ కీపర్), జాష్ టంగ్, క్రిస్ వోక్స్.

టీమిండియాతో ఈనెల 20 నుంచి ప్రారంభమయ్యే తొలి టెస్టుకు 14 మందితో కూడిన బృందాన్ని ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు ప్రకటించింది. ఈ జట్టులో పలువురు ఆటగాళ్లు రీ ఎంట్రీ ఇస్తున్నారు. ఇందులో ముఖ్యంగా జామీ ఓవర్టన్ గాయం నుంచి కోలుకుని ఈ టెస్టుకు అందుబాటులో ఉంటున్నాడు. అలాగే ఇటీవలే ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025లో దుమ్ము రేపిన జాకబ్ బెతెల్ కూడా పిలుపు వచ్చింది. వీరి రాకతో ప్లేయింగ్ లెవన్ ఎంపికపై టీమ్ మేనేజ్మెంట్ లో చిన్నగా తలనొప్పి మొదలైంది. వైట్ బాల్ క్రికెట్ లో రెగ్యులర్ ఆటగాడైన ఓవర్టన్ 2022లో న్యూజిలాండ్ పై అరంగేట్రం చేశాడు. ఆ టెస్టులో రెండు వికెట్లతో పాటు 97 పరుగులు చేసి, తాను ఆల్ రౌండర్ నని ఘనంగా చాటాడు. అయితే తొలి టెస్టుకు తను ఫుల్ ఫిట్ నెస్ తో ఉన్నాడా..? లేదా అనే విషయంపై స్పష్టత లేదు. ఇటీవల వెస్టిండీస్ తో జరిగిన మూడు వన్డేల సిరీస్ లో తను చేతిలేలి గాయంతో బాధపడ్డాడు. దాని నుంచి ఎప్పుడు కోలుకుని ఫుల్ ఫిట్ గా అవుతాడో క్లారిటీ లేదు. ప్రస్తుతం అతని పరిస్థితిని మెడికల్ టీమ్ అబ్జర్వ్ చేస్తున్నట్లు క్రికెట్ బోర్డు తెలిపింది. ఇక కౌంటీల్లో తనతోపాటే ఆడే మరో పేసర్ గస్ అట్కిన్సన్ ఈ స్క్వాడ్ లోకి గాయం కారణంగా ఎంపికవలేదు. ఇటీవల జింబాబ్వేతో జరిగిన ఏకైక టటెస్టులో తను తొడ కండరాల గాయానికి గురయ్యాడు. ప్రస్తుతం చికిత్స తీసుకుంటున్నాడు. భారత్ తో మ్యాచ్ కు మరో ఇద్దరు పేసర్లకు చోటు కల్పించారు. క్రిస్ వోక్స్ తోపాటు బ్రైడెన్ కార్స్ ను జట్టులోకి ఎంపిక చేశారు. అనుభవం కల వోక్స్.. మంచి బౌలింగ్ తో పాటు బ్యాటింగ్ కూడా చేయగలడు. ఇక కార్స్ కూడా ఆల్ రౌండర్ గా ఇప్పుడిప్పుడే నిరూపించుకుంటున్నాడు. ఇక వోక్స్ రాకతో శామ్ కుక్ డగౌట్ కే పరిమితమయ్యే అవకాశముంది. మరో ఎండ్ లో బెతెల్ రాకతో టాపార్డర్ లో ఒలీ పోప్, ఓపెనర్ జాక్ క్రాలీ స్థానాలకు ముప్పు ఎదురయ్యే అవకాశముంది. తను న్యూజిలాండ్ పై అరంగేట్రం చేసి 52కిపైగా సగటుతో మూడు అర్థ సెంచరీలు సాధించాడు. అయితే ఇటీవలే జరిగిన జింబాబ్వేపై టెస్టులో ఈ ఇద్దరు సెంచరీలు చేయడం ఊరట. అనుభవానికి పెద్ద పీట వేస్తే, ఈ ఇద్దరికే తుది జట్టులో చోటు దక్కే అవకాశముంది. ఇక ఐదు టెస్టుల సిరీస్ లో భాగంగా తొలి మ్యాచ్ హెడింగ్లీతో జరుగనున్న సంగతి తెలిసిందే.



# మీడియా మిత్రుల చేతుల మీదుగా ఘనంగా "కలివి వనం" చిత్ర టీజర్ లాంఛ్

వృక్షో రక్షతి రక్షితః అన్నారు పెద్దలు. ఇలాంటి మంచి సందేశాన్నిస్తూ వనాలను సంరక్షించుకోవాలనే నేపథ్యంతో పూర్తి తెలంగాణ పల్లెటూరి బ్యాక్ డ్రాప్ లో చిత్రీకరించిన అరుదైన సినిమా కలివి వనం. ఈ చిత్రంలో రఘుబాబు, సమ్మెట గాంధీ, విజయలక్ష్మి, బిత్తిరి సత్తి, బలగం సత్యనారాయణ, మహేంద్ర నాథ్, సతీష్ శ్రీ చరణ్, అశోక్ తదితరులు కీలకపాత్రలు పోషించారు. హీరోయిన్ గా నాగదుర్గ పరిచయ మవుతోంది. కలివి వనం సినిమాను ఏఆర్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై రాజ్ నరేంద్ర రచనా దర్శకత్వంలో మల్లికార్జున్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి లు నిర్మించారు.అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న చిత్ర టీజర్ ను గురువారం హైదరాబాద్ లో విడుదల చేశారు.. ఈ కార్యక్రమానికి మీడియా మిత్రులు జర్నలిస్ట్ టీ.యఫ్.జె.ఏ. ప్రెసిడెంట్ లక్ష్మీ నారాయణ,జర్నలిస్ట్ టీ.యఫ్.జె.ఏ. వైస్ ప్రెసిడెంట్ వై. జె రాంబాబు , గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డు జ్యూరీ మెంబెర్ లక్ష్మి నారాయణ, సినీజోష్ సీఈఓ రాంబాబు, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ రాఘవ, దుష్యర్ల సత్యనారాయణల చేతుల మీదుగా చిత్ర టీజర్ ను గ్రాండ్ గా విడుదల చేశారు. అనంతరం

దుష్యర్ల సత్యనారాయణ మాట్లాడుతూ – పంచభూతాల్లాగే చెట్టు కూడా ప్రకృతి మాత. పంచభూతాలతో పాట ఆ చెట్టు తల్లి ఆశీస్సులు ఈ చిత్రానికి ఉండాలి. వనాలు బాగుంటే జనాలు బాగుంటారు. నాకు కూడా చెట్లంటే ఇష్టం. అభివృద్ధి పేరుతో చెట్లను నరకడం అన్యాయం. "కలివి వనం" చిత్రంతో పర్యావరణం గురించి మంచి సందేశం ఇచ్చారు. ఈ సినిమా మన సమాజానికి ఒక మార్గం వేయాలి, పర్యావరణ రక్షణ గురించి మన ప్రజల్లో ఆలోచన రేకెత్తించాలి. అన్నారు.

మ్యూజిక్ డైరెక్టర్ మదీన్ ఎస్.కె మాట్లాడుతూ – నేను ఈ చిత్రానికి మ్యూజిక్ చేయగలను అని నమ్మి అవకాశం ఇచ్చిన మా డైరెక్టర్ రాజ్ అన్నకు, ప్రొడ్యూసర్స్ మల్లికార్జున్, విష్ణువర్ధన్ రెడ్డికి థ్యాంక్స్. నేను ఎక్కువగా మాట్లాడకున్నా, నేను కంపోజ్ చేసిన టీజర్ మాట్లాడుతుంది. ఈ సినిమాకు మంచి మ్యూజిక్ ఇచ్చేందుకు నా వంతు ప్రయత్నం చేశానని భావిస్తున్నా. నేను రిక్వెస్ట్ చేయగానే పాట రాసిన కాసర్ల శ్యామ్ అన్నకు థ్యాంక్స్. అన్నారు.

నటుడు బలగం సత్యనారాయణ మాట్లాడుతూ – సామాజిక స్పృహతో చేసిన సినిమా "కలివి వనం". బలగం చిత్రంతో నాకు ఎంత పేరొచ్చిందో ఈ చిత్రానికి కూడా అలాంటి గుర్తింపే వస్తుందని ఆశిస్తున్నా. సినిమాలో నటించేప్పుడు మా డైరెక్టర్ గారు



తనకు కావాల్సిన ఔట్ పుట్ వచ్చేవరకు పనిచేయించారు. అడవుల్లో గుట్టల్లో షూటింగ్ చేశాం. అవన్నీ మంచి ఎక్స్‌పీరియన్స్ గా భావిస్తున్నాం. ప్రకృతి కోసం చేసిన ఇలాంటి ప్రయత్నాన్ని మీరంతా ఆదరిస్తారని కోరుకుంటున్నా. అన్నారు.

నటుడు సతీష్ కుమార్ మాట్లాడుతూ – అందరికీ వరల్డ్ ఎన్విరాన్ మెంట్ డే శుభాకాంక్షలు. మన పర్యావరణాన్ని మనం కాపాడుకుందామనే మంచి కాన్సెప్ట్ తో "కలివి వనం" సినిమాను డైరెక్టర్ రాజ్ రూపొందించారు. ఈ టీమ్ తో నాకు సుదీర్ఘ అనుబంధం ఉంది. ఈ చిత్రంలో నేనొక ఇంపార్టెంట్ రోల్ ప్లే చేశాను. ఈ చిత్రంతో ప్రేక్షకుల రివార్డ్స్ తో పాటు అవార్డ్స్ దక్కాలి. "కలివి వనం" సినిమాకు మీ అందరి సపోర్ట్ కావాలి. అన్నారు.

లిరిక్ రైటర్ తిరుపతి మాట్ల మాట్లాడుతూ – డైరెక్టర్ రాజ్ అన్న ఎంతో కాలంగా యూట్యూబ్ ద్వారా, ఇతర మాధ్యమాల ద్వారా దర్శకుడిగా తన ప్రతిభను నిరూపించుకునే ప్రయత్నం చేస్తున్నారు. "కలివి వనం" సినిమాతో నేచర్ గురించి బిగ్ స్క్రీన్ మీద తన విజన్ చూపించబోతున్నారు. ఆయనకు ఆల్ ది బెస్ట్ చెబుతున్నా. ఈ చిత్రంలో మంచి సాహిత్యాన్ని అందించే అవకాశం రావడం హ్యాపీగా ఉంది. అన్నారు.

గ్రీన్ ఇండియా ఛాలెంజ్ రాఘవ మాట్లాడుతూ – ప్రకృతిని కాపాడుకోవాలి అనే కాన్సెప్ట్ తో డైరెక్టర్ రాజ్ నరేంద్ర "కలివి వనం" చిత్రాన్ని చేయడం అభినందనీయం. ఎవరికి వీలైన మార్గాల్లో వారు మన నేచర్ ను కాపాడుకునేందుకు ప్రయత్నం చేయాలి. ఈ సినిమాకు ప్రేక్షక ఆదరణ దక్కాలని కోరుకుంటున్నా అన్నారు.

నటుడు ఖయ్యూం మాట్లాడుతూ – డైరెక్టర్ రాజ్ నరేంద్ర మొదటి హీరోను నేనే. 12 ఏళ్లుగా మేము స్నేహితులుగా ఉన్నాం. "కలివి వనం" అనే సినిమాను రూపొందించడం రాజ్ కే సాధ్యం. యాక్షన్, లవ్, రొమాంటిక్ అంటూ చాలా జానర్స్ మూవీస్ చూస్తుంటాం. కానీ ఈ సినిమాను మంచి ఆర్గానిక్ మూవీ అని చెప్పగలను. ఈ సినిమా పెద్ద విజయం సాధించాలని విష్ చేస్తున్నా. అన్నారు.

నిర్మాత మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ – దర్శకుడు రాజ్ లాగే నాకు కూడా చెట్లంటే ఇష్టం. అందుకే "కలివి వనం" సినిమాను రూపొందించాను. ఈ రోజు మా సినిమా టీజర్ లాంఛ్ కు వచ్చిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్. ఒక చిన్న ఐడియాగా మొదలైన ఈ మూవీ ఈ రోజు ఇంత బాగా ప్రేక్షకుల ముందుకు రాబోతుండటం హ్యాపీగా ఉంది. అన్నారు.

నిర్మాత విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ – ఈ రోజు మా "కలివి వనం" సినిమా టీజర్ లాంఛ్ కు వచ్చిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్. మీ సపోర్ట్ ఇలాగే ఉండాలని కోరుకుంటున్నా. మా సినిమాకు పనిచేసిన ఆర్టిస్టులు, టెక్నీషియన్స్ చాలా కష్టపడ్డారు. వాళ్ల సపోర్ట్ తో ఒక మంచి చిత్రాన్ని మీ ముందుకు తీసుకొస్తున్నాం. మీ అందరికీ మా మూవీ టీమ్ తరుపున ప్రపంచ పర్యావరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం. అన్నారు.

నటి నాగ దుర్గ మాట్లాడుతూ – పర్యావరణం బాగుండాలని చెప్పే మంచి సందేశమున్న సినిమా "కలివి వనం". ఈ చిత్రంలో నటించే అవకాశం రావడం సంతోషంగా భావిస్తున్నా. అందుకు మా డైరెక్టర్ రాజ్ గారికి థ్యాంక్స్. అలాగే ప్రొడ్యూసర్స్ మల్లికార్జున్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి లేకుంటే ఇలాంటి మూవీ నిర్మాణమయ్యేది కాదు. మా దర్శక నిర్మాతల వల్లే "కలివి వనం" మీ ముందుకు వస్తోంది. అన్నారు

నటి బలగం విజయలక్ష్మి మాట్లాడుతూ – వనాలను కాపాడుకోవాలి, జనాలను రక్షించుకోవాలి అనే కాన్సెప్ట్ తో డైరెక్టర్ రాజ్ నరేంద్ర గారు ఈ సినిమాను రూపొందించారు. ఈ చిత్రంలో నాకొక ఇంపార్టెంట్ రోల్ ఇచ్చారు. ఈ సినిమా ద్వారా ఇచ్చిన సందేశాన్ని ప్రతి ఒక్కరూ పాటించి చెట్లను కాపాడాలని కోరుతున్నా. అన్నారు.

దర్శకుడు రాజ్ నరేంద్ర మాట్లాడుతూ – "కలివి వనం" టీజర్ కు వచ్చిన అందరికీ థ్యాంక్స్. మా చిత్రాన్ని కమర్షియల్ మూవీ కాదు అంటున్నారు కానీ వందశాతం మాది కమర్షియల్ చిత్రమే. పిల్లల నుంచి పెద్దల దాకా చూడాల్సిన సినిమా. మనం వర్షం ఎలా వస్తుందని పిల్లలు అడిగితే ఆకాశం నుంచి అని చెబుతాం. కాదు చెట్ల వల్లే వర్షం వస్తుందని నేర్పించాలి. అప్పుడే చెట్ల విలువ బాల్యం నుంచి పిల్లలు తెలుసుకుంటారు. ప్రేక్షకుల మనసులను తాకే చిత్రమిది. మీ హృదయాలకు చేరువవుతుంది. అలాంటప్పుడు మాది పూర్తిగా కమర్షియల్ చిత్రమే. నేను యూట్యూబ్ లో 300 పాటలు రూపొందించాను. దర్శకుడిగా ఇది నాకు మూడో సినిమా. మా కాసర్ల శ్యామ్ అన్నతో ఈ చిత్రానికి పనిచేయడం హ్యాపీగా ఉంది. నాగ దుర్గ ఫోక్ సాంగ్స్ చూడండి ఎంతో ప్రత్యేకంగా ఉంటాయి. అందుకే ఆమెను నా మూవీలో తీసుకున్నా. కోటి మొక్కలు నాటిన వనజీవి రామయ్య, తన 70 ఎకరాల సొంత భూమిలో మొక్కలు నాటి అడవి గా మార్చిన దుష్యర్ల సత్యనారాయణ స్ఫూర్తితోనే "కలివి వనం" చిత్రాన్ని రూపొందించాను అన్నారు.



## హరి హర వీర మల్లు - కాస్త ఆలస్యం, చరిత్ర సృష్టించడానికి సిద్ధం

### – విడుదల తేదీపై అధికారిక ప్రకటన

ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రియులు అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాలలో 'హరి హర వీర మల్లు' ఒకటి. ఈ చిత్ర విడుదల గురించి జరుగుతున్న ప్రచారాలు, పెరుగుతున్న ఊహాగానాలు నేపథ్యంలో నిర్మాతలు అధికారిక ప్రకటన విడుదల చేశారు. "అచంచలమైన ఓపిక మరియు నమ్మకంతో 'హరి హర వీరమల్లు' సినిమాకు తోడుగా నిలిచిన అభిమానులు, శ్రేయోభిలాషులు మరియు సినీ ప్రేమికులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు. గతంలో ప్రకటించిన జూన్ 12వ తేదీకి చిత్రాన్ని మీ ముందుకు తీసుకురావడానికి అవిశ్రాంత ప్రయత్నాలు చేస్తున్నాము. అయినప్పటికీ ఆ తేదీకి చిత్రాన్ని థియేటర్లలోకి తీసుకురాలేకపోతున్నామని తెలియజేస్తున్నాము. కష్టమైనయినప్పటికీ తప్పనిసరి పరిస్థితుల్లో ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చింది. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ గారి యొక్క ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని మరింత గొప్పగా మలచాలనేదే మా ప్రయత్నం. ప్రతి ఫ్రేమ్ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ, అద్భుతమైన చిత్రంగా మలిచే ప్రయత్నంలో నిమగ్నమై ఉన్నాము. అందుకే మేము మరి కొంత సమయం తీసుకుంటున్నాము. మీ ఎదురుచూపులకు బహుమతిగా గొప్ప చిత్రాన్ని అందిస్తామని హామీ ఇస్తున్నాము." మరోవైపు, సామాజిక మాధ్యమాల్లో 'హరి హర వీరమల్లు' చిత్రం గురించి తప్పుడు వార్తలు ప్రచారమవ్వడం మేము గమనించాము. చాలామంది తమకు తోచినది రాసేస్తున్నారు. ధృవీకరించని వార్తలను నమ్మవద్దని, వాటిని వ్యాప్తి చేయవద్దని మేము ప్రతి ఒక్కరినీ కోరుతున్నాము. దయచేసి మా అధికారిక హ్యాండిల్స్ ద్వారా మాత్రమే సినిమాకి సంబంధించిన అప్డేట్ల కోసం వేచి ఉండండి. అప్పటి వరకు, ఎటువంటి ప్రచారాలను నిజమని భావించకండి. 'హరి హర వీరమల్లు' చిత్రం ఒక అద్భుతమైన ప్రయాణం. వందలాది మంది కళాకారులు, సాంకేతిక నిపుణులు కలిసి వెండితెరపై అద్భుతాన్ని సృష్టించడానికి 24 గంటలూ తమ శక్తికి మించి కృషి చేస్తున్నారు. ఈ ఆలస్యం మన సహనాన్ని పరీక్షించవచ్చు. కానీ, అంతకంటే గొప్పది ఏదో రూపుదిద్దుకుంటుందని కూడా ఇది సూచిస్తుంది. ప్రతి దృశ్యం ఆశ్చర్యపరిచేలా, ప్రతి శబ్దం ప్రతిధ్వనించేలా, ప్రతి సన్నివేశం ఎప్పటికీ గుర్తుండిపోయేలా చేయాలనే లక్ష్యంతో చిత్ర బృందం నిర్మాణానంతర కార్యక్రమాలతో ముందుకు సాగుతోంది. 'హరి హర వీరమల్లు' యొక్క భారీ మరియు శక్తివంతమైన థియేట్రికల్ ట్రైలర్ త్వరలో విడుదల కానుందని తెలియజేయడానికి మేము చాలా సంతోషిస్తున్నాము. ట్రైలర్‌తో పాటు, కొత్త విడుదల తేదీని కూడా తెలియజేస్తాము. కాబట్టి భారీ ప్రకటన కోసం వేచి ఉండండి. సినిమాపై రోజురోజుకి అంచనాలు పెరిగిపోతున్నాయి. అద్భుతమైన ట్రైలర్ ను మీతో పంచుకోవడానికి మేము ఆసక్తిగా ఎదురు చూస్తున్నాము. అద్భుతాన్ని చూడటానికి సిద్ధంగా ఉండండి. ఈ చిత్రానికి ఎ.ఎం. జ్యోతి కృష్ణ, క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహిస్తున్నారు. ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్నారు. ఈ సినిమా అటు విజువల్ పరంగానూ, ఇటు మ్యూజిక్ పరంగానూ ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని కలిగించనుంది.జ్ఞాన శేఖర్ వి.ఎస్. మరియు మనోజ్ పరమహంస ఛాయాగ్రాహకులుగా వ్యవహరిస్తున్నారు. ప్రవీణ్ కె.ఎల్. ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ప్రతిభగల సాంకేతిక బృందం మద్దతుతో ఈ చిత్రం అద్భుతంగా రూపుదిద్దుకుంటోంది. మెగా సూర్య ప్రొడక్షన్ పతాకంపై ఎ. ఎం. రత్నం చిత్ర సమర్పకులు గా, ఎ. దయాకర్ రావు నిర్మాతగా ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ మాగ్నమ్ ఓపస్ అభిమానులు, సినీ ప్రియుల హృదయాల్లో ఎప్పటికీ నిలిచిపోయే చిత్రంగా రూపొందుతోంది.మీ నిరంతర మద్దతు, ప్రేమ, ఓర్పుకు మా హృదయపూర్వక కృతజ్ఞతలు. తుఫాను అతి త్వరలో రాబోతోంది. చరిత్ర సృష్టించడానికి సిద్ధమవుతోంది.

## ఆకట్టుకుంటున్న 'మిత్ర మండలి' ఫస్ట్ లుక్

**- నవ్వులు పంచనున్న ప్రియదర్శి, రాగ్ మయూర్, విష్ణు ఓయ్, ప్రసాద్ బెహరా గ్యాంగ్**
**- తెలుగు తెరకు పరిచయమవుతున్న నిహారిక ఎన్. ఎం**

బన్నీ వాస్ సమర్పణలో సప్త అశ్వ మీడియా వర్క్స్, వైరా ఎంటర్టైన్మెంట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న నూతన చిత్రం నుంచి ఇటీవల విడుదలైన ప్రీ లుక్ కి విశేష స్పందన లభించిన సంగతి తెలిసిందే. ముసుగు అవతారాలలో ఉన్న నటులు ఎవరో తెలుసుకోవాలనే ఆసక్తి అందరిలో కలిగింది. దీని గురించి సామాజిక మాధ్యమాల్లో కూడా తెగ చర్చ జరిగింది. తాజాగా ఈ చిత్రం నుంచి టైటిల్ తో కూడిన ఫస్ట్ లుక్ ను విడుదల చేశారు నిర్మాతలు.

ఈ చిత్రానికి "మిత్ర మండలి" అనే ఆసక్తికర టైటిల్ ను ఖరారు చేశారు. టైటిల్ తో పాటు, అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఫస్ట్ లుక్ పోస్టర్ కూడా విడుదలైంది. ఫస్ట్ లుక్ అందరి అంచనాలను అందుకునేలా కట్టిపడేసేలా ఉంది. ఈ పోస్టర్ నీలిరంగు ముసుగుల వెనుక ఉన్న గ్యాంగ్ ను పరిచయం చేసింది. ప్రియదర్శి, రాగ్ మయూర్, విష్ణు ఓయ్, ప్రసాద్ బెహరా ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. అపరిమిత వినోదాన్ని అందించడానికి ఈ గ్యాంగ్ సిద్ధమవుతోంది.

సోషల్ మీడియా సంచలనం నిహారిక ఎన్.ఎం. "మిత్ర మండలి" చిత్రంతో తెలుగులోకి అరంగేట్రం చేస్తుండటం విశేషం. సోషల్ మీడియా ద్వారా వివిధ భాషల ప్రేక్షకులకు చేరువైన నిహారిక.. ఇటీవల 'మిషన్ ఇంపాజిబుల్ – ది ఫైనల్ రెకనింగ్' కోసం టామ్ క్రూజ్‌తో కలిసి పనిచేసి వార్తల్లో నిలిచారు.

అద్భుతమైన నటన, కామిక్ టైమింగ్, భిన్నమైన పాత్రల ఎంపికతో ప్రియదర్శి తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందారు. ఆయనకు 'మ్యాడ్' ఫేమ్ విష్ణు ఓయ్, రాగ్ మయూర్, ప్రసాద్ బెహరా వంటి ప్రతిభగల నటులు తోడయ్యారు. ఈ నలుగురు కలిసి 'మిత్ర మండలి'తో అద్భుతమైన



వినోదాన్ని అందిస్తారు అనడంలో సందేహం లేదు.

బన్నీ వాస్ తాను నూతనంగా ప్రారంభించిన బి.వి. వర్క్స్ పతాకంపై 'మిత్ర మండలి' చిత్రాన్ని సమర్పిస్తున్నారు. సప్త అశ్వ మీడియా వర్క్స్, వైరా ఎంటర్టైన్మెంట్స్ పతాకాలపై అభిరుచి గల నిర్మాతలు కళ్యాణ్ మంతిన, భాను ప్రతాప, డా. విజయేందర్ రెడ్డి తీగల నిర్మిస్తున్నారు. సోమరాజు పెన్మెత్స సహ నిర్మాత.
నూతన దర్శకుడు విజయేందర్ ఎస్ దర్శకత్వం వహిస్తున్న 'మిత్ర మండలి' చిత్రానికి అద్భుతమైన సాంకేతిక బృందం పని చేస్తోంది. ఆర్.ఆర్. ధృవన్ సంగీతం అందిస్తున్నారు. సినిమాటోగ్రాఫర్‌గా సిద్ధార్థ్ ఎస్.జె, ఎడిటర్‌గా పీకే, ఆర్ట్ డైరెక్టర్‌గా గాంధీ నడికుడికర్, కాస్ట్యూమ్ డిజైనర్‌గా శిల్పా టంగుటూరు, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా రాజీవ్ కుమార్ రామా వ్యవహరిస్తున్నారు.

'మిత్ర మండలి' అనేది స్నేహం ప్రధానంగా నడిచే కథ. ఇది ప్రేక్షకులకు సరికొత్త వినోదాన్ని అందించనుంది.

మ్యాడ్ నెస్ ఇప్పుడే మొదలైంది. ఈ సినిమాకి సంబంధించిన మరిన్ని ఆసక్తికర విషయాలు త్వరలో వెల్లడి కానున్నాయి.

చిత్రం: మిత్ర మండలి
తారాగణం: ప్రియదర్శి, రాగ్ మయూర్, విష్ణు ఓయ్, ప్రసాద్ బెహరా, నిహారిక ఎన్.ఎం.
సంగీతం: ఆర్.ఆర్. ధృవన్
ఛాయాగ్రహణం: సిద్ధార్థ్ ఎస్.జె
కూర్పు: పీకే
కళా దర్శకుడు: గాంధీ నడికుడికర్
కాస్ట్యూమ్ డిజైనర్: శిల్పా టంగుటూరు
ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: రాజీవ్ కుమార్ రామా
దర్శకత్వం: విజయేందర్ ఎస్
నిర్మాతలు: కళ్యాణ్ మంతిన, భాను ప్రతాప, డా. విజయేందర్ రెడ్డి తీగల
సహ నిర్మాత: సోమరాజు పెన్మెత్స
సమర్పణ: బన్నీ వాస్ (బి.వి. వర్క్స్)
నిర్మాణ సంస్థలు: సప్త అశ్వ మీడియా వర్క్స్, వైరా ఎంటర్టైన్మెంట్స్
పీఆర్ఓ: లక్ష్మివేణుగోపాల్

## పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైన "బ్యాచిలర్స్ ప్రేమకథలు"

యస్.యం. 4 ఫిలిమ్స్ బ్యానర్ పై గీత సింగ్, కార్తీక్ , కాశీ మదన్, ఇషాని, చలానా అగ్నిహోత్రి, శృతి లయ నటీ నటులుగా యం.యస్.వి సాగర్ స్వీయ దర్శకత్వంలో వస్తున్న చిత్రం "బ్యాచిలర్స్ ప్రేమ కథలు". ఈ చిత్రం పూజా కార్యక్రమాలు హైదరాబాద్ లో ఘనంగా జరుపుకుంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా వచ్చిన ప్రముఖ దర్శకులు వి. సముద్ర కెమెరా స్విచ్ఛాన్ చేయగా, ప్రముఖ దర్శకులు వీర శంకర్ క్లాప్ ఇచ్చారు. అనంతరం చిత్ర యూనిట్ ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో
చిత్ర దర్శక, నిర్మాత, సాగర్ మాట్లాడుతూ.. ఇంతకుముందు నేను తీసిన "కాలం రాసిన కథలు" సినిమాకు ప్రేక్షకులనుండి మంచి రెస్పాన్స్ వచ్చింది.ఆ ఉత్సాహంతో దానికి సీక్వెల్ గా "బ్యాచిలర్స్ ప్రేమ కథలు సినిమా తీస్తున్నాను" ఈ సినిమా ద్వారా ప్రేక్షకులకు మంచి షోషల్ మెసేజ్ ఇవ్వబోతున్నాను.అలాగే ఇందులో కూడా నూతన నటీనటులను ఇండస్ట్రీకి పరిచయం చేస్తున్నాను.ఈ నెలలో షూటింగ్ స్టార్ట్ చేసుకుంటున్న ఈ సినిమాను త్వరలో షూటింగ్ పూర్తి చేసుకొని 2025 లోనే విడుదల చేయడానికి ప్రయత్నం చేస్తున్నామని అన్నారు.
నటి గీతా సింగ్ మాట్లాడుతూ..అడియన్స్ అందరూ నా పాత్రకు కామెడీ ఎక్స్పెక్ట్ చేస్తారు. కానీ అందుకు భిన్నంగా ఈ సినిమాలో ఎమోషనల్ పాత్ర చేయబోతున్నాను. ఈ సినిమా ద్వారా సెకండ్ ఇన్నింగ్ స్టార్ట్ చేసే అవకాశం కల్పించిన దర్శక, నిర్మాత సాగర్ గారికి నా ధన్యవాదాలు అన్నారు.
నటుడు కార్తీక్ మాట్లాడుతూ.. యూత్ మెచ్చే మంచి మెసేజ్ ఉన్న ఇలాంటి సినిమా ద్వారా ఇండస్ట్రీకు పరిచయం చేస్తున్న సాగర్ గారికి నా ధన్యవాదాలు.
నటుడు కాశీ మదన్ మాట్లాడుతూ.. ఇప్పటివరకు బ్యాచులర్స్ పై వచ్చిన సినిమాలన్నీ మంచి హిట్ అయ్యాయి. ఇప్పుడు అదే కోవలో వస్తున్న "బ్యాచిలర్స్ ప్రేమకథలు"



సినిమాను కూడా ప్రేక్షకులందరూ ఆదరించి ఆశీర్వదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. డి ఓ పి. ప్రసాద్ ఎస్ మాట్లాడుతూ.. ఇలాంటి మంచి కాన్సెప్ట్ ఉన్న సినిమాలు యూత్ ని ఆకట్టుకుంటాయి. అలాంటి మంచి కాన్సెప్ట్ తో వస్తున్న సినిమా కూడా అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాను. నటి ఇషాని మాట్లాడుతూ.. బెంగళూరులో మోడలింగ్ చేస్తూ సినిమాలో నటించాలని హంటింగ్ చేస్తున్న నాకు యస్.యం. 4 ఫిలిమ్స్ బ్యానర్ లో వస్తున్న "బ్యాచిలర్స్ ప్రేమ కథలు" సినిమాలో నటించే అవకాశం కల్పించిన దర్శక,నిర్మాత సాగర్ గారికి నా ధన్యవాదాలు నటి శృతి లయ మాట్లాడుతూ.. ఈ స్టోరీ విన్నప్పుడు చాలా ఎక్సైట్ గా ఫీల్ అయ్యాను మంచి సోషల్ మెసేజ్ ఇస్తున్న ఇలాంటి సినిమాలో నటించే అవకాశం వచ్చినందుకు చాలా సంతోషంగా ఉంది అన్నారు. నటి చలానా అగ్నిహోత్రి మాట్లాడుతూ.. బ్యాచిలర్స్ కి బాగా కనెక్ట్ అయ్యే ఇలాంటి మంచి మూవీలో నేను భాగమైనందుకు చాలా సంతోషంగా ఉంది అన్నారు.

## ఘనంగా ప్రముఖ నిర్మాత అజయ్ మైసూర్, నటి, బిగ్ బాస్ ఫేమ్ శుభశ్రీ నిశ్చితార్థ వేడుక, ఈ జంట కలిసి చేసిన మెజెస్టీ ఇన్ లవ్ సాంగ్ లాంఛ్

ప్రముఖ నిర్మాత అజయ్ మైసూర్, నటి, బిగ్ బాస్ 7 ఫేమ్ శుభశ్రీ నిశ్చితార్థ వేడుక హైదరాబాద్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ నటులు సాయికుమార్, యువ హీరో సోహైల్, బిగ్ బాస్ షో కంటెస్టెంట్స్ తో పాటు పలువురు సెలబ్రిటీలు పాల్గొని ఈ నూతన జంటకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంగేజ్ మెంట్, మెహందీ, సంగీత్, రిసెప్షన్ కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. ఈ నిశ్చితార్థ వేడుకలో అజయ్ మైసూర్, శుభశ్రీ కలిసి చేసిన మెజెస్టీ ఇన్ లవ్ సాంగ్ ను లాంఛ్ చేశారు. సాయి కుమార్ వాయిస్ తో ఈ పాట ప్రారంభం కావడం ఆకర్షణగా నిలిచింది.

మెజెస్టీ ఇన్ లవ్ సాంగ్ ను సిద్ధార్థ్ వాట్కిన్స్ స్వరపర్చి సింగర్ సాహితీ చాగంటితో కలిసి పాడారు. ఈ పాట రూపకల్పన సమయంలోనే వీరి మనసులు కలిసి ప్రేమించుకున్నారు. వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టాలని నిశ్చయించుకున్నారు. జూలైలో అజయ్ మైసూర్, శుభశ్రీ వివాహం ఆస్ట్రేలియాలో జరగనుంది. ఎంగేజ్ మెంట్ కార్యక్రమంలో సాయికుమార్ మాట్లాడుతూ.. అజయ్ మైసూర్ నాకు మంచి మిత్రులు. మా ఇంటికి వచ్చి వారి ఎంగేజ్ మెంట్ కోసం ఆహ్వానించారు. ఈ జంట చిరకాలం సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నా అని శుభాకాంక్షలు అందజేశారు. హీరో సోహైల్, బిగ్ బాస్ కంటెస్టెంట్స్ ఫ్రెండ్స్, ఇతర



సెలబ్రిటీలు ఈ ఎంగేజ్ మెంట్ వేడుకల్లో సందడి చేశారు. మెజెస్టీ ఇన్ లవ్ సాంగ్ కు పనిచేసిన టీమ్ కూడా ఈ వేడుకల్లో పాల్గొని పాట పాడి వీక్షకులను అలరించారు. ప్రొడ్యూసర్ అజయ్ మైసూర్ అజయ్ మైసూర్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై అమ్మరాజ్యంలో కడప బిడ్డలు, 10th క్లాస్ డైరీస్ వంటి చిత్రాలతో పాటు పలు షార్ట్ ఫిలింస్, 50కి పైగా మ్యూజిక్ అల్బమ్స్ లో నటించారు.

## ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ ముఖ్యనగరాలలో ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుకలు

న్యూజిలాండ్, ఆస్ట్రేలియాలోని ముఖ్య నగరాలలో జరిగే 75 సంవత్సరాల ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవం, సిబిఎన్ 75 ఇయర్స్ వేడుకల ఉమ్మడి కార్యక్రమాలలో ముఖ్య అతిధిగా పాల్గొనడానికి ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్, మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పొలిట్‌బ్యూరో సభ్యులు శ్రీ టి.డి.జనార్ధన్ మరియు ప్రత్యేక అతిధి ఎన్టీఆర్ కుమారుడు శ్రీ నందమూరి రామకృష్ణలు పయనమై వెళ్లారు. ఎన్నారై టీడీపీ మరియు తెలుగు సంఘాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలలో మొదటిది జూన్ 6న న్యూజిలాండ్ రాజధాని అక్‌లాండ్‌లో జరుగుతున్నది. దీనికి తెలుగుదేశం శాసనసభ్యులు శ్రీ బోడే ప్రసాద్, ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీ అశ్విన్ అట్లూరి కూడా పాల్గొంటున్నారు. ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ శ్రీ రఘురామకృష్ణంరాజు జూమ్ ద్వారా పాల్గొంటున్నారు.

జూన్ 7న మెల్బోర్న్‌లో జరిగే కార్యక్రమంలో ముఖ్య అతిధి శ్రీ టి.డి.జనార్ధన్‌తోపాటు శ్రీ నందమూరి రామకృష్ణ, శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన రెడ్డి, శ్రీ బోడే ప్రసాద్, శ్రీ అశ్విన్ అట్లూరి పాల్గొంటున్నారు. జూమ్ ద్వారా శ్రీ రఘురామ కృష్ణంరాజు తమ సందేశాన్ని ఇస్తారు.



జూన్ 8న అడిలైడ్ నగరంలో జరిగే 75 సంవత్సరాల ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవం, సిబిఎన్ 75వ జన్మదినం వేడుకలలో ముఖ్య అతిధులుగా శ్రీ టి.డి.జనార్ధన్, శ్రీ నందమూరి రామకృష్ణ, శ్రీ బోడే ప్రసాద్, శ్రీ నారా రోహిత్, శ్రీ అశ్విన్ అట్లూరి, శ్రీ నన్నూరి నర్సిరెడ్డి పాల్గొంటున్నారు.జూన్ 9న సిడ్నీ నగరంలో జరిగే కార్యక్రమంలో శ్రీ టి.డి. జనార్ధన్, శ్రీ నందమూరి రామకృష్ణ, శ్రీ సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డి, శ్రీ బోడే ప్రసాద్, శ్రీ అశ్విన్ అట్లూరిల తోపాటు ప్రముఖ సినీ యువనటుడు శ్రీ నారా రోహిత్, తెలుగుదేశం సీనియర్ నేతచ టిటిడి సభ్యుడు శ్రీ నర్సిరెడ్డి పాల్గొంటారు.జూన్ 11న బ్రిస్బేన్ నగరంలో జరిగే మినీమహానాడు, ఎన్టీఆర్ సినీవజ్రోత్సవ కార్యక్రమాల్లో శ్రీ టి.డి.జనార్ధన్, శ్రీ నందమూరి రామకృష్ణ, శ్రీ సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డి, శ్రీ బోడె ప్రసాద్, శ్రీ నారా రోహిత్, శ్రీ అశ్విన్ అట్లూరి, శ్రీ నన్నూరి నర్సిరెడ్డి ముఖ్య అతిధులుగా పాల్గొంటున్నారు.ఈ కార్యక్రమాలలో స్థానికంగా ఉన్న తెలుగు సంఘాల ఆధ్వర్యంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తాయి.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southinditimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756